Pubilshed from Kakinada
PRGI NO : APTEL/25/A1471

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కాకినాడ KAKINADA

సంపుటి : 01 | సంచిక : 273 | మంగళవారం | నవంబర్ 18, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :273 | Tuesday | 18 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## సౌదీ అరేబియా ప్రమాదం..

**ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి**

- మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేసిన ప్రధాని
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- సౌదీ ప్రభుత్వంతో మన అధికారులు సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత యాత్రికులతో వెళుతున్న బస్సును డీజిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది.

2 లో..



# సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం

## 45 మంది హైదరాబాదీలు మృతి

- మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉన్నారని అధికారిక ప్రకటన
- ఉమ్రా యాత్ర ముగించుకుని మదీనా వెళ్తుండగా బస్సు, ట్యాంకర్ ఢీ
- మృతుల సంఖ్యను ధృవీకరించిన తెలంగాణ హజ్ కమిటీ
- హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన కుటుంబంలో తీరని శోకం



ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ : సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాద్ వాసులు మరణించినట్లు తెలంగాణ హజ్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. పవిత్ర ఉమ్రా యాత్రకు వెళ్లిన వీరి ప్రయాణం విషాదాంతంగా ముగిసింది. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఉండటం అందరినీ తీవ్రంగా కలచివేస్తోంది. ఈ దుర్ఘటనతో హైదరాబాద్ నగరంలో, ముఖ్యంగా మృతుల కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంది.

సోమవారం తెల్లవారుజామున మక్కాలో ఉమ్రా యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని, మదీనా నగరానికి బస్సులో బయలుదేరారు. మదీనా నగరానికి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉండగా, వీరు ప్రయాణిస్తున్న బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఓ డీజిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వేగానికి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు ప్రాథమిక సమాచారం. ఈ భయానక ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 45 మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతుల్లో 17 మంది పురుషులు, 18 మంది మహిళలు, 10 మంది చిన్నారులు ఉన్నారని హజ్ కమిటీ అధికారులు తమ ప్రకటనలో వివరించారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో 18 మంది హైదరాబాద్ విద్యానగర్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం ఈ విషాద తీవ్రతను రెట్టింపు చేసింది. రిటైర్డ్ రైల్వే ఉద్యోగి అయిన నజీరుద్దీన్, తన కుటుంబ సభ్యులందరితో కలిసి ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ యాత్రకు వెళ్లారు.

2 లో



## సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

**సంతాపం వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: సౌదీ అరేబియాలో జరిగిన బస్సు ప్రమాదంపై ఏపీ సీఎం చంద్ర బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని పేర్కొన్నారు. ఉమ్రా యాత్రకు వెళ్లిన వారు మరణించడం బాధాకరమన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. సౌదీ అరేబియాలో జరిగిన ప్రమాదంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## తెరుచుకున్న శబరిమల ఆలయం



**41రోజుల పాటు మండల పూజ ▸ ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో తెరిచుకున్న శబరిమల ఆలయ తలుపులు**

శబరిమల : మండల-మకరవిళక్కు సీజన్లో భాగంగా అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకుంది. సాయంత్రం 5 గంటలకు ప్రధాన అర్చకుడు కందరారు మహేశ్ సమక్షంలో ఆలయ తలుపులను తెరిచారు. ఈ క్రమంలో భక్తుల భద్రత, సౌకర్యాల కోసం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**సోమవారం నుంచి భక్తులకు అనుమతి..**

ఆదివారం సాయంత్రం ప్రారంభ పూజను ఆలయ ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి నిర్వహించారు. ఆచారబద్ధంగా పూజ ప్రారంభమైన తర్వాత శ్రీకోవిల్ (గర్భగుడి) నుంచి తీసుకువచ్చిన జ్వాలను ఉపయోగించి పవిత్రమైన 18 మెట్ల వద్ద అధి (పవిత్ర మంట)ను వెలిగిస్తారు. సుమారు 6.30 గంటలకు ప్రధాన పూజారి ఆలయంలో అభిషేక కార్యక్రమం జరిగింది. ఆదివారమే ఆలయాన్ని తెరిచినప్పటికీ వృశ్చిక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు అధికారిక ఆచారాలు, కొత్త పూజారులు తలుపులు తెరవడంతో తీర్థయాత్ర సీజన్ మొదలయింది. ఇక నుంచి భక్తులను అయ్యప్ప దర్శనం కోసం అనుమతిస్తారు. 41రోజుల పాటు జరిగే మండల పూజ డిసెంబర్ 27న ముగుస్తుంది. అదే రోజు రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసేస్తారు. మళ్లీ డిసెంబర్ 30న మకరవిలక్కు కోసం ఆలయాన్ని తెరుస్తారు. 2026 జనవరి 14న మకర జ్యోతి దర్శనం ఉంటుంది. అదే నెల 20న ఆలయాన్ని మూసివేస్తారు.



## ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్

- సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు
- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన
- పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన
- బెట్టింగ్, పొంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్
- ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య

2 పేజీలో..

## వార్డెన్లు ఏం చేస్తున్నారు



- రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదు
- ఇలాంటి సంఘటనలు ఇకపై జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు
- సంక్షేమ హాస్టళ్ల పనితీరుపై ప్రధాన కార్యదర్శి విజయానంద్ అసంతృప్తి
- పనితీరు మెరుగుపడకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

సంక్షేమ హాస్టళ్లలో వరుస సంఘటనలు ఎందుకు జరుగుతున్నాయి, హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు అంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌లో సోమవారం పబ్లిక్ పర్ సెప్షన్ పైన, వివిధ శాఖల పనితీరుపైన సమీక్ష నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజేంద్రపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బాలికలు అస్వస్థతకు గురైన అంశాన్ని ఆయన ఈ సమావేశంలో ప్రస్తావించి అధికారుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

అసలు సంక్షేమ హాస్టళ్లలో ఏం జరుగుతోంది అంటూ ఆయన అధికారులను ప్రశ్నించారు. వరుస సంఘటనలు జరుగుతుంటే కఠిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హాస్టళ్లలో వార్డెన్లు ఏం చేస్తున్నారు. హాస్టళ్లలో పరిశుభ్రత, శుచికరమైన భోజనం, విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి గురించి పట్టించుకోకుండా వారు ఇంకేం పనిచేస్తున్నారని ప్రశ్నించారు. వార్డెన్లు ఏం పట్టించుకోరా? ఇంత బాధ్యతారాహిత్యంగా పనిచేస్తుంటే చర్యలు తీసుకోకుండా మీరేం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు.

2 పేజీలో..

## దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు

**మంత్రి కొలుసు పార్థసారథి**



ప్రజాభూమి ప్రతినిధి,మంగళగిరి : తిరుమల ఏడుకొండల వారిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు మత సామరస్యానికి ప్రతీకగా భావించి పూజిస్తారని గృహనిర్మాణం, సమాచార, ప్రజా సంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తమ కష్టాలు తీరుతాయని స్వామి ఆశీస్సులు లభిస్తా యని నమ్మి భక్తులు కోట్లాది రూపాయల కానుకలను సమర్పిస్తారు. ఈ కానుకలు హిందూ ధర్మ వ్యాప్తికి, పేదల సంక్షేమానికి ఉపయోగపడతాయని అందరూ భావిస్తారు.అయితే ఈ పవిత్ర క్షేత్రంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కుట్రలు, దోపిడీ ప్రయత్నాలు భక్తులను తీవ్ర మనస్తాపానికి గురిచేశాయని పేర్కొన్నారు..

- మిగతా 2లో..

## రైతులకు గుడ్‌న్యూస్

- ఈ నెల 19న 'అన్న దాత సుఖీభవ' పీఎం కిసాన్ నిధుల జమకు రంగం సిద్ధం
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరకి అన్నదాత సుఖీభవ పథకం అమలయ్యేలా చర్యలు చేపట్టండి
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్, అన్ని జిల్లాల జేడీలతో సమీక్ష నిర్వహించిన మంత్రి అచ్చెన్న
- రైతులు అర్హత వివరాలు ఆన్‌లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించాలని ఆదేశం
- రెండో విడత 5 వేలు.. పీఎం కిసాన్ 2 వేలుతో కలిపి మొత్తం 7 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు



ప్రజాభూమి ప్రతినిధి,టెక్కలి : అన్నదాత సుఖీభవ' పథకాన్ని ఈ నెల 19న రెండో విడత నిధులు జమ చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం టెక్కలి నియోజకవర్గంలోని నిమ్మాడ క్యాంప్ కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి , డైరెక్టర్, 26 జిల్లాల జేడీలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

6 లో



## బీహార్ ప్రజలు ప్రశాంత్ కిషోర్‌కు రాజకీయాలు అంటే ఏమిటో చూపించారు

- కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పిన బీహార్ ప్రజలు..
- దేశంలో తుడిచిపెట్టుకుపోయే పరిస్థితిలో కాంగ్రెస్

ప్రజాభూమి ప్రతినిధి,భీమవరం: బీహార్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ పై కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

2 లో..

# సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

మక్కాలో ప్రార్థనలు ముగించుకుని మదీనాకు వెళ్లే మార్గమధ్యంలో వారి కుటుంబంపై విధి ఇలా పగబట్టింది. ఒకేసారి కుటుంబంలోని 18 మందిని కోల్పోవడంతో వారి బంధువులు, స్థానికులు శోకసంద్రంలో మునిగిపోయారు.

**అధికారుల స్పందన, దర్యాప్తు :** ఈ యాత్రను హైదరాబాద్‌కు చెందిన నాలుగు ట్రావెల్ ఏజెన్సీలు నవంబర్ 9వ తేదీన ఏర్పాటు చేశాయి. ప్రమాద వార్త తెలియగానే సౌదీ అరేబియాలోని భారత రాయబార కార్యాలయ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సౌదీ అధికారులు ఈ ప్రమాదంపై దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది. ఈ విషాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, పలువురు కేంద్ర మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతదేహాలను వీలైనంత త్వరగా హైదరాబాద్‌కు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకే నగరం నుంచి, ముఖ్యంగా ఒకే కుటుంబం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం హైదరాబాద్‌లో తీవ్ర విషాదాన్ని నింపింది.

# సంపాదకీయం

## గెలుపుతో సమస్యలు విస్మరించరాదు !



తెలంగాణలో కేవలం కెసిఆర్, కెటిఆర్ అహంకారం వల్లనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేసారు. అదికూడా బండి సంజయ్‌ను బిజెపి అధ్యక్షుడిగా తొలగించడంతో బిజెపి వైపు ఉన్న సానుకూల పవనాలు రేవంత్ వైపు చూపించారు. ఇది రెండేళ్ల క్రితం నాటి ఎన్నికల ముందు పరిస్థితి. ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదు. ఎందుకంటే బండిని తొలగిచగానే బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యయాని క్షేత్రస్థాయిలో కూడా ప్రజలు చర్చించుకుని ముక్కున వేలేసుకున్నారు. అందుకే అటు బిజెపిని, ఇటు బిఆర్ఎస్‌ను దెబ్బకొట్టి కాంగ్రెస్‌కు అవకాశం ఇచ్చారు. రెండేళ్లు కావస్తోంది. ఈ రెండేళ్లలో రెండు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. మొన్నటి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కూడా ప్రజలు రేవంత్‌ను నమ్మి గెలిపించారు. ఇది కూడా కేవలం రేవంత్ వ్యూహం వల్లనే అని చెప్పక తప్పదు. అయితే అన్నింటికిమించి ఆరు గ్యారెంటీ లను ప్రస్తావిస్తూ..అన్ని హామీలను నెరవేర్చామని కాంగ్రెస్ పదేపదే ప్రకటిస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న అనేక సమస్యలను అసలు పరిష్కారం దిశగా చూడడం లేదు. ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు అలాగే ఉన్నాయి. అనేక భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని వార్తలు ప్రచురితం అవుతున్నా పట్టించు కోవడం లేదు. దేవాదాయ శాఖ భూములు వేలాది ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. వాటి గురించి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకే తెలియదు. అసలు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో ఆమె తెలుసుకునే ప్రయత్నం కూడా చేయడం లేదు. అటవీ భూములు పరిస్థితి అలాగే ఉంది. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లు దెబ్బతిన్నాయి. హైదరాబాద్‌లో రోడ్ల అధ్వానంనం గురించి మంత్రి కోమటిరెడ్డికి కూడా పట్టింపు లేదు. అంతెందుకు వరంగల్ హైవేలో రోడ్డను బాగు చేద్దామన్న సోయి లేదు. లంచం ఇవ్వనిదే ఉద్యోగులు ఏ పనీ చేయడం లేదు. ఉద్యోగులను గట్టిగా అదిలించ లేకపోతున్నారు. ఒకరిద్దరు ఎసిబికి చిక్కుతున్నా అది ప్రభావం చూపడం లేదు. గ్రామాల్లో తెల్లరేషన్ కార్డు విధానం తీవ్రంగా దుర్వినియోగం అవుతోంది. రేషన్ బియ్యం కొత్త వ్యాపార దందాకు తెరతీసింది. దీనిపై పౌరసరఫరాలశాఖ మంత్రికే తెలియడం లేదు. ఏం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఇవి మచ్చుకు తీసుకుని చర్చిస్తున్న అంశాలు మాత్రమే. ఫీజు రియంబర్స్‌మెంట్ దోపిడీ, ఆరోగ్యశ్రీ దోపిడీలు చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ కూడా సిఎంగా రేవంత్ రెడ్డిపైనే ప్రభావం చూపుతాయి. మంచి జరిగితే ఎలాగైతే పేరు వస్తుందో చెడు జరిగినా సిఎంగా రేవంత్‌పైనే ప్రభావం చూపుతాయి. ఎంతసేపు ఉప ఎన్నికల్లో గెలిచమనో, బిసి రిజర్వేషన్లను అమలు చేశామనో లేఓ అమలు చేయబోతున్నామనో చెబితే సమస్యలను పరిష్కరించి నట్లు కాదు.

చిన్న సమస్యను కూడా సీరియస్‌గా తీసుకని పరిష్కరించాలి. ఇల్లు అలకగానే పండగ కాదన్నట్లు ఒక ఉప ఎన్నికను సర్వశక్తులూ ఒడ్డి గెలిచనంత మాత్రాన అంతా అనుకూలంగా ఉందని భావిస్తే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతానికి రేవంత్‌రెడ్డి పైచేయి సాధించారు. అందులో అనుమానం లేదు. అలాగని ప్రజాభిమానాన్ని చూరగొనడానికి ఆయన ఇంకా ప్రయత్నించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలి. పార్టీలో క్రమశిక్షణ నెలకొల్పడంతో పాటు, మంత్రులను పనిచేసేలా అదిలించాలి. రెండేళ్ల వార్షికోత్సవం జరుపుకోవడానికి ముందు ఈ రెండేళ్ల పాలనలో మంచి చెడులను సమీక్షించుకోవాలి. మధ్య తరగతి, ఆపై వర్గాల ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఉంది. హైదరాబాద్ నగర్ సమస్యలపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల మనసు గెలుచుకోవాలి. ఉప ఎన్నిక అంటే పార్టీ యంత్రాంగం అంతా మోహరిస్తుంది. సాధారణ ఎన్నికల్లో అలా చేయడం సాధ్యం కాదు. వనరులు కూడా అంతంత మాత్రంగానే ఉంటాయి. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వస్తోంది.

సాధారణ ఎన్నికలకు ఇంకా మూడేళ్ల వ్యవధి ఉన్నందున ఈ పరిస్థితిని అధిగ మించడానికి అవకాశం ఉంది. హైదరాబాద్‌లో జూబ్లీహిల్స్ గెలవడంతో ఇక అంతా మంచి చేశామని, ప్రజలు తమవెంటే ఉన్నారని, కెసిఆర్ పని అయిపోయిందని అంటే ప్రజలు సహించరు. ముఖ్యమంత్రిగా రాష్ట్రంలోని మిగతా నియోజకవర్గాల ప్రజల మనోగతం తెలుసు కోవాలి. ప్రజల్లో ఏయే అంశాలపై అసంతృప్తి ఉందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఇప్పుడు పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ తన స్థానం పటిష్ఠం అయినందున ప్రజలకు సంబంధించిన సామాన్య సమస్యలపై దృష్టి సారించాలి. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రేవంత్‌రెడ్డి పరపతి పడిపోతోందని ప్రచారం చేసిన వారికి జూబ్లీఅహిల్ విజయంతో సమాధానం చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్న ప్రచారం గత కొంత కాలంగా జోరుగా జరుగుతోంది. ఈ పరిస్థితులలో ఈ విజయం కాంగ్రెస్ పార్టీకి లాభించడం ఎలా ఉన్నా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠ పెరగడానికి మాత్రం దోహదం చేసిందనే చెప్పాలి. ఇదే సమయంలో ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో రేవంత్ పట్టు సాధించాలి. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పరిస్థితి మరింత దారుణంగా మారింది. బిహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ అధిష్ఠానం పైనే ఆ పార్టీ నాయకులు, శ్రేణులకు నమ్మకం పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ రెండేళ్లుగా తనను ఎవరు ఎన్ని విధాలుగా విమర్శించినా, హేళన చేసినా రేవంత్‌రెడ్డి ఓపికతో వెళుతున్నారు. అవకాశం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రూపంలో ఆయనకు ఆ అవకాశం వచ్చింది. ఆత్మవిశ్వాసంతో,పదునైన వ్యూహ రచనతో విజయాన్ని అందుకున్నారు. అయితే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితంతో రాష్ట్ర రాజకీయాలలో గానీ, ప్రజల జీవితాలలో గానీ మార్పులు రావు. జూబ్లీహిల్స్‌లో ఓడిపోయి ఉంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలిపోక పోయినా, వ్యతిరేకత మాత్రం విపరీతంగా పెరిగేది. రేవంత్‌రెడ్డి నాయకత్వానికి ఇప్పుడు వచ్చిన ప్రమాదం లేదు. అయితే ఆయన ఎంతగా క్షేత్రస్థాయిలోకి వెళ్లగలిగితే అంతగా ప్రజల్లో స్థానం సాధిస్తారు. లేకుంటే ఈ మూడేళ్లలోనే గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

# ఐబొమ్మ నిర్వాహకుడి అరెస్ట్...

- సజ్జనార్ కు పవన్ కల్యాణ్ అభినందనలు
- ఐబొమ్మ వెబ్‌సైట్ నిర్వాహకుడిని అరెస్ట్ చేయడంపై పవన్ కల్యాణ్ స్పందన
- పైరసీ వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని ఆందోళన
- బెట్టింగ్, పాంజీ స్కీమ్‌లపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ చర్యలనూ కొనియాడిన పవన్
- ఈ చర్యలు భారత సినీ పరిశ్రమకు మేలు చేస్తాయని వ్యాఖ్య



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** ప్రముఖ పైరసీ వెబ్‌సైట్లు 'ఐబొమ్మ', 'బప్పం టీవీ' నిర్వాహకుడు ఇమ్మడి రవిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులను, నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్‌ను ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్న పైరసీపై ఉక్కుపాదం మోపడం స్వాగతించదగ్గ పరిణామమని ట్వీట్ చేశారు. "సినిమా పైరసీ ముఠాను అరెస్ట్ చేసిన హైదరాబాద్ పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీ సజ్జనార్ కి అభినందనలు. డబ్బుల రూపంలోనే కాదు, సృజనాత్మకతనూ పెట్టుబడిగా పెట్టి నిర్మించే సినిమాలను విడుదలైన రోజునే ఇంటర్నెట్ లో పోస్ట్ చేస్తున్న ముఠాల వల్ల చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోంది. సినిమా విడుదలే ఒక మహా యజ్ఞంగా మారిపోయిన తరుణంలో పైరసీ ముఠాలను కట్టడి చేయడం దర్శకనిర్మాతలకు సాధ్యం కావడం లేదు.

పైరసీలో కీలకంగా ఉన్న ఐబొమ్మ, బప్పమ్ వెబ్ సైట్ల నిర్వాహకుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి, అతనితోనే వాటిని మూయించివేయడం స్వాగతించదగ్గ పరిణామం. పోలీసులకు సవాల్ విసిరే స్థాయికి పైరసీ ముఠాలు వచ్చిన తరుణంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసు బృందం చేసిన ఆపరేషన్ విజయవంతమైంది. ఈ ఆపరేషన్లో భాగమైన పోలీసులకు, సిటీ కమిషనర్ వీసీసజ్జనార్ కు అభినందనలు తెలియచేస్తున్నాను. బెట్టింగ్ మాఫియా, పాంజీ స్కీమ్స్ లాంటివాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, వాటి వల్ల ప్రజలు ఏ విధంగా ఆర్థికంగా చితికిపోతున్నారో సజ్జనార్ చైతన్యపరుస్తున్నారు. ఆయనతో ఓ సందర్భంలో సమావేశమైనప్పుడు పొంజీ స్కీమ్స్ మూలంగా ప్రజలు ఆర్థికంగా ఏ విధంగా మోసానికి గురై నష్టపోతున్నారో వివరించారు. అలాగే బెట్టింగ్ యాప్స్ ను నియంత్రించేందుకు సజ్జనార్ చేపట్టిన కార్యక్రమం అన్ని రాష్ట్రాల్లోనూ కదలిక తీసుకువచ్చింది. ఆయన నేతృత్వంలో చేపట్టే చర్యలు కచ్చితంగా తెలుగు సినిమాకే కాదు యావత్ భారతీయ చిత్ర పరిశ్రమకు మేలు చేస్తాయి" అని పవన్ కల్యాణ్ వివరించారు.

# రైతులకు గుడ్‌న్యూస్



ఈ సందర్భంగా మంత్రి పలు సూచలను అధికారులకు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులు అదేరోజు విడుదల చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కలిపి రైతుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో కలిపి మొత్తం రూ.7వేలు అందించనున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి రైతుకూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి అందాలని, రైతులకు చేయూతనివ్వడం భారం కాదు.. బాధ్యత అని గుర్తెరగాలని అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం రెండో విడత అమలు కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 19న వైయస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అవసరమైన చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. %చీూజూా%లో ఇన్ యాక్టివ్ గా ఉన్న ఖాతాలను యాక్టివేట్ చేయాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు సన్వయం చేసుకుని పర్యవేక్షణ చేసి వాటిని సరిచేయాలని సూచించారు. ఆర్హులైన రైతులు చనిపోయిన పక్షంలో వారి వారసులకు డెత్ మ్యూటేషన్ చేసి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్నవారు ఆన్లైన్లో రైతులు నమోదు చేసుకునే విధానాన్ని సులభతరం చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత 46,62,904, లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని అధికారులు మంత్రికి వివరించారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రూ.3077.77 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిధులు విడుదల చేయనున్నాయని చెప్పారు. ఈ పథకంపై సందేహాల నివృత్తి కోసం టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అన్నదాత సుఖీభవ అందుకునే రైతుల సెల్‌ఫోన్లకు ఒక రోజు ముందే ' సందేశాలు వెళ్లాలి. రైతులు తమ ఖాతాలను యాక్టివేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలి" అని తెలిపారు. తొలి విడతలో జమకానివి రైతుల నుంచి వచ్చిన పిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న వారికి అన్నదాత సుఖీభవ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో జరగాలని అధికారులకు సూచించారు. వెబ్‌ల్యాండ్‌లో నమెదు కానివి, అర్హత ఉన్నవారికి అందలేదని రైతుల నుంచి వస్తున్న ఫిర్యాదులు పరిశీలించి అర్హత ఉన్న రైతులకు పథకం అందేలాచర్యలు తీసుకోవాలని సూచించారు. కింది స్థాయి సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.



# వార్డెన్లు ఏం చేస్తున్నారు

హాస్టళ్లలో ప్రతి రోజూ నీటి పరీక్షలు ఎందుకు చేయించడం లేదన్నారు.

నీటి పరీక్షలకు చేయించడానికి ప్రతి చోటా సదుపాయాలున్నాయని వాటిని ఎందుకు ఉపయోగించుకోవడం లేదన్నారు. హాస్టళ్ల పనితీరు ఇలాగే ఉంటే ప్రభుత్వం ఏమాత్రం ఉపేక్షించబోదని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. హాస్టళ్ల పనితీరు మెరుగుపడాలని, స్వచ్ఛాంధ్ర నిధులతో అన్ని హాస్టళ్లలో ఎక్కడా కూడా మరుగుదొడ్లు, బాత్‌రూముల కొరత అనేదే లేకుండా చూడాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు చేపట్టాలన్నారు.

**దేటాలేక్ పూర్తికావడంపై సంతృప్తి :** ఆర్టీజీఎస్‌లో నిర్ణీత గడువులోపే డేటా లేక్ పనులు పూర్తి చేయడంపై విజయానంద్ సంతృప్తి వ్యక్తం చేశారు. దీనివల్ల బహుళ ప్రయోజనాలుంటాయని, శాఖల పనితీరు మరింత సులభతరమవుతుందన్నారు. పీపుల్స్ పర్‌సెప్షన్‌పై ఆయన సమీక్షించారు. సంతృప్తి శాతం ఓవరాల్‌గా బాగానే కొన్ని శాఖలు ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అవసరముందన్నారు. ఏఏ జిల్లాల్లో ఆయా శాఖలకు సంబంధించి ఏఏ అంశాల్లో సంతృప్తి శాతం తక్కువ ఉందో చూసి, దానికిగల కారణాలను విశ్లేషించి సంతృప్తి శాతం మెరుగుపరచుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఐటీ, ఆర్టీజీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని, ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్, ఆర్టీజీఎస్ డిప్యూటీ సెక్రటరీ మాలిక గార్గ్ తదితరులు పాల్గొన్నారు.



# సౌదీ ప్రమాద ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

ప్రమాదంలో పలువురు యాత్రికులు మరణించడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సంతాపం వ్యక్తం చేశారు. మృతులకు నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సౌదీ అరేబియాలో విషాద ఘటన చోటుచేసుకుంది. మదీనాకు సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది హైదరాబాదీలు మృతిచెందారు. యాత్రికులతో వెళ్తోన్న బస్సు.. డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.

# బీహార్ ప్రజలు ప్రశాంత్ కిషోర్‌కు రాజకీయాలు అంటే ఏమిటో చూపించారు

"ప్రశాంత్ కిషోర్ కు బీహార్ ఎన్నికల ఫలితాల వల్ల రాజకీయాలు అంటే ఏమిటో తెలిసి ఉంటాయి" అని ఆయన అన్నారు. పొలిటికల్ ఎనలిస్టులు, సర్వేలు చేసేవారు పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిపోవాలనుకుంటే రాజకీయాల్లో అది కుదరదని, బీహార్ ప్రజలు చక్కని తీర్పు ఇచ్చారని కొనియాడారు. ప్రశాంత్ కిషోర్ రాజకీయ విశ్లేషకుడిగా తన వృత్తిని కొనసాగిస్తే బాగుండేదని అభిప్రాయపడ్డారు

**దేశంలో కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి :** కాంగ్రెస్ పార్టీ దేశంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే పరిస్థితి ఏర్పడిందని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. బీహార్ ఎన్నికల్లో మత రాజకీయాలు చేసి అనేక కుట్రలు చేసిన కాంగ్రెస్కు తగిన గుణపాఠం తమ తీర్పు ద్వారా బీహార్ ప్రజలు ఇచ్చారని ఆయన స్పష్టం చేశారు. బీహార్‌లో ముస్లిం జనాభా అధికంగా ఉండే ప్రాంతాలలో కూడా ఎన్డీఏ అభ్యర్థులు ఘన విజయం సాధించారని ఆయన గుర్తు చేశారు. ?రాబోయే 2029, 2034 ఎన్నికల్లో కూడా ప్రజల మద్దతు వల్ల కేంద్రంలో మోదీని, బీహార్‌లో నితీష్ కుమార్ ను, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ను ఎవరూ ఏమీ చేయలేరని, బీహార్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనమని శ్రీనివాస వర్మ ధీమా వ్యక్తం చేశారు.



# దొంగలు దొరికిపోతారనే భయంతోనే సతీష్ కుమార్‌ను అంతమొందించారు



గత పాలకుల నీచమైన పద్ధతులపై బాధ కలిగిందని తెలియజేశారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. టీటీడీలోని పరకామణిలో ఏకంగా వంద కోట్ల రూపాయల విదేశీ కరెన్సీ చోరీ జరిగిందన్న వార్త ఆశ్చర్యకరంగా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై 2023, ఏప్రిల్ 29 రాత్రి 11 గంటలకు నాటి విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ ఫిర్యాదు మేరకు క్రైమ్ నంబర్ 19/2023 కింద సెక్షన్లు 379, 381 ఐపీసీ కింద కేసు నమోదు అయినట్లు తెలిపారు. వందల కోట్ల చోరీ కేసు విషయంలో చిన్న దొంగతనాలకు కూడా పెద్ద సెక్షన్లు వేసే ప్రభుత్వం, ఈ భారీ కేసులో తగిన సెక్షన్లు నమోదు చేయకుండా వ్యవహరించడం కేసును దర్యాప్తు చేసిన తీరుపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ చర్యగా కాకుండా, దోపిడీ ముఠా పనిగా ఉందని ప్రశ్నించారు. సాధారణంగా చిన్న కేసుల్లో కూడా ఛార్జిషీట్ దాఖలు చేయడానికి నెలలు సమయం తీసుకునే పోలీస్ శాఖ, ఈ వంద కోట్ల ఫారిన్ కరెన్సీ చోరీ కేసులో కేవలం నెల రోజుల్లోనే (ఏప్రిల్ 29న కేసు ఫైల్ అయితే, మే 31న) తిరుపతి రెండో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఛార్జిషీట్ వేయడాన్ని ప్రశ్నించారు. ఇంత వేగంగా ఛార్జిషీట్ వేయడానికి ఎవరి ఆదేశాలు ఉన్నాయో ఆలోచించాలని కోరారు. అంతేకాకుండా 2023 జూన్ 1న ఫిర్యాది సతీష్ కుమార్, నిందితుడు రవికుమార్ కలిసి కోర్టుకు వెళ్లి ఈ కేసును రాజీ పడుతున్నామని జాయింట్ మెమో ఇవ్వడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వేలాది మంది భక్తుల మనోభావాలకు, కానుకలకు సంబంధించిన కేసును రాజీ చేసుకోవడానికి సతీష్ కుమార్ లేదా వైసీపి నాయకులు ఎవరు అని మీరు ప్రశ్నించారు.

ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ.14.5 కోట్లు విలువ చేసే ఆస్తులను టీటీడీకి 'దానం' చేసినట్లుగా చూపించి రూ.100 కోట్ల దోపిడీని మాఫీ చేయడానికి ప్రయత్నించారు. దీని వెనుక ఉన్న తతంగాన్ని ప్రజలు ఆలోచించాలని కోరారు. విజిలెన్స్ రిపోర్ట్‌లు కూడా ఉన్నత అధికారుల ఒత్తిడితోనే సతీష్ కుమార్ రాజీ చేసుకున్నారని చెప్తున్నట్లు తెలిపారు.

ఈ కేసులో నిందితుడిపై సాక్ష్యం చెప్పడానికి, విచారణకు సహకరించడానికి వస్తున్న క్రమంలో విజిలెన్స్ అధికారి సతీష్ కుమార్ దారుణంగా మరణించడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో వివేకానంద రెడ్డి కేసులో జరిగినట్లుగానే ఈ మరణాన్ని కూడా గుండెపోటు,ఆత్మహత్యగా ప్రచారం చేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నారని ఇది కూడా వాస్తవమే అని అన్నారు. సతీష్ కుమార్ సోదరుడు ఇది హత్యే అని ప్రకటన ఇచ్చినా వైసీపీ నాయకులు, భూమన కరుణాకర్ రెడ్డి పోలీసుల కంటే ముందే ఇది ఆత్మహత్య అని ప్రకటించడంపై అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అంత ఉత్సాహం ఎందుకు చూపిస్తున్నారని, ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రయత్నిస్తున్నారా అని ప్రశ్నించారు. నాటి టీటీడీ చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఈ విధంగా మాట్లాడటం, ఆయన చైర్మన్ అయిన నెల రోజుల్లోనే ఈ రాజీ వ్యవహారాలు జరగడంపై లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కేసును వందల కోట్ల భక్తుల మనోభావాలకు సంబంధించిన కేసుగా పరిగణించి లోతుగా దర్యాప్తు జరిపి, దోషులను ప్రజల ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. రాజీ చేసుకున్న తీరు ఛార్జిషీట్ దాఖలు చేసిన విధానంపై విచారణ జరగాలని కోరారు. గతంలో పరిటాల హత్య కేసులోనూ, వివేకానంద రెడ్డి హత్య కేసులోనూ సాక్షులు చనిపోయారని ఇప్పుడు పరకామణి కేసులో కూడా సాక్షులు చనిపోతారేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ దర్యాప్తును వ్యతిరేకించిన వైఎస్ఆర్‌సీపీ నేతలు ఇప్పుడు ఈ కేసులో సీబీఐ దర్యాప్తును కోరడం వెనుక కారణాలు ఏమిటని, వాస్తవాలు బయటకు రాకుండా నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం తప్పకుండా ఈ దోషులందరినీ బయటపెడుతుందని తెలిపారు. నెయ్యి వ్యవహారం, పరకామణి వ్యవహారం వంటి అనేక విషయాలను చూస్తే గత ప్రభుత్వంలోని వారికి తిరుమల పట్ల నమ్మకం, గౌరవం, భక్తిభావాలు ఉన్నాయా లేదా అనే సందేహం కలుగుతుందన్నారు. ఈ పవిత్ర పుణ్యక్షేత్రాన్ని వారు కేవలం ఒక మాత్రమే భావించినట్లు అనిపిస్తుందన్నారు. మనం ఎవరమైనా సరే, ఎన్ని పాపాలు చేసినా దేవుడి దగ్గరికి వెళ్లి చెప్పుకుంటే మనశ్శాంతి లభిస్తుందని భావిస్తాం. అటువంటి పుణ్యక్షేత్రాన్ని, సంస్థను ఈ విధంగా వాడుకుంటారని ఎవరూ ఊహించలేదని పేర్కొన్నారు. వారికి టీటీడీ మీద భక్తిభావం లేకపోవడం కూడా ఇటువంటి దారుణాలకు ఒక కారణన్నారు. ఈకేసులో దోషులు ఎంతటి వారైనా సరే వారిని వదలకుండా ప్రభుత్వం చట్టబద్ధంగా చర్యలు తీసుకుంటుదని తెలిపారు.

# పేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం

## పేదల సొంత ఇంటి కలను నెరవేర్చుతున్న కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ప్రజాభూమిప్రతినిధి,జగ్గయ్యపేట

పేదల సొంత ఇంటి కలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం, పెనుగంచిప్రోలు గ్రామంలో పీఎం అవాస్ యోజన2.0 పథకం కింద పెనుగంచిప్రోలు టౌన్ కి మంజూరైన 59 గృహాల నియామక పత్రాలను లబ్ధిదారులకు శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లబ్ధిదారులకుఅందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవాడి కళ్లలో ఆనందం కనిపించాలి అనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పెనుగంచిప్రోలు గ్రామంలో 59 ఇళ్లను మంజూరు చేయించడం పేదల సంక్షేమానికి ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటు అని అన్నారు._గృహ నిర్మాణానికి అందించే ఆర్థిక సహాయం గురించి వివరి



స్తూకేంద్ర ప్రభుత్వం: ₹1,50,000రాష్ట్ర ప్రభుత్వం: ₹1,00,000ఎంజిఎన్ఆర్ఇజిఎ ద్వారా: ₹27,000 (స్వయంగా ఇల్లు కట్టుకునే వారికి)ఎస్బిఎం–ఐ హెచ్ ఐ హెచ్ ఎస్ ద్వారా: ₹12,000 (దొడ్ల నిర్మాణానికి)పేదల కోసం ప్రభుత్వం ఇంత పెద్ద స్థాయిలో అందిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంకా ఎవరికైనా స్వంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకుంటే, అవసరమైన పత్రాలతో అర్జీ పెట్టుకొని కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ఈ ప్రయోజనాలను పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, పెనుగంచి ప్రోలు సొసైటీ చైర్మన్ కర్ల వెంకటనారాయణ, వేగినేటి గోపాలకృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, జిల్లేపల్లి సుధీర్ బాబు, కొత్తపల్లి సతీష్, చుంచు రమేష్, నల్లపునేని కొండ, కర్ల నాగేశ్వరరావు, కాకాని శ్రీనివాసరావు, ముండ్లపాటి ప్రసాదరావు మాస్టారు, మహమ్మద్ ఆజాద్, కాకాని బ్రహ్మం, ముండ్లపాడు ప్రభాకర్, మాదినేని వెంకటరావు, కర్ల కోటేశ్వరి, కొల్లిపాక బ్రహ్మం, కల్లూరి శ్రీవాణి, నల్లమోలు రాంప్రసాద్, నూతలపాటి కృష్ణ, ముండ్లపాటి రాము, పెనుగొండ రామారావు, కంభం చిరంజీవి, దొడ్ల కొండ, గజ్జి శివ, గుగులోతు రమేష్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అను కలెక్షన్స్ ను ప్రారంభించిన సామినేని విమల భాను



ప్రజాభూమిప్రతినిధి, జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణంలోని అమ్మానీ కాలేజీ రోడ్డులో ప్రముఖులు కటారి హరిబాబు కుమారుడు శ్రీకాంత్ నూతనంగా ఏర్పాటు చేసిన మహిళల వస్త్రాల షాప్ అను కలెక్షన్స్ను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సతీమణి విమల ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను సోమవారం లంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దినదిన ప్రవర్తమానంగా ఎదుగుతున్న పట్టణంలో మహిళల కోసం ఏర్పాటుచేసిన ఈ అను కలెక్షన్స్ మారుతున్న కాలానికి అనుగుణంగా రకరకాల అధునాతన మోడల్స్ మహిళలకు అందించడంలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణను ప్రారంభించిన విమల భాను జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్డులో ఉన్న సంతాన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని అయ్యప్ప మరియు శివ స్వామి మాల ధారణ చేసిన భక్తులకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ఆయన సతీమణి విమల భాను ఫౌండేషన్ చైర్మన్ సామినేని విమల భాను ప్రారంభించారు. దీక్షా స్వాములకు ఈ సందర్భంగా అన్నప్రసాదాన్ని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆవాల భవాని ప్రసాద్ , కొలగాని రాము తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





మృతుడి నామినికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

## తపాలా బీమాతో ఎంతో ప్రయోజనం

### -రూ.15 లక్షల చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, హిందూపురం టౌన్

తపాలా శాఖలో బీమా సౌకర్యం పొందడం వల్ల ఎంతో ప్రయోజనం ఉంటుందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో తపాలా శాఖలో జీవిత బీమా సౌకర్యం పొంది ప్రమాదంలో మృతి చెందిన కుటుంబానికి, గాయపడిన బాధితులకు మంజూరైన రూ.15 లక్షల ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా తపాలా శాఖ అధికారులు మాట్లాడుతూ, అశ్వతప్ప అనే వ్యక్తి ఏడాదికి రూ. 749 చెల్లించి రూ. 15 లక్షల పాలసీ పొందడం జరిగిందన్నారు. అయితే ఆయన వాకింగ్ చేస్తున్న సమయంలో వాహనం ఢీకొని తీవ్ర గాయాలకు గురై మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి తపాలా బీమా శాఖ తరపున రూ.15 లక్షల చెక్కును మృతుడి నామిని సుజాతకు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా పాలసీ పొంది ప్రమాదానికి గురైన పాత్రికేయుడు అల్లీ పీరాకు రూ:15,000 మంజూరైనట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ, రోజుకు రెండు రూపాయలు మాత్రమే అంటే సంవత్సరానికి రూ.749 చెల్లించి బీమా పొందడం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించారు. సామాన్య, మధ్యతర గతి వర్గాలు ఇలాంటి పాలసీలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ మార్కండేయ , తపాలా శాఖ అధికారులు మల్లికార్జున, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు ఇంటి పట్టా అందిస్తాం

### -భరోసా ఇచ్చిన బాలయ్య

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి పట్టా అందిస్తామని బాలకృష్ణ భరోసా ఇచ్చారు. జర్నలిస్టులకు ఇంటి పట్టాలను మంజూరు చేయాలని సోమవారం బాలకృష్ణకు జర్నలిస్టులు వినతిని ఇచ్చారు. ఈ సందర్భంగా బాలకృష్ణ జర్నలిస్టులతో పలు అంశాలపై చర్చించారు. అనంతరం ఏ ఒక్కరూ కూడా అధైర్య పడకూడదని, తన సొంత నిధులు వెచ్చించి భూమిని కొనుగోలు చేసి ప్రతి ఒక్కరికి పట్టాలను ఇస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కమిటీతో పాటు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### -మార్కెట్ యార్డ్ లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. -అధునాతన సౌకర్యాలతో పట్టుగూళ్ళ మార్కెట్ నిర్మాణం -బకాయి ఉన్న ప్రోత్సాహకాలపై అధికారులతో చర్చిస్తా -ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం ప్రాంతంలో అత్యధికంగా మైనార్టీలు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హామీ ఇచ్చారు. బాలకృష్ణ మూడవ రోజు పర్యటనలో భాగంగా సోమవారం క్యాంపు కార్యాలయంలో ఇటు అధికారులతో అటు టిడిపి నాయకులతో విడివిడిగా సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మసీదు ముతవల్లీ అస్లాం, మైనార్టీ నాయకులు డైమండ్ బాబా, అన్వర్, ఆర్.ఎం.ఎస్ షఫీవుల్లా తదితరులు బాలకృష్ణతో మాట్లాడుతూ, హిందూపురం లో ముస్లిం మైనార్టీల విద్యార్థుల కోసం ఉర్దూ జూనియర్ కళాశాల, కోచింగ్ సెంటర్ తో పాటు జామియా మసీదు నిర్మాణం లో భాగంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు అయ్యేవిధంగా చూడాలని కోరారు. ఈ విషయంపై బాలకృష్ణకు వినతిని సైతం అందించారు. ఈ అంశాలపై బాలకృష్ణ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. పట్టణంలో ముస్లిం మైనార్టీల కోసం ప్రత్యేకంగా ఉర్దూ జూనియర్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానన్నారు. దీంతోపాటు మైనారిటీల అభివృద్ధి కోసం మరిన్ని సంక్షేమ పథకాలను తీసుకొస్తానన్నారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణరెడ్డి, కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు చింతపండు సీజన్ సమయంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలని కోరారు. మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సూగూరు ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ వైసీ చంద్రశేఖర్, పేట వెంకటరమణ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ భగీరథ నవీన్ తదితరులు ఎమ్మెల్యేలు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. దీనికి తోడు పాత్రికేయులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను కలిసి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. అధునాతన సౌకర్యాలతో పట్టుగుళ్ల మార్కెట్ నిర్మాణం..హిందూపురం పట్టణంలో ఉన్న పట్టుగూళ్ల మార్కెట్ ను అధునాతన సౌకర్యాలతో నిర్మాణం చేస్తామని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టు పరిశ్రమ శాఖ అధికారులతో పట్టుగూళ్ల మార్కెట్ సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను అధికారులు బాలకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లా లో పట్టు పరిశ్రమకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆ గుర్తింపును తీసుకొచ్చిన ఘనత స్వర్గీయ ఎన్ టి రామారావు కే దక్కుతుందన్నారు.



మార్కెట్ యార్డ్ అభివృద్ధిపై చర్చిస్తున్న దృశ్యం

1984లో ఎన్టీ రామారావు పట్టు పరిశ్రమకు గుర్తింపు తీసుకురావాలని హిందూపురం పట్టణంలో పట్టుగూళ్ల మార్కెట్ ను నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అదే మార్కెట్ స్థలంలో రైతులకు, రీలర్లకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ అధునాతన సౌకర్యాలతో నిర్మాణం చేస్తున్నామన్నారు. నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే నిధులు సైతం మంజూరు కావడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అటు రైతులకు, ఇటు రీలర్లు పట్టు పరిశ్రమకు రెండు కళ్ళు లాంటివారు. గత ప్రభుత్వం పట్టు పరిశ్రమపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో 2019 నుంచి వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు విడుదల కాలేదన్నారు. దీంతో బకాయిలు పేరుకుపోయాయన్నారు. గతంలోని వీరికి పెండింగ్ లో ఉన్న ప్రోత్సాహకాల విడుదలకు తాము కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలో పట్టు పరిశ్రమ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి బకాయి ఉన్న ప్రోత్సాహకాల విడుదలకు తనవంతు కృషి చేస్తానన్నారు. అధికారులందరూ పట్టు పరిశ్రమ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో పట్టు పరిశ్రమ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఆత్మహత్య చేసుకున్న వివాహిత మృతి

### ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:

వివాహిత మహిళ ఆత్మ హత్య చేసుకున్న ఘటనపై స్థానిక పోలీసులు చేరుకుని విచారిస్తున్నారు సిద్ధవటం మండలంలోని,టక్కోలి గ్రామంలో నివాసమున్న దుంపల కట్టు వాసవి (25) వివాహిత మహిళ సోమవారం మధ్యాహ్నం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది మృతురాలి భర్త శివానందరెడ్డి జీవన ఉపాధి నిమిత్తం కువైట్ లో ఉన్నట్లు తెలిసింది.

ఈ విషయమై ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు వివరణ కోరగా జరిగిన ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరిస్తున్నామని పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## బుధవారం కామసముద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాభూమి, పులివెందుల

లింగాల మండలం కామ స ముద్రం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి, గ్రామ పెద్దల సంయుక్త ఆధ్వర్యంలో ఎల్ వి ప్రసాద్ కంటి వైద్య విజ్ఞాన సంస్థ, వైయస్ రాజారెడ్డి కంటి ఆసుపత్రి వారి సహకారం తో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్నేహిత అమృత హస్తం సేవాస మితి అధ్యక్షులు మొమ్మెల రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరం నందు కంటి కి సంబంధించిన సమస్యలతో బాధ పడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి ఉచితంగా మందులు,శస్త్ర చికిత్సలు చేయబడు ను.కావున కంటి సమస్యలు గల కామ సముద్రం పంచాయతీలోని ప్రజలు ఈ సదావకాశన్ని సద్వినియోగం చేసుకోవల సిన దిగా రాజు కోరారు.

## రైతుల కోసం నిజంగా పోరాటం చేసే నాయకుడు వై ఎస్ అవినాష్ రెడ్డి

### రైతుల సమస్యలపై స్పందన—అవినాష్ రెడ్డి చూపుతున్న నిజమైన పట్టుదల




ప్రజాభూమి, తొండూరు:

రైతుల సమస్యలు తీవ్రతరమవుతున్న సమయంలో, నిజంగా రైతుల కోసం పోరాటం చేసే వ్యక్తి కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వై ఎస్ అవినాష్ రెడ్డి అంటున్న వైఎస్సార్సీపీ ప్రచార కార్యదర్శి దేవర శ్రీనివాసుల రెడ్డి.లింగాల పోలీస్ స్టేషన్ వద్ద రైతుల మోటార్లు, కేబుల్ వైర్లు దొంగతనం అవుతున్నాయని మా పార్టీ ఎంపీ అవినాష్ రెడ్డి నేరుగా వెళ్లి నిరసన తెలిపిన తర్వాతే మీకు రైతుల ఇబ్బందులు గుర్తుకు రావడం ఆశ్చర్యం కలిగిస్తోంది అని ఆయన పేర్కొన్నారు.అంకాలమ్మగూడూరులో ఒక ప్రభుత్వ ఉద్యోగి రైతుల డబ్బులు తీసుకుని పారిపోయిన విషయంలో కూడా, రైతులతో కలిసి సింహాద్రిపురం పోలీస్ స్టేషన్‌కి వెళ్లి పోలీసుల నుంచి ఎస్పీ వరకూ మాట్లాడేది మా ఎంపీ అవినాష్ రెడ్డి గారే. అయినా ఈ విషయాలన్నింటిలో కూడా మీ స్పందన ఆలస్యం కావడం రైతులలో సందేహాలు రేకెత్తిస్తోంది.అధికారంలో ఉన్న మీరు ముందుగా స్పందించాల్సిన సమయంలో, మా ఎంపీ వెళ్లిన తర్వాతే మీకు రైతుల బాధలు గుర్తుకురావడం మీ నిబద్ధతపై ప్రశ్నలెత్తిస్తుంది.

మొద్దు నిద్రలో ఉన్నట్లుగా తర్వాత లేచి స్పందించడం సరైన విధానం కాదని శ్రీనివాసుల రెడ్డి స్పష్టం చేశారు.గతంలో అరటి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు కూడా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు, ఎంపీ అవినాష్ రెడ్డి గారు ముందుగా స్పందించారని ఆయన గుర్తుచేశారు.పులివెందుల రైతాంగం ఎవరితో నిజమైన అండ ఉందో బాగా గమనిస్తోందని, రాజకీయ లాభాల కోసం నిరాధార విమర్శలు చేయడం ప్రజలు అంగీకరించరని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రజలే మీకు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఇకనైనా మీడియా ప్రకటనలకు పరిమితం కాకుండా, జరిగిన అన్యాయంపై తగిన చర్యలు తీసుకొని రైతులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ యువజన విభాగం కార్యనిర్వాహక సభ్యుడు లక్ష్మిరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, బాబు రెడ్డి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాభూమి తొండూరు:



రేపు అనగా 18.11.2025వ తేదీ, మంగళవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00గంటల వరకు 33/11కె వి మల్లేల సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి మల్లెల టౌన్ మరియు 11కెవి దేవరకోన ఫీడర్స్ లైన్ మెయింటెనెన్స్ వర్క్ కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమ గోదావరి 4

మంగళవారం 18, నవంబర్ 2025


## ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా... కొంతమంది పుంత రోడ్డును ఆక్రమిస్తూనే ఉన్నారు

దెందులూరు తాసిల్దార్ కు ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన రైతు పర్వతనేని సుబ్బారావు



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

అందరికీ ఉపయోగపడే గత వందల సంవత్సరాల నుంచి ఉన్న పుంత రోడ్డును కొంతమంది కావాలని ఆక్రమించుకుని కొబ్బరి మొక్కలు, పామ్ ఆయిల్ వంటి మొక్కలు సైతం వేస్తూ కాడి గట్టు రైతులను పైన ఉన్న శివారు రైతులకు ఎరువులు మరియు పామాయిల్ వంటి పంటల కోసిన తర్వాత వాటిని తీసుకెళ్లేందుకు రోడ్డు అవకాశం లేకుండా కొంతమంది రైతులు ఆక్రమిస్తున్నారని దెందులూరు తాసిల్దార్ సుమతికి దెందులూరు మండలం రామారావుగూడెం పంచాయతీ పరిధిలోని మలకచర్ల గ్రామానికి చెందిన రైతు పర్వతనేని సుబ్బారావు ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమాలు ఫిర్యాదు చేశారు. అయితే గతంలో గత సంవత్సరం గత నవంబర్ 25వ తేదీన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదు చేయగా మూడు నెలల తర్వాత అధికారులు సమస్య పరిష్కరించి పుంత రోడ్డును ఇడగొట్టినప్పటికీ మళ్లీ గత రెండు నెలలుగా కాడ గట్టు రైతులు కొంతమంది అనగా బొద్దు సుబ్రహ్మణ్యం వారి కుమారుడు బొద్దు ప్రతాప్ తో పాటు పలువురు కొంత రోడ్డు మురుగునీరు కానీ లేదా పండిన పంట తరలించేందుకు అవకాశం ఉన్న రహదారి లేకుండా ఆక్రమిస్తూ ఉన్న దారిని సైతం డాక్టర్లతో దుక్కులు చేస్తూ మొక్కలు వేస్తూ తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాడని దీంతోపాటు భారీ వర్షం కురిసినప్పుడు పైనుంచి వచ్చిన వరద కొంత మార్గం ద్వారా వెళ్లవలసి ఉండడంతో పుంతను కొంతమంది రైతులు ఆక్రమించడం వలన ఆ వరద కిందకు వెళ్లే అవకాశం లేకుండా రైతులు పంటలు పాడైపోయే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే గట్టి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు స్పందించి రైతులకు ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం అందించే విధంగా ఆక్రమించిన పుంత దారిని త్వరగా ఇడగొట్టి పాడి పక్కన ఉన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గట్టి చర్యలు తీసుకోవాలని మరో మారు మలకచర్ల గ్రామానికి చెందిన పర్వతనేని సుబ్బారావు దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతికి వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన తాసిల్దార్ 15 రోజులు లోపు చర్యలు తీసుకుంటామని తెలిపారు..

## పదవ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్




ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్థానిక జడ్పీ హైస్కూల్ ప్లస్ లో 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాట్లను ఏలూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆర్. ఆశాలత పరిశీలించారు. రాబోయే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు కేటాయించిన తరగతి గదులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి పరీక్షా హాలును పరిశీలిస్తూ, విద్యార్థుల కూర్చునే ఏర్పాట్లు, వెలుతురు, గాలి ప్రసరణ, త్రాగునీటి సౌకర్యం, సీసీటీవీ అమరికలు, పరీక్షల నిర్వహణకు అవసరమైన ఇతర ప్రమాణాలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు పాఠశాల సిబ్బంది చేసిన ఏర్పాట్లను అధికారులు ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పరీక్షలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. రాబోయే 10వ తరగతి పరిక్షలకు హాజరయ్యే విధ్యార్థులకు కొన్ని సూచనలను, సలహాలను అందించారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఆశాలతతో పాటు కొయ్యలగూడెం డివై ఈవో రామన్నదొర, బుట్టాయగూడెం మండల విద్యాశాఖ అధికారులు టి. బాబురావు. సిహెచ్.నరేంద్రరాయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె..సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలే లక్ష్యం..

- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.
- విశాఖ సిఐఐ సదస్సు సూపర్ హిట్.
- చంద్రబాబుపై నమ్మకంతో వస్తున్న పారిశ్రామికవేత్తలు.
- 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో రికార్డు.
- భారీగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు.
- ఏలూరుకు పరిశ్రమల రాకతో జిల్లాలో అభివృద్ధి పరుగులు.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు పేరే ఒక బ్రాండ్ అన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ, గన్ని వీరాంజనేయులులతో కలిసి మీడియాతో మాట్లాడిన ఎంపీ.. కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకం, ఐటీ పరిశ్రమల మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖ సిఐఐ భాగస్వామ్య సదస్సులో 13.25 లక్షల కోట్లకు పైగా విలువైన ఒప్పందాలు కుదిరాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పరిశ్రమల స్థాపన, పెట్టుబడులకు దేశంలోనే మెరుగైన గమ్య స్థానాల్లో ఒకటిగా ఏపీ నిలబడుతోందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు చేసిన కృషి వల్ల హైదరాబాద్ ఏవిధంగా అభివృద్ధి చెందిందో అందరం చూశామని, అదేవిధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సంక్షేమ కార్యక్రమాలతో పాటు పరిశ్రమలు తీసుకువస్తేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించి రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 18 నెలల కాలంలో మొత్తంగా 23 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను రాష్ట్రానికి ఆకర్షించడం సామాన్యమైన విషయం కాదని, రిలయన్స్, మిట్టల్, గూగుల్, బ్రూక్ ఫీల్డ్ వంటి ఎన్నో ప్రపంచ ప్రసిద్ధ సంస్థలు ఈరోజు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. దేశానికి గ్రోత్ ఇంజన్ గా ఏపీ నిలవబోతోందన్నారు ఏలూరు ఎంపీ. అలాగే ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే ఐదు పరిశ్రమలకు శంకుస్థాపన జరగ్గా, రాబోవు రోజుల్లో మరో నాలుగు పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే తాను పరిశ్రమలు, ఉపాధిపై దృష్టి పెట్టానన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.?.. విశాఖ భాగస్వామ్య సదస్సులో వాణిజ్యం, ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యుత్తు, విమానయాన, ఇతర రంగాల్లో దాదాపు 13.25 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు వచ్చాయి. వీటి వల్ల 14 లక్షల పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పారిశ్రామిక దిగ్గజాలు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు అవ్వటానికి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఇదే వేగం కొనసాగితే అతికొద్ది కాలంలోనే దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందనటంలో సందేహం లేదు. ఉద్యోగాల కోసం మన యువత ఇతర దేశాలకు వెళ్ళటం కాదని, ఇతర దేశాల నుంచి ఏపీకి ఉద్యోగాల కోసం వచ్చే పరిస్థితి వస్తుందనే విశ్వాసం వ్యక్తం చేశారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క (ఎం ఓ యు) కుదిరిన దాఖలాలుగానీ, ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలుగానీ లేవన్నారు. మంత్రి నారా లోకేష్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గా మార్చారని, వేగంగా పరిశ్రమలకు అనుమతులు ఇవ్వడం, రియల్ టైం అనుమతులు, ప్రోత్సాహకాలతో ఇన్వెస్టర్లకు భరోసా ఇస్తుండటంతో పరిశ్రమలు క్యూ కడుతున్నాయన్నారు. రాష్ట్రంతో పాటు, ఏలూరు జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కు, కూటమి ప్రభుత్వానికి అన్ని విధాలా సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు.

## జర్నలిస్టుల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యత

ఏపీ డబ్ల్యూ జె ఏ ఫ్ వన సమారాధన పోస్టర్ ఆవిష్కరణ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ పాల్గొన్న అప్కాబ్ చైర్మన్ గన్ని, ఎమ్మెల్యే బడేటి.. ఫెడరేషన్ నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

జర్నలిస్టుల సంక్షేమం కూడా ప్రభుత్వం బాధ్యతని అందు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి వున్నాయని ఏలూరు ఎం పి పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ ల ఫెడరేషన్ (ఏ పి డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యంలో ఈ నెల 23న ఏలూరు లో ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన పోస్టర్ ను సోమవారం ఎంపి మహేష్ కుమార్ ఆవిష్కరించారు. అప్కాబ్ చైర్మన్, తెదేపా జిల్లాకమిటీ అధ్యక్షులు గన్ని వీరాంజ నేయులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తదితర నాయకులు కూడా పోస్టర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి మాట్లాడు తూ మీడియా కు ప్రభుత్వా నికి అవినాభావ సంబంధం ఉందని ప్రభుత్వం పని తీరు పట్ల మొదట గా ప్రతి స్పందించేది మీడియా యేనని ఇద్దరూ ప్రజలకోసమే నని విశ్లేషణ చేశారు. కూటమి ప్రభుత్వం పాత్రి కేయుల అభివృద్ధిని దృష్టి లో పెట్టుకునే అక్రిటిడేషన్లు మంజూరుకు మార్గదర్శకాలను విడుదల చేసిందని చెప్పారు. కాగా కార్యక్రమం లో భాగంగా ఏపీ డబ్ల్యూ జెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ డి జబీర్ మాట్లాడుతూ నిరంతరం వార్తల సేకరణ తదితర విషయాలలో తీరిక లేకుండా గడిపే పాత్రికేయులకు ఆటవిడుపుగా కార్తీక వన సమారాధన ఏర్పాటు చేసాం అని వివరించారు. ఈ నెల 23వతేదీ ఆదివారం ఏలూరు సమీపం చొదిమెళ్ల ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు.

జర్నలిస్ట్ లతో పాటు ఏలూరు లోని ప్రజా ప్రతినిధులు రాజకీయ ప్రాముఖుల ను ఆహ్వానిస్తున్న ట్టు తెలిపారు. ఈ ఆహ్వానం పై ఎంపీ మహేష్ కుమార్, అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు తప్పక వస్తామని మీడియా అందరూ కలుస్తారని సానుకూలంగా మాట్లాడారు. కార్యక్రమం లో జర్నలిస్ట్ సంఘ ప్రతి నిధులు పాల్గొన్నారు.

## పోతునూరు శాఖ గ్రంథాలలో ఆధునిక కవుల గురించి అవగాహన



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 4వ రోజు కవి సమ్మేళనం గురించి సోమవారం గ్రంథాలయంలో హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయురాలు ఎన్.రాధిక తెలుగు భాష క్రీ.శ.11లో ఆది కవి నన్నయ తో ప్రారంభం అయింది. అని నన్నయ మహాభారతంను తెలుగులో ఆంధ్రీకరించుటను ప్రారంభించారు అని అలాగే కవిత్రయం గురించి పేర్కొన్నారు .నన్నయ 18 పర్వాలలో 2 1/2 పర్వాలు, తిక్కన 15 పర్వాలు, మిగిలిన 1/2 పర్వని ఎర్రన్న రచించారు అని చెప్పారు. అలాగే ప్రాచీన కవుల నుంచి ఆధునిక కవుల వరకు వివిధ కవుల గురించి పిల్లలకి అవగాహన కల్పించారు.

## నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పంచారామ క్షేత్రం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల నిత్యాన్నదానానికి పాలకొల్లు మాంటిసోరి స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ దంపతులు లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. విరాళం నగదు మొత్తాన్ని దేవస్థానం కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు లకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ వర్మ దంపతులకు చైర్మన్, ఈఓ చేతుల మీదుగా స్వామివారి చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.

## ప్రజలపై పరమేశ్వరుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలి


ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రజలందరిపై ఆ పరమేశ్వరుని కృపాకటాక్షాలు మెండుగా ఉండాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆకాంక్షించారు. ఏలూరు పత్తేబాదలో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్ర కార్తీకమాసోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా కార్తీకమాసం ఆఖరి సోమవారాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు కొడమంచిలి రాజశేఖర్ ఆధ్వర్యంలో రామలింగేశ్వరునికి నిర్వహించిన అభిషేక కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతులు పాల్గొన్నారు. తొలుత వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం లభించింది. అనంతరం స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. దర్శనానంతరం ఎమ్మెల్యే చంటి, మీనా దంపతులను కార్పొరేటర్ నాయుడు పృథ్వీ శారద, క్లస్టర్ ఇంచార్జ్ సోము దంపతులు ఘనంగా సత్కరించగా అర్చకులు వేద ఆశీర్వచనం అందజేశారు. అదేవిధంగా ఆలయాభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కార్తీకమాసంలో భక్తులు ఎంతోనిష్టతో పరమేశ్వరుడ్ని కొలుస్తారని అన్నారు. అటువంటి పూజాకార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్న ఆయన ప్రజలందరిపై శివయ్య కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మరకా శివయ్య, ఈవో సతీష్ కుమార్, ధర్మకర్తలు అభిమళ్ళ శ్రీనివాస్, తాళ్ళ గంగ, నిడమర్తి శ్రీలక్ష్మి సూర్య శేషకుమారి, కాకర్ల వెంకటదుర్గ, శీలా దుర్గాప్రసాద్, కాకర్ల వెంకట దుర్గ, రామేశ్వరపు సౌజన్య, గారపాటి ఫణిరాజ్ కుమార్, మారుబారిక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ప్రజల నలుమూలల నుండి వచ్చిన వివిధ పిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించిన అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు, ఇతర పోలీస్ అధికారులు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు, సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువు లోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, ఒక్కసారి వచ్చిన ఫిర్యాదు ను పూర్తి స్థాయిలో విచారించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని తగిన సూచనలు ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు పోలీసు శాఖ ఒక భరోసా నింపే సంస్థగా నిలవాలి అని అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్య చంద్రరావు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచే దిశగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను క్రమం తప్పకుండా నిర్వహిస్తామని తెలిపారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో 60 పిర్యాదు లలో ఎక్కువగా కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు మరియు సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ సూర్యచంద్రరావు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు వివిధ రకాల గా సోషల్ మీడియా ద్వారా నేరాలకు పాల్పడుతున్నట్లు, ఈ మధ్య కాలము ప్రజలు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ఇతర ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్న విషయాలను ఆసరా చేసుకుని అమాయకమైనటు వంటి ప్రజలకు సైబర్ నేరగాళ్లు ఫోనులు చేసి మీకు వచ్చినటు వంటి పరికరాలు మీవి కాదని అది రిటర్న్ చేయడం కొరకు ఓటిపి ని తెలియజేయాలని ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్తలు వహించాలని, వేరేక్కరికి వెయ్య వలసిన డబ్బులు మీ అకౌంట్లో జమ అయినట్లుగా కొంత మంది ఫోన్లు చేసి సదరు ఎకౌంటు కు ఓటిపి పంపిస్తున్నామని దానిని దయ వుంచి వెనక్కి తెలియ జేయాలని చెప్పేటటు వంటి మాటలు నమ్మవద్దని, అటువంటి వారి వద్ద నుండి వచ్చే ఫోన్ నెంబర్ యొక్క వివరాలను వెంటనే 1930 కి సమాచారం ఇచ్చిన ఎడల సైబర్ సెల్ అధికారులు మీకు సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ హబీబ్ భాషా ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

విరివిగా మొక్కలు నాటి, వాటి సంరక్షణను బాధ్యతగా స్వీకరిద్దాం

జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరం ఆవరణలో సోమవారం కార్తీక సమారాధన మహోత్సవం-2025 భాగంగా జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి, జిల్లా జాయింటు కలెక్టరు యం.జె.అభిషేక్ గౌడ సంయుక్తంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ కార్తీక వనసమారాధన మహోత్సవంలో మొక్కలు నాటడం పర్యావరణ పరిరక్షణకు ఒక ముఖ్యమైన భాగం అని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలన్నారు. మొక్కలు నాటడం ఒక అలవాటుగా చేసుకోవాలని, ప్లాస్టిక్, క్యారీ బ్యాగ్లు వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్తీక వన సమారాధన మహోత్సవంలో, వన మహోత్సవాలు భాగంగా మొక్కలను నాటి, పర్యావరణాన్ని పరిరక్షించి భావితరాలకు ఆరోగ్యకరమైన ఆనందకరమైన వాతావరణం అందించేందుకు మనమంతా కలిసికట్టుగా ముందుకు అడుగులు వెద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, జిల్లా అటవీ శాఖ అధికారి సి.హెచ్. సూర్యనారాయణ, జిల్లా కలెక్టరేటు పరిపాలన అధికారి యన్.వి.నాంచారయ్య, అటవీశాఖ అధికారులు యస్.వి. కుమార్, పి.మోహిని విజయలక్ష్మీ, అటవీ శాఖ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్లతో నగరంలో జార్విన్ ఏవియేషన్ అకాడమీ

- పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్
- 400 నుంచి 500 మందికి ఉద్యోగ అవకాశాలు
- వైజాగ్ సదస్సులో భాగంగా ఈ పెట్టుబడులు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడి
- ఏవియేషన్ పైలట్లను తీర్చిదిద్దుతాం
- వచ్చే ఏప్రిల్... మే నాటికి 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభం
- త్వరలో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు
- అకాడమీ అధినేత శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి వెల్లడి



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

వైజాగ్‌లో జరిగిన సిఐఐ పెట్టుబడుల సదస్సులో భాగంగా రాజమండ్రికి రూ.100 కోట్ల పెట్టుబడులు వచ్చాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. రాజమండ్రి నగర చరిత్రలో ఇదొక మైలు రాయి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. జార్విన్ ఏవియేషన్ అకాడమీని శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి ఏర్పాటు చేయడానికి ఎంఓయు చేసుకున్నారని ఆయన తెలిపారు. హోటల్ లా హాస్పిన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రతి ఎమ్మెల్యే బాధ్యత తీసుకుని ఈ పెట్టుబడులు రావడానికి ప్రయత్నాలు చేశామని దీనికి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మహన్ నాయుడు ఎంతగానో సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. మార్పు దిశగా ఇది కీలక మలుపని ఆయన అన్నారు. ఏవియేషన్ రంగంలో స్కిల్ డెవలప్మెంటు కీలకమని ఆయన చెప్పారు. ఎకో సిస్టానికి ఇది నాంది పలుకుతుందని ఆయన అన్నారు. రాజమండ్రి నగర యువత కోసం రూ. 100 కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిన శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్ల రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వచ్చాయని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ పై నమ్మకంతో విదేశీ ,స్వదేశీ ప్రతినిధులు, పెట్టుబడిదారులు వైజాగ్ సదస్సుకు తరలివచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. అకాడమీ అధినేత శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి మాట్లాడుతూ తమది రాజమండ్రి సమీపంలోని రాజోలు అని అందుకే రాజమండ్రితో తనకు అనుబంధం ఉందని, అందుకే ప్రాంతంలో ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని భావించామని చెప్పారు. దీనికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సహకరించారని, ప్రభుత్వం, మంత్రి నారా లోకేష్, కేంద్రమంత్రి కె.రామ్మోహన్ నాయుడు సహకరించినట్లు చెప్పారు. పైలట్ కావాలన్న తన కోరిక తీరలేదని అందుకే ఈ అకాడమీ ద్వారా ఏవియేషన్ పైలట్లను తయారు చేస్తామని చెప్పారు. గత 17 సంవత్సరాలుగా హైదరాబాద్ కేంద్రంగా జార్విన్ సొల్యూషన్స్ నిర్వహిస్తున్నామని, 800 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. అమెరికా, ఆస్ట్రేలియా, యు.కె.లో సంస్థ వ్యాపారం ద్వారా విదేశాల్లోను రూ.50 కోట్ల టర్నోవరు ఉందని ఆయన చెప్పారు. రాజమండ్రి సమీపంలోని విమానాశ్రయంలో తమకు స్థలం కేటాయిస్తున్నారని, జనవరిలో కార్యకలాపాలు మొదలుపెట్టి ఏప్రిల్ - మే నాటికి 40 మందితో మొదటి బ్యాచ్ ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. 14 నెలల శిక్షణతో పైలట్లను తీర్చిదిద్దుతామని అన్నారు. దేశంలో సంవత్సరానికి 25 వేలమంది పైలట్ల అవసరం ఉందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి కోర్సులు కూడా తెస్తామని చెప్పారు. లాజిస్టిక్ ప్రాజెక్టు కూడా ప్రారంభించే యోచన ఉందని శ్రీ ఫణీంద్ర ఆరుమిల్లి చెప్పారు. విలేకరుల సమావేశంలో రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా పాల్గొన్నారు.

## ఉచిత అన్నా క్యాంటీన్‌లో... పేదలకు అన్నదానం

ఈ వారం దాత సమ్మిత వీర వెంకట సత్యనారాయణ (వీరబాబు).



ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈసోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత కిర్లంపూడి మండలం సోమవరం గ్రామానికి చెందిన సమ్మిట వీర వెంకట సత్యనారాయణ(వీరబాబు) ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఉచిత అన్నా క్యాంటీన్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకే టిడిపి ఆవిర్భవించిందని 44 సంవత్సరాలుగా ప్రజలకు అన్ని విధాల అండగా ఉందని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని తొందరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, సోమవరం గ్రామ టిడిపి అధ్యక్షులు మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, నండ్ల చిరంజీవి, బద్దిసురేష్, సాంబత్తుల చంద్రశేఖర్, ఎండి రాజా, మారిశెట్టి గంగ, ఎస్ వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## కార్తిక వన సమారాధనలతో ఆధ్యాత్మికత, ఆహ్లాదం

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

ఆలమూరు - కార్తిక వన సమారాధనలతో సమాజంలో ఆధ్యాత్మిక వాతావరణం పెరగడంతో పాటు ఆహ్లాదం లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. సోమవారం ఆలమూరులో సూరపురెడ్డి (బట్టి) సూర్యనారాయణ, వారి కుమారుల ఆధ్వర్యంలో జరిగిన కార్తిక వన సమారాధనలో ఆయన పాల్గొన్నారు. అందరూ ఒక చోట చేరి సహపంక్తి భోజనాలు చేయడానికి వన సమారాధనలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, సలాది నాగేశ్వరరావు, ఈదల రాంబాబు, కేతా రాంబాబు, ఈదల నల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో మహా పంచామృతాభిషేకం నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపత

ప్రజాభూమి ప్రతినిధి-జగ్గంపేట

ఆఖరి సోమవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలోని ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి, వేంచేసి ఉన్న శివకేశవుల దేవస్థానం నందు పవిత్ర కార్తీక మాసం పురస్కరించుకుని ఆఖరి కార్తీక సోమవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు శివ కేశవులు ఇరువురికి ఏకకాలంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు, ఆలయ ధర్మకర్త జ్యోతుల నెహ్రూ మణి దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం వేలాదిగా విచ్చేసిన భక్తులు తమ స్వహస్తాలతో ఈ అభిషేకం ఒక వెయ్యి 108 బిందెల ఏలేరు నదీ జలాల తో



జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కార్తీక సోమవారం శివ కేశవులకు పంచామృత అభిషేకం 1108 బిందెలతో ఏలేరు జలాల అభిషేకం నిర్వహిస్తున్నామని ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న కోటిలింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి కలిసిన ఈ క్షేత్రం శివ కేశవుల క్షేత్రంగా విరాజిల్లు తుందని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా పంచామృతాభిషేకం నిర్వహించామని జగ్గంపే ట నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఈ కార్యక్ర మం నిర్వహించామని అదేవిధంగా ఆ శివకే శవ ఆశీస్సులతో నియోజవర్గం అన్ని రకాలు గా అభివృద్ధి చెందాలని కోరుకున్నామని ఆ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గం ఆ దిశగా అడుగులు వేస్తుందని అదేవిధంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలను కూడా అభిషేకించుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు, ఎస్ వి ఎస్ అప్పలరాజు దంపతులు, జీను మణిబాబు దంపతులు, వీరం రెడ్డి కాశి బాబు, కొత్త కొండబాబు, తోట రవి, తోట గాంధీ, పైడిపాల సూరిబాబు, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, బస్వా చినబాబు, జ్యోతుల నాగబాబు, జ్యోతుల సత్యమూర్తి, సుంకవిల్లి రాజు, వేలాదిక భక్తులు పాల్గొన్నారు.

## రాజమండ్రిలో సంతాన ప్రాప్తిరస్తు సినిమా యూనిట్ సందడి

- కథానాయకుడు విక్రాంత్




ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

నిర్మాత, మధుర శ్రీధర్ రెడ్డి, నిర్వి హరిప్రసాద్ రెడ్డి నిర్మించిన సినిమా హీరో విక్రాంత్, హీరోయిన్ చాందిని చౌదరి కలిసి నటించిన సంతాన ప్రాప్తిరస్తు సినిమా యూనిట్ రాజమండ్రిలో సందడి చేసింది. ఆదివారం రాత్రి సూర్యా మినీ థియేటర్లో సంతాన ప్రాప్తిరస్తు సినిమా యూనిట్ సభ్యులు విజయోత్సవ యాత్ర నిర్వహించారు. సంతాన ప్రాప్తిరస్తు సినిమా హీరో విక్రాంత్ మాట్లాడుతూ నవంబర్ 14, వ తేదీన విడుదలైన సంతాన ప్రాప్తిరస్తు సినిమా ఉభయ తెలుగు రాష్ట్రాలలో విజయవంతంగా ప్రదర్శింపబడుతుందని తెలిపారు. విజయవాడ, ఏలూరు, కాకినాడ, రాజమండ్రి, హైదరాబాద్, తదితర పట్టణాల్లో చిత్రం యూనిట్ పర్యటించినట్లు తెలిపారు. విడుదలైన అన్ని కేంద్రాలలో హౌస్ ఫుల్ కలెక్షన్లతో చిత్రం ప్రదర్శింపబడడం ఆనందదాయకమని అన్నారు. కుటుంబ కథా చిత్రం గా తీసిన ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని వివరించారు. సినిమా నచ్చితే మరికొందరికి చెప్పి సినిమా చూసే విధంగా సహకరించాలని ప్రేక్షకులకు సూచించారు. ఈ సినిమాకు సంగీత దర్శకుడుగా సునీల్ కశ్యప్ వ్యవహరించారు . సినిమాటోగ్రాఫర్ మహి రెడ్డి పండుగల, ఎడిటర్ సాయి కృష్ణ గానాల, నటీనటులు విక్రాంత్, చాందిని చౌదరి, వెన్నెల కిషోర్, మురళీధర్ గౌడ్, తరుణ్ భాస్కర్, తదితరులు నటించారు.

## అవినీతిపరులపై చర్యలు తీసుకుంటాం కలెక్టర్ హామీ

అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని మేజర్ పంచాయతీ నిధులు దారుణంగా అవినీతి జరిగిందని అధికారులు విచారణ చేసి అవినీతి తేల్చిన వారిపై చర్యలు లేవని అవినీతికి పాల్పడ్డ వారికి సంబంధిత జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారని అందుకే ఈ అవినీతి కాలయాపన జరుగుతుందని పంచాయతీ సర్పంచ్ మాజీ ఈవో లపై కలెక్టర్ కి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొక్కెరపాటి రవీంద్ర ఫిర్యాదు మేరకు రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగిందని రవీంద్ర తెలియజేశారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 24వ తేదీన సంబంధిత శాఖ అధికారులు వచ్చి పంచాయితీ దస్త్రాలు (రికార్డులు)ను పర్యవేక్షించిన నిమిత్తం దస్త్రాలను ( రికార్డ్ ఫైల్స్ ని) రంపచోడవరం డీ ఎల్ పి ఓ కార్యాలయానికి తరలించి ఫైల్ విచారణ చేయగా అవినీతి చేశారని తేల్చి పంచాయతీ సర్పంచ్ ఈవో నోటీసుల జారీ చేసిన నేటికీ అవినీతి చేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం చాలా దుర్మార్గమని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు సంబంధిత శాఖ డిపిఓ




అవినీతిపరులకు కొమ్ము కాయడంతో ఈ సమస్య పరిష్కారం కాలేదని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రెండు రోజుల్లో చర్యలు తీసుకుం టామని కలెక్టర్ హామీ ఇవ్వడం జరుగుతుందని వారు తెలియజేశారు.

## జీవో నెంబర్ 13 ను తక్షణమే అమలు చెయ్యాలి

- రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 13 ను తక్షణమే అమలు చేయాలని, మరియు కార్పొరేషన్ మున్సిపాలిటీ పంచాయతీలోనూ నాయి బ్రాహ్మణుల కోసం కేటాయించినటువంటి షాపులను తక్షణమే కేటాయించాలని జిల్లా కలెక్టర్ ను కలిసి జీవో కాపీని రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు అందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తనుబుద్ధి సూర్య భాస్కరరావు, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షులు కోటిపల్లి చంద్రశేఖర్, బిజెపి ఓబీసీ మోర్చామండల నాయకులు మల్లివలస రాంబాబు, ఓబీసీ నాయకులు పెండ్యాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పా భారత్ కు జాతీయ ఉపాధ్యక్షునిగా రాధాకృష్ణ

-రాధాకృష్ణకు సేవా రత్న అవార్డు

ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం



ప్రపంచ ఆక్యుపంక్చర్ దే ఉత్సవాలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పా భారత్‌కు జాతీయ ఉపాధ్యక్షునిగా నాడిశృతి యోగశక్తి చికిత్స, నాడి వైద్యులు చిర్ల రాధాకృష్ణ ను నియమిస్తున్నట్లు ఇండియన్ ఓం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాకాల సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం విజయవాడలో చీర్ల రాధాకృష్ణ ను సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. గతంలో ఆరోగ్యరత్న, వైద్యరత్న అవార్డులను పొందిన ప్రముఖ నాడివైద్యులు చీర్ల రాధాకృష్ణ కు సేవారత్న అవార్డు పొందడంతో తూర్పుగోదావరి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు భారతీయ పురాతన వైద్య సేవలను పొంది ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు.

# న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి

- 41-ఏ చట్టాన్ని ఉపసంహరించాలి
- న్యాయవాదులకు 50 లక్షల ఉచిత ఆరోగ్యబీమా కల్పించాలి
- సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ధర్నా
- సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ఇటీవల న్యాయవాదులపై రాష్ట్రవ్యాప్తంగా దాడులు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ తూర్పు గోదావరి జిల్లా న్యాయవాదుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కోర్టు, సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. తొలుత కోర్టు ప్రాంగణం వద్ద ఆందోళన చేపట్టిన న్యాయవాదులు ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధి పి.వి.విఎస్.బి. రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేలకు పైబడి న్యాయవాదులు వృత్తిని కొనసాగిస్తున్నారని, ఇటీవల పోలీసులు, నేరస్తులు న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఇదివరకు ఇచ్చిన 41ఏ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల లోపు శిక్షలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఇచ్చిన అధికారాలను ఉపసంహరించాలని, న్యాయస్థానంలోనే బెయిల్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్యబీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్ ను ఐదువేల నుండి 10000కు పెంచాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయపరిజ్ఞానం కోసం లైబ్రరీ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దూడల త్రినాధరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు,సాదిక్ హుస్సేన్ ,ఎస్ ప్రవీణ్ కుమార్, బడుగు రాజు, కొండేటి వరలక్ష్మి, రూపా రాజేశ్వరి, బీరా అరుణ్ కుమార్, నంద జంగా రాజశేఖర్,బి వీరరాజు, దంగేటి మౌనిక,డి రాజా రత్నం, ఓట్లా శ్రీనివాస్, సందశి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.లయం వరకు చేరుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ ప్రతినిధి పి.వి.విఎస్.బి. రాజు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేలకు పైబడి న్యాయవాదులు వృత్తిని కొనసాగిస్తున్నారని, ఇటీవల పోలీసులు, నేరస్తులు న్యాయవాదుల పై దురుసుగా ప్రవర్తించి దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తూ చట్టం చేయాలని కోరారు. ఇదివరకు ఇచ్చిన 41ఏ చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల లోపు శిక్షలకు సంబంధించి సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఇచ్చిన అధికారాలను ఉపసంహరించాలని, న్యాయస్థానంలోనే బెయిల్ పొందే అవకాశం కల్పించాలని కోరారు. న్యాయవాదులకు వారి కుటుంబ సభ్యులకు 50 లక్షల రూపాయల ఉచిత ఆరోగ్యబీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్ ను ఐదువేల నుండి 10000 కు పెంచాలని కోరారు. జూనియర్ న్యాయవాదులకు న్యాయపరిజ్ఞానం కోసం లైబ్రరీ నిమిత్తం నిధులు మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దూడల త్రినాధరావు, ధర్నాలకోట వెంకటేశ్వరరావు, సాదిక్ హుస్సేన్ ,ఎస్ ప్రవీణ్ కుమార్, బడుగు రాజు, కొండేటి వరలక్ష్మి, రూపా రాజేశ్వరి, బీరా అరుణ్ కుమార్, నంద జంగా రాజశేఖర్,బి వీరరాజు, దంగేటి మౌనిక,డి రాజా రత్నం, ఓట్లా శ్రీనివాస్, సందశి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు

**పంచలింగాలకు విశేష పూజలు- ఆలయానికి పోటెత్తిన పర్యాటకులు- 1500 మందికి చీరలు పంపిణీ**





ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.

ప్రజాభూమి, లేపాక్షి: శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో కార్తీకమాసం చివరి సోమవారం రోజున ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. దుర్గా దేవి, వీరభద్ర స్వామి, పాపనాశేశ్వర స్వామి, రఘునాథ స్వాముల తో పాటు పంచలింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ లు స్వామివార్లకు ఉదయం అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివార్లను తీర్చిదిద్దారు. దుర్గాదేవికి కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి, వీరభద్ర స్వాములను దర్శించుకున్నారు. అనంతరం ఏడు పడగల నాగేంద్రుని పడగ నీడన ఉన్న శివలింగానికి కార్తీక మాసం సోమవారాన్ని పురస్కరించుకొని ఆగమికులు సునీల్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా జలాభిషేకం, క్షీరాభిషేకం, పంచామృతాభిషేకము, విభూది అభిషేకము తదితర అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు శివలింగానికి ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం శివలింగాన్ని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. కార్తీక మాసంలో చివరి సోమవారం కావడంతో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి భక్తులు, పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనంతరం అమ్మవారి శేష వస్త్రాలను చైర్మన్ ఆధ్వర్యంలో 1500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, కౌన్సిలర్లు అంజలి రమేష్ రెడ్డి, దుర్గా నవీన్, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఆకుల ఉమేష్ , రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్,బిజెపి కన్వీనర్ నరసింహమూర్తి,నాయకులు రమేష్ రెడ్డి, బేవిన హళ్లి ఆనంద్, వెంకటలక్ష్మి, పార్థసారథి, ఆదిమూర్తి, దుర్గా నాని, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి లతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామంలో ప్రమీల విషాద మరణంపై హరీష్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి.. బిజెపి నేత హరీష్

### అధికారంలో లేకపోయినా వైసీపీ గుండాల ఆగడాలు ఆగడం లేదు : హరీష్ బాబు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం ఉప్పరపల్లి గ్రామంలో బీజేపీ నాయకుడు ముత్యాలు భార్య కె. ప్రమీల సోమవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని కలిగించింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం ఆదివారం రోజున అదే గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకుడు సుంకన్న, బత్తలపల్లి ప్రాంతానికి చెందిన వసూరప్ప, ప్రమీల పై దాడి చేసినట్టు ఆరోపించారు. ఈ దాడి కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన ప్రమీల ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు వేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఉప్పరపల్లి గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామానికి చేరుకున్న హరీష్ బాబు, ప్రమీల గారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి బాధను అర్థం చేసుకున్నారు. తదుపరి, హరీష్ బాబు పోలీస్ అధికారులతో సమావేశమై ఈ ఘటనపై నిష్పక్షపాత దర్యాప్తు, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. బాధ్యులకు ఎలాంటి రాజకీయ అండా, ఒత్తిడి లేకుండా ఈ కేసును అత్యంత ప్రాధాన్యంతో విచారించాలని కోరారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. అధికారంలో లేకపోయినా వైసీపీ గుండాల ఆగడాలు ఆగడం లేదు. పవర్ పోయినా పాత గూండాగిరి మాత్రం మిగిలే ఉంది. మహిళపై దాడి చేసి ప్రాణాలు తీసే పరిస్థితి వరకు నెట్టడం దారుణం. ప్రమీల మరణానికి బాధ్యులందరినీ చట్టం ముందు నిలబెట్టే తీరుతాం" అని తీవ్రంగా పేర్కొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించాలని బిజెపి నేతల వినతి



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు (గుత్తి):

గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని స్థానిక భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియాకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పలు కాలనీల్లో ప్రజలు తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు.వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని వారు మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుత్తి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప, జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు టీ తిమ్మారెడ్డి, మహిళా నాయకురాలు హేమలత, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్. నారాయణ, సీనియర్ నాయకుడు సంజీవ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు నూర్ హసన్, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గ్రస్తుల మలి విడత సర్వే ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి, గుంతకల్లు:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుష్టు వ్యాధి నిర్మూలించాలనే లక్ష్యంతో ఏడాదికి రెండుసార్లు ఇంటింటి సర్వే చేపడుతున్నాయి. గత జనవరి నెలలో మొదటి సర్వే పూర్తి చేయగా రెండో సర్వేను సోమవారం నుండి 30 తేదీ వరకు నిర్వహించనున్నారు. వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. గ్రామాల్లో పర్యటించి వివరాలు సేకరించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. వీరంతా సోమవారం నుంచి ప్రతి ఇంటిని సర్వే చేయడంతో పాటు వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించనున్నారు.

**గుర్తింపు.. ఆపై చికిత్స:** గుంతకల్లు మండలంలో నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మొత్తం 14 సచివాలయాలు, 25 గ్రామపంచాయతీలు, 39 గ్రామాలు ఉన్నాయి. వైద్య సిబ్బందితోపాటు సచివాలయ సిబ్బంది కూడా ఈ సర్వేలో పాల్గొంటున్నారు. సర్వే బృంద సభ్యులు ఇంటింటికీ వెళ్లి ఎవరికైనా చర్మవ్యాధులు ఉన్నా యా అని తెలుసుకొని రోజుకు 25 గృహాలను పరిశీలిస్తారు. స్పర్శ లేని, దురద లేని మచ్చలు, చర్మంపై ఎర్రని, రాగి రంగు మచ్చలు తదితర లక్షణాలను గమనించి అనుమానిత కేసులను గుర్తిస్తారు. కుష్టు వ్యాధి ఉన్నవారికి మల్టీ డ్రగ్ థెరపీ చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసే అవకాశం ఉంది. చర్మంపై 1 నుంచి 5 మచ్చలు ఉన్నవారికి 6 నెలలపాటు, 5 కంటే ఎక్కువ మచ్చలున్న వారికి ఏడాది పాటు ఉచితంగా మందులు అందజేస్తారు.

**ప్రజలు సహకరించాలి:** కుష్టును ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స చేయించుకుంటే నయమవుతుంది. గ్రామాల్లో ప్రజలు సర్వేకు వచ్చిన వైద్య సిబ్బందికి చర్మవ్యాధులపై అడిగిన సమాచారం అందించి సహకరించాలని నాగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నవీన్ బాబు కోరారు.

## ధర్మవరంలో త్వరలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ప్రతిష్టిస్తాం.. బలిజ సంక్షేమ సంఘం

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని లోనికోట వీధిలో శ్రీకృష్ణ దేవరాయల విగ్రహాన్ని త్వరలో ప్రతిష్టించనున్నామని బలిజ సంక్షేమ సంఘం, బలిజ మహిళా మండలి, బలిజ యూత్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు లోని కోటలో "జయహో శ్రీకృష్ణదేవరాయ" కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం బలిజ సంగం నాయకులు తొండ మాల బాబు మాట్లాడుతూ .. శ్రీకృష్ణదేవరాయలు ధర్మవరం పట్టణంలో కోట నిర్మించడం జరిగిందని, కాలక్రమమైన ఆ వీధికి లోనికోటగా నామకరణం చేయడం జరిగిందన్నారు. ఆ మహానుభావుని చిరకాలం గుర్తుండిపోయేలా లోనికోట వీధిలోనే వారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. అంతేకాకుండా శ్రీ సత్య సాయి జిల్లాలో గల అన్ని మండలాలలో రాయలవారు పాలించిన వాటిలో కోటలు శిథిలావస్థకు చేరుకున్నాయని వాటిని పురావస్తు శాఖ అధికారులు గుర్తించి, ప్రభుత్వ అనుమతితో మరమ్మత్తులు చేయించి, పర్యాటక కేంద్రంగా మార్చాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేల్దారి చేన్న రాయుడు, అల్లం మూర్తి ,తోట ప్రసాద్, పెరిమాలి రమాదేవి, ముక్తం కాశి, గోపి రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సత్యసాయి జయంతోత్సవం

**-సత్యగీత పుస్తకావిష్కరణ - బాబా సేవలు అమోఘం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

స్థానిక హిందూపురంలోని సప్తగిరి కళాశాలలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన సత్యసాయి జయంతోత్సవ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈశ్వర్ రెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ మణిప్రియ హాజరై సత్యగీత కవితా సంకలనాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజాభివృద్ధి కోసం బాబా సేవలు అమోఘమని కొనియాడారు. సాహిత్యం తో సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చేలా లేపాక్షి ఫౌండేషన్ కృషి చేస్తోందని తెలిపారు. సంకల్ప బలమే విజయానికి నాంది అంటూ మణిప్రియ పేర్కొన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సుధాకర్ మాట్లాడుతూ, యువతలో దాగివున్న నైపుణ్యాన్ని, సామాజిక సేవా దృక్పథాన్ని పెంపొందించడానికి లేపాక్షి ఫౌండేషన్ ముందుంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో లేపాక్షి ఫౌండేషన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ కమిటీ సభ్యులు గురు కాశీ విశ్వనాథ్, గంగాధర్, సప్తగిరి కళాశాల ఏఓ గంగిరెడ్డి, ఎంబిఏ ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, కర్ణాటక కవులు అమర్నాథ్, రాధామణి, రాజ్యలక్ష్మి, బీజ శ్రావణి, అతని ప్రసూన తదితర కవులు కవయిత్రులు పెద్దలు పాల్గొన్నారు.




## పాముకాటుకు గురైన బిజెపి నాయకుడిని పరామర్శించిన బీజేపీ నేత హరీష్ బాబు



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం మండల పరిధిలోని మల్కాపురం గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు దేవి రెడ్డి శంకర్ రెడ్డి పాముకాటుకు గురైన ఘటన పట్ల మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు. బత్తలపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవి రెడ్డి శంకర్ రెడ్డిని బీజేపీ నేత హరీష్ బాబు పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిపై అక్కడి రైతులకు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ పార్టీ తరపున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. బిజెపి పార్టీ కు చెందిన కార్యకర్తలుకు అండగా ఎప్పుడూ ఉంటామని తెలిపారు. ఏ కష్టం వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బిజెపి కార్యకర్త ఉత్తన్న కన్నుమూతపై సంతాపం తెలిపిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ధర్మవరం పట్టణంలోని శారద నగర్ కు చెందిన బిజెపి కార్యకర్త తాత ఉత్తన్న అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి కార్యాలయం ఇన్చార్జ్ హరీష్ బాబు ఉత్తన్న నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కష్ట సమయంలో తాము బిజెపి కుటుంబం వారి పక్కన నిలుస్తామని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అంత్యక్రియల సందర్భంగా బిజెపి నాయకులు సోమ్లా నాయక్ ఉత్తన్న కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## అయ్యప్ప మాలధారులందరికీ అన్నదానం

**-ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులందరికీ మధ్యాహ్నం వేళ భోజన సౌకర్యం కల్పించినట్లు మున్సిపల్ చైర్మన్, అయ్యప్ప స్వామి అన్నదాన కమిటీ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం దేవాలయంలో అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు దేవాలయంలో అయ్యప్ప స్వామి మూల విరాట్ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మంగళ హారతి అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం చేశారు. సందర్భంగా డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ, పట్టణంలోని బెంగళూరు రోడ్డులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించి ఇప్పటికీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని, ఈ 15 సంవత్సరాల నుండి ఈ సంవత్సరం వరకు మాజీ ఎంఎల్ఏ అబ్దుల్ ఘని మొదటి రోజు అన్నదానం చేస్తూనే ఉన్నారని తెలిపారు. పట్టణంలో మాలధారణ వేసిన అయ్యప్ప స్వాములందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని తెలియజేశారు. అయ్యప్ప మాలధారుల అన్నదానం కోసం ఎంతోమంది దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ వైసీ చంద్రశేఖర్, గురు స్వామి రవి ఠాగూర్, సభ్యులు కొండయ్య, సంజీవ, నరసింహ, హనుమంతు, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, చంద్రమోహన్ యాదవ్, వెంకటేశులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు పరిమళ, శ్రీదేవి, చెన్నమ్మ, లక్ష్మీదేవి, మణి, భక్తాదులు పాల్గొన్నారు.

## కష్టపడే వారందరికీ పార్టీలో గుర్తింపు

**-కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి**
**-సమావేశంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ**




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఇస్తామని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో బాలకృష్ణ నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ ఇన్ చార్జీలు, బూత్ కమిటీ కన్వీనర్ల లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్, బూత్ ల వారీగా వార్డులు, గ్రామాల వారీగా పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలు ఇతర అంశాలపై ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గత వైసీపీ ప్రభుత్వంలో వైసిపి నాయకుల నుండి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశామని, అయితే ప్రస్తుతం టిడిపి అధికారంలో ఉన్నప్పటికీ ఆనాడు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన నాయకులకు ప్రస్తుతం కొన్ని గ్రామాలలో ఆదరణ కరువైందని ఎమ్మెల్యేతో వాపోయారు. ప్రతి ఒక్కరి సమస్యలను ఆలకించిన బాలకృష్ణ మాట్లాడుతూ, క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్లి గ్రామ స్థాయి నుంచి, పట్టణంలో వార్డు స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాది అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారి అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి పెట్టుకొని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగరవేయాలని సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో గతంలో ఎప్పుడూ లేనివిధంగా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడిన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ యాదవ్, లేపాక్షి కన్వీనర్ జయప్ప, చిలమత్తూరు రంగారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్, శేఖర్, కౌన్సిలర్ రాఘవేంద్ర కుమార్, బేకరీ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ చాలా బలంగా పని చేస్తుంది

- ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత ఉంటుంది.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు
- విజయవాడలో జరిగిన ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన దగ్గుపాటి



ప్రజాభూమి, ప్రత్యేక ప్రతినిధి, అనంతపురము

రాష్ట్రంలో ఎస్టీ కులాల వారి హక్కులు, అభ్యున్నతి కోసం ఎస్టీ కమిషన్ బలంగా పని చేస్తుందని అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మల కళా క్షేత్రంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్, ఇతర సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎస్టి కమిషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన సొల్ల బొజ్జి రెడ్డి, సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వెంకటప్ప, ఇతర కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా జిల్లాకు చెందిన వెంకటప్పకు ఎస్టీ కమిషన్ సభ్యుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. నూతన కమిటీ సభ్యులు ఎస్టీలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్నింటినీ అందించేందుకు కృషి చేస్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్టీలకు అన్ని అంశాల్లో ప్రధాన్యత ఇస్తుందన్నారు. ఎస్టీల్లో వెనుకబడిన వారి కోసం ప్రత్యేకంగా కొన్ని కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎస్టీలకు తన వంతుగా సహకారం అందిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, అనంతపురం అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, టిఎన్టియుసి రాష్ట్ర అర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా కార్యాలయంలో వైయస్సార్ విగ్రహం ఏర్పాటు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని వైకాపా కార్యాలయంలో ఇటీవల జరిగిన దాడిలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ధ్వంసం కావడంతో పాటు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ధ్వంసమయింది. ఈ నేపథ్యంలో సోమవారం లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్, మనోజ్ జూలియట్ వైయస్సార్ పార్టీ కార్యాలయంలో నూతన డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యాలయం పై దాడి చేయడం హేమమైన చర్య అన్నారు. హిందూపురం చరిత్రలో ఎప్పుడూ ఏ పార్టీ వారు కూడా పార్టీ కార్యాలయాలపై దాడులు జరగలేదని, ఇలాంటి సంఘటనలపై ప్రజా సంఘాలు, మేధావులు స్పందించాలని కోరారు. పోలీసు ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకొని హిందూపురంలో ప్రశాంతతను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి అంజన్ రెడ్డి, బాబూజీ నగర్ శ్రీరాములు, చైతన్య గంగిరెడ్డి, మోతుకపల్లి లక్ష్మీనారాయణ, వైయస్ఆర్సీపీ విద్యార్థి నాయకుడు బెన్నీ, మధు, శ్యాంబాబు, అనూక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుంది

- కూటమి నాయకులు మాటలు చెప్పేది కాదు రైతులకు డబ్బులు కట్టి చూపించాలి
- హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం
- ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా లక్ష్యం : ప్రజాదర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వంలో పని చేసే ఉద్యోగస్తులు రైతులను నిట్టనిలువునా ముంచేస్తు న్నారని, రైతులు కట్టిన డబ్బులతో ఉద్యోగులు పరారు కావడం ఏమిటని, కూటమి నాయకులు మాటలు చెప్పడం కాదని రైతులకు డబ్బులు చెల్లించి మాట్లాడాలని, నిరుద్యోగ భృతి కోసం నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాస ప్రాంగణంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రిపురం మండలం అంకాలమ్మ గూడూరు రైతులకు అన్యాయం జరిగితే కూటమి నాయ కులు ఎక్కడ వెళ్లారన్నారు. డబ్బులు ఇస్తామని చెప్పి ఇంతవరకు వారికి డబ్బులు చెల్లించకపోవ దం ఏమిటి అన్నారు. రాష్ట్రంలో అన్నదాతల ఆర్త నాదాలు ఎక్కువయ్యాయని, కూటమి ప్రభుత్వం రైతన్నను పట్టించుకోవడంలేదని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా ప్రభుత్వం కల్పించ లేదని ఆయన అన్నారు. ఎర్రగడ్డలు,చీని, టమోటా రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదని గగ్గోలు పెడుతున్న ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంలో విఫలమైంద న్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 18నెలలు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నా రు. అంతకు ముందుగా పులివెందుల నియోజక వర్గం ప్రజలు, ఇతర ప్రాంతాల ప్రజలు ఆయనను కలిసి వినతి పత్రాలను అందజేశారు. మరికొంత మంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించా రు. ఆయన వారిసమస్యలను సావాదానంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తా అన్నారు. మరికొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింప జేశారు.

# కనీస పెన్షన్ 9,000 రూపాయలకు పెంచాలి

- పెన్షనర్లలకు మెరుగైన వైద్య సౌకర్యాలు కలిగించాలి
- 1,000రూపాయల పెన్షన్‌తో జీవనం ఎలా కొనసాగించాలి
- పులివెందుల ఆర్ డి ఓ చెన్నయ్యకు వినతి పత్రం అందజేసిన పెన్షనర్లు



ప్రజాభూమి, పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయం దగ్గర 9000 పింఛన్ ఇవ్వాలని, పెన్షనర్లలకు వైద్య సౌకర్యం కల్పించాలని, 1000 రూపాయల పెన్షన్ తో జీవనం కొనసాగించడం ఇబ్బందిగా ఉంది అని పులివెందుల ఆర్డీఓ చెన్నయ్య కు ఏపీ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యం లో ఆయా సంఘం నాయకులు,ఎన్జీవో లోని రిటైర్డ్ పింఛన్స్ నాయకులు, సిఐటియు నాయకులు, నిరసన తెలిపి,ఆర్డీవోకు వినతి పత్రం ఇవ్వడం జరిగినదిఅనంతరం వారు మాట్లాడుతు పెన్షనర్స్ కి 9000,డి ఎ ఇవ్వాలని ఈఎస్ఐ పద్ధతి ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలని రైల్వే లో సీనియర్ సిటిజన్స్ కి రాయితీని పునరుద్ధరించాలని వారు కోరారు. అనేక ఉద్యమాలు చేసిన ప్పటికీ కేంద్ర ప్రభుత్వం హయ్యర్ ఆప్షన్ సౌకర్యం కల్పించలేదని 1000 పెన్షన్తో ఎలా జీవించాలని కాబట్టి కనీస పెన్షన్ ప్రభుత్వ లెక్కల ప్రకారం ఒక మనిషి కుటుంబానికి 9000తో జీవించవచ్చుఅని లేఖలో పొందుపరిచారు. అనేక కర్మాగారాల్లో పని చేసే కార్మికులకు వెయ్యి రూపాయలతో జీవనం చాలా దుర్భరంగా ఉందని సత్వరమే చర్యలు తీసుకొని 9000 పెన్షన్ వచ్చేలా చూడాలని కోరారు. పింఛన్ కొరకు ఈ నెల 9,10 తేదీలలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపడ తామని లేక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగుల పులివెందుల అధ్య క్షుడు పాపిరెడ్డి,పులివెందుల సిఐటియు నాయకుడు గపూర్,ఏపీఎన్జీవో పెన్షనర్ కొండారెడ్డి,ఎలక్ట్రిక ల్ పెన్షనర్ సుబ్రమణ్యం, పులివెందుల చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి సుమారు 55 మంది రిటైర్డ్ పెన్షనర్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లె ముంపు బాధితుల రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి ఏపీ రైతు సంఘం డిమాండ్ ఏపీ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వరదలకు చెర్లోపల్లి రైతాంగము ముంపునకు గురై న 12 వందల ఎకరాలు నష్టపరిహారాలు చెల్లించాలని 1200 వందల ఎకరాలకు శ్వాశ్వత విత పరిహారము కల్పించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పోరుమామిళ్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట తిరువెంగళాపురం, కొత్తూరు, కొండుదుగారిపల్లె, టేకూరు, తిమ్మారెడ్డిపల్లె, తోకలపల్లె, కవలకుంట్ల, దుగ్గాయిపల్లె, టేకురుపేట, సూరిసిద్దిపల్లె గ్రామాల నుంచి రైతులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట పంట నష్టాలు కల్పించాలి శాశ్వత పరిష్కారం కల్పించాలి అంటూ ధర్నా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పోరుమామిళ్ల చెరువు కింద చెర్లోపల్లె పంచాయతీ కింద 16 గ్రామాలు ఉన్నాయి ఈ 16 గ్రామాలకు సంబంధించి నటువంటి భూములన్ని ఎక్కువ ఈ వరదల కారణంగా మునిగిపోతా ఉన్నాయి చేతికి వచ్చే పంట కూడా వరదల కారణంగా మునిగిపోయి రైతు నష్టాలా బారిన పడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు వరదల కారణంగా కృష్ణా జలాలు రావడంతో చెర్లోపల్లి చెరువు కింద ఉన్నటువంటి 12వందల ఎకరాల రిజిస్టర్ భూములు మునిగిపోతున్నాయని ఈ 1200 ఎకరాల భూములు రైతులు దాబుదాపు 500 నుంచి 600 మంది ఉన్నారని వీరందరూ ఏటా నష్టపోవడం జరుగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ పోరుమామిళ్ల రైతు సంఘం మండల కార్యదర్శి యన్ భైరవప్రసాదు రైతులు రాజారెడ్డి, నాగిరెడ్డి, సుబ్బిరెడ్డి వెంకటరెడ్డి ఆదినారాయణ రెడ్డి బాలిరెడ్డి గోపాల్ రెడ్డి జయరామిరెడ్డి,రవికుమార్, రామసుబ్బారెడ్డి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాబేగం పుల్లయ్య కొండమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

## రోడ్డు ప్రమాదం - ముగ్గురు చిన్నారుల భవిష్యత్తుపై చీకటి మేఘాలు

ప్రజాభూమి, ఒంటిమిట్ట:



మండలంలోని మంటపంపల్లి సమీపంలో అక్టోబర్ 31న జరిగిన రోడ్డు ప్రమాదం మంగంపేటకు చెందిన ఉదయ్ శంకర్ నాయక్ (34) కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. బైక్‌పై వస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఆయన పెల్విస్ మల్టీ ఫ్యాక్చర్ అవడంతో పాటు మూత్రాశయానికి తీవ్రమైన గాయాలు కావడంతో మంచానికే పరిమితమయ్యాడు. ఆయన పరిస్థితి రోజురోజుకూ ఆందోళనకరంగా మారుతోంది. ఒక హాస్పిటల్ నుంచి మరోదానికి కానీ ప్రయోజనం లేకుండా ప్రమాదం తర్వాత 108 ద్వారా కడప రిమ్స్‌కు తరలించిన కుటుంబం, అక్కడి వైద్యుల సూచనల మేరకు కర్నూల్, అనంతరం తిరుపతి ప్రైవేట్ హాస్పిటల్స్, స్విమ్స్‌కు వెళ్లింది. అయితే లక్షల్లో ఖర్చు అవసరమని, శస్త్రచికిత్సలకు అధునాతన పరికరాలు కావాలని వైద్యులు



చెప్పడంతో ఆర్థికంగా బలహీనమైన కుటుంబం ఇబ్బందుల్లో పడింది. రుయా వైద్యులు కూడా "ఎముకలో ఇన్‌ఫెక్షన్ మొదలైంది. అత్యవసర శస్త్రచికిత్స అవసరం" అని తెలియజేశారు. "నాన్న ఎప్పుడు లేస్తారు?" చిన్నారుల వేదన ఉదయ్ శంకర్‌కు ముగ్గురు చిన్నారులుఅంబిక (7), సాయినాయక్ (6), వేదశ్రీ (4). మంచం పట్టిన తండ్రిని చూస్తూ అడిగే వారి అమాయక ప్రశ్నలు కుటుంబ సభ్యుల హృదయాన్ని ముక్కలుగా చేస్తున్నాయి. భార్య ఉషకు ఆదాయం లేకపోవడం వల్ల కుటుంబం పూర్తిగా దిక్కుతోచని స్థితిలో ఉంది. ప్రాణరక్షణకు అత్యవసర చికిత్స అవసరం బ్లాడర్ శస్త్రచికిత్స, పెల్విస్ రిపేర్, దీర్ఘకాలిక ఐసీయూ చికిత్స తప్ప ఉదయ్ శంకర్ ప్రాణాన్ని కాపాడే మార్గం లేదని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సహృదయ దాతలు ముందుకు వస్తే కుటుంబం తిరిగి నిలబడే అవకాశం ఉంది. ప్రభుత్వం - దాతలు స్పందించాలని విజ్ఞప్తి సమయానుకూల వైద్య సహాయం అందితే మూడు చిన్నారుల భవిష్యత్తు చీకటిలో కలిసిపోకుండా కాపాడవచ్చు. సాయం చేయదలచిన వారు 8919518868 నంబర్ ద్వారా కుటుంబ సభ్యులను సంప్రదించవచ్చు. "ప్రార్థించే పెదవుల కంటేసాయం చేసే చేయి గొప్పది" అనే సందేశాన్ని గుర్తుంచుకునే సమయం ఇది.

# కార్తీక సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల పట్టణం బలిజకోట వీధిలో దాదాపు 8వ శతాబ్దముకు చెందిన పడమర ముఖం కలిగిన శివాలయంలో కార్తిక చివరి సోమవారం నాడు పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు వెంకటయ్య, చెన్ను రమణ, అయ్యప్ప స్వామి భక్తాదులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజ్ఞాన సంస్కృతికి నిలయం గ్రంథాలయం.. రవిశంకర్ రాజు

## గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న పాత్రికేయులు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



రాజంపేట: విజ్ఞాన సంస్కృతికి నిలయం గ్రంథాలయాలు అని గ్రంథాలయ అధికారి రవిశంకర్ రాజు అన్నారు. 58 వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి గ్రంథాలయాన్ని రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న పాత్రికేయులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్నెట్, సోషల్ మీడియా వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ గ్రంథాలయాల ప్రాముఖ్యత ఏమాత్రం తగ్గలేదన్నారు. పుస్తకాలు ఇస్తున్న లోతైన జ్ఞానం, విశ్లేషణా శక్తి, ఆలోచనా సంపత్తి అమూల్య మన్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 14 నుండి వారం రోజులు పాటు జరిగే గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తు న్నామన్నారు. ప్రధానంగా పుస్తక ప్రదర్శన, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను ప్రధానం చెయ్యడం జరుగుతుందన్నారు. జ్ఞానం మనిషిని సంపూర్ణుడిగా మార్చే శక్తి.. ఆజ్ఞానానికి నిలయమే గ్రంథాలయం అన్నారు. ఈ వారోత్సవాల ద్వారా మరింత సమాచారం ప్రజల్లోకి చేరుతుందన్నారు. గ్రంథాలయాలు విద్య, జ్ఞానం, ప్రజల్లో చైతన్యం పెంచడంలో కీలక పాత్ర పోషించాయి అన్నారు. అనంతరం రాజంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బచ్చోటి భాస్కర్ మాట్లాడుతూ పుస్తకాలు మనలో ఉన్న అనేక సందేహాలను తీర్చడమే కాక మనలో ఆలోచనా శక్తిని పెంపొంది స్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అలీ షేర్, రాయలు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘ కమ్యూనిటీ హాల్ కు కోటి రూపాయలు ఎంపీ నిధులుమంజూరు

**-ఎంపీ ని సన్మానించిన బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న బలిజ సంఘం కమ్యూనిటీ హాల్ కు ఎంపీ నిధుల నుండి కోటి రూపాయలు నిధులు మంజూరు కావడంతో సోమవారం బలిజసంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్,యార్వ వెంకటసుబ్బయ్య, ఆంజనేయు లు,శేఖర్ లు ఎంపీ నివాసంలో ఆయనను కలిసి దుశ్శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ కమ్యూనిటీ హాల్ సంబంధించి ఎంపీ నిధుల కింద కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించడం చాలా సంతోషం గా ఉందన్నారు. బలిజ సంఘం కమ్యూనిటీ హాల్ తొందరగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నిధులు మంజూరు చేయించినందుకు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి బలిజ సంఘీయుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం తదితరులు పాల్గొన్నారు.

# సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో వైభవంగా అయ్యప్ప స్వామి అంబులం, పడి పూజ

## శరణం అయ్యప్ప అంటూ వేడుకున్న భక్తులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పట్టణంలోని మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న తాలూకా రైతు విభాగపు అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సారెడ్డి లక్ష్మీనారాయణమ్మల నివాసం లో సోమవారం అయ్యప్ప స్వామి అంబులం పూజను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అరటి మొద్దులతో మండపాలను ఏర్పాటు చేసి పలు రకాల పుష్పాలతో అలంకరించిన మండపాల లో అయ్యప్ప స్వామి,గణపతి, కుమారస్వామి విగ్రహాలకు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరిం చారు. ఈ సందర్భంగా గురుస్వాములు అంబకపల్లె మహా పాదయాత్ర గురుస్వామి శ్రీనివాసరెడ్డి, అయ్యప్ప స్వామి ఆలయ అర్చకులు సాయి స్వాములు ముందుగా గణపతి, కుమారస్వామిల కు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి విగ్రహానికి పంచామృ త అభిషేకం, కుంకుమ, చందన, పసుపు, భస్మాభి షేకాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి అయ్యప్ప మాల ధరించిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామిని వేడుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వామి 18 మెట్లను ప్రత్యేకంగా అలంకరించి పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలకించిన భక్తి గీతాలతో ప్రాంగణమంతా మార్మోగింది. ఈ సందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక నాలుగవ సోమవారం పురస్కరించుకుని తన నివాసంలో అంబులం పూజకు వైభవంగా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు అలాగే కార్తీక మాసం రోజు అయ్యప్ప స్వామి భక్తులకు భిక్ష ఏర్పాటు చేయడం తనకు దేవుని ఇచ్చిన వరంలా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనం తరం అయ్యప్ప స్వామి భక్తులకు భిక్షను ఏర్పాటు చేశారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్స్ వింగ్ సెక్రటరీగా డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర డాక్టర్స్ వింగ్ సెక్రటరీగా డాక్టర్ ఎస్. కళ్యాణ్ చక్రవర్తి నియమితులైన సందర్భంగా, సోమవారం పోరుమామిళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా బద్వేలు నియోజకవర్గం యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం



ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అలాగే రైతు విభాగం పోరుమామిళ్ల మండలం ఉపాధ్యక్షుడిగా సూర్య ప్రసాద్ నియమితులవడంతో, వారు కూడా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని, కల్లూరి రమణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు సీయం భాష, వైస్ ఎంపీపీ రాజశేఖర్, రాష్ట్ర జిల్లా మండల అనుబంధ విభాగాల నాయకులు రాళ్లపల్లి నరసింహులు, గాజులపల్లె రవిచంద్ర రెడ్డి, తులసి సురేష్, చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, పెసల గణేష్, ఎంపీటీసీలు ఇషాక్, వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం, శివయ్య, వెంకటసుబ్బయ్య, గంగయ్య, సీతారాం రెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, కల్లూరి రామిరెడ్డి, ఓబుల్ రెడ్డి,పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, నారాయణ, హుస్సేన్, హరిచంద్ర రెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట సీఐగా నరసింహారాజు బాధ్యతల స్వీకారం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నరసింహారాజు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఇదే స్థానంలో విధులు నిర్వహించిన సీఐ బాబు, అన్నమయ్య జిల్లాలోని (యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్) విభాగానికి బదిలీ కావడంతో స్థాన చలనం జరిగింది. చిత్తూరు జిల్లా విఆర్ విభాగం నుంచి నరసింహారాజు ఒంటిమిట్టకు బదిలీ అయ్యి, నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు సీఐ బాధ్యతలు చేపట్టిన అనంతరం నరసింహారాజు మాట్లాడుతూ "ఒంటిమిట్ట మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభువుల పాలన ప్రతిఫలించేలా పోలీసు వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాము. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపడం మాత్రమే కాకుండా, చట్టానికి విరుద్ధంగా ప్రవర్తించే వారిని కఠినంగా ఎదుర్కొంటాము. ప్రజల సహకారంతో నేరాలు, కలతలు లేని వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తాము" అని స్పష్టం చేశారు మండలంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలు, గుట్కా-గంజాయి రవాణా, అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయాలని, ప్రజా-పోలీసుల మధ్య అవగాహన, అనుబంధం పెంపొందించుకోవడం తమ మొదటి కర్తవ్యమని నరసింహారాజు పేర్కొన్నారు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రముఖ టిడిపి నాయకులు ఎస్వీ రమణ, బొబ్బిలి రాయుడు, సాలా బాదు బుజ్జి ,పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులు నరసింహారాజును అభినందించారు.

## సిఐ సతీష్ మృతి ప్రమాదం కాదు..ముమ్మాటికీ హత్య

**ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు.సుమన్ ప్రజాపతి**



ప్రజాభూమి ప్రతినిధి - కోట

అనంతపురం జిల్లా పత్తికొండకు చెందిన కుమ్మర కులస్థుడు పోలీసుశాఖలో సిఐగా పని చేస్తున్న సతీష్ అతి కిరాతకంగా రాడ్డుతో తల పై కొట్టి పక్కటెముకలు విరిగేలా కొట్టి చంపి రైలు పట్టాల పక్కన పడేసి రైలు ప్రమాదంలా సృష్టించిన ఘటన పై కుటుంబ సభ్యులకు మరియు రాష్ట్రంలో ఉన్న 16 లక్షలకు పైగా ఉన్న కుమ్మర్లకు పలు అనుమానాలు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు.సుమన్ ప్రజాపతి అన్నారు. మృతుడు సతీష్ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో తిరుమల, తిరుపతి దేవస్థానం నందు విధులు నిర్వహించేటప్పుడు అక్కడ పరకామణిలో జరుగుతున్న అవినీతి పై నాటి రాజకీయ నాయకుల పై పిర్యాదు చేయటంతో సతీష్ పైన కక్ష్య పెట్టుకొన్న రాజకీయ నాయకులు, ఇప్పుడు ఆ కేసు ముగింపు దశలో ఉండగా ప్రధాన సాక్షి ఐన సతీష్ రైలు పట్టాలపై అనుమానాస్పదంగా శవమై పడి ఉండటం పలు అనుమానాలకు తావు ఇస్తుందని సుమన్ ప్రజాపతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా 19వ తేది, బుధవారం ఉదయం 10 గంటలకు, విజయవాడలోని డి.జి.పి కార్యాలయంలో డి.జి.పిని కలిసి మన కులభందువు, మృతుడు సతీష్ అనుమానాస్పద మృతి పై సమగ్ర విచారణ చేపట్టి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని నిందితులను వెంటనే అరెస్టు చేసి న్యాయాన్ని కాపాడాలని వినతిపత్రం అందచేయాలని ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువసేన రాష్ట్ర కార్యవర్గం నిర్ణయం తీసుకోవటం జరిగిందని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి రాష్ట్రము నలుమూలల నుండి కుమ్మర కులాభిమానులు పెద్ద ఎత్తున విజయవాడ డీజీపీ కార్యాలయం దగ్గరకు బుధవారం ఉదయం 10 గంటలకు చేరుకోవాలని అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి డీజీపీని కలిసి వినతిపత్రం అందచేస్తామని రాష్ట్ర కుమ్మర్లకు పిలుపు నిచ్చారు...

## పూరిల్లు దగ్ధమైన బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన వైస్ చైర్మన్ షేక్ రఫీ



ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణం లోని లోతువాని గుంటలో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి లోతువానిగుంట లోని బాదితురాలు నివాసానికి చేరుకుని దగ్ధమైన పూరిల్లును పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు. గ్యాస్‌సిలిండర్ పేలడంతో సుబ్బమ్మ ఇల్లు పూర్తిగా పక్కనే ఉన్న రవణమ్మ పాక్షికంగా దగ్ధ మవడాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు, గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు...

## మత్తుకు యత్నిస్తే ఖబడ్దార్..!

**-బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నేరం:సిఐ**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

ఆకతాయి పోకడలతో ఎవరైనా మత్తుకు యత్నిస్తే ఉక్కుపాదంతో తొక్కిపడేస్తానంటూ చంద్రగిరి సిఐ సురేష్ కుమార్ హెచ్చరించారు. గత కొన్నేళ్లుగా చంద్రగిరి మండలంలో కొంత మంది మత్తుకోసం నానారకాలుగా పెడదోవపడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి అసాంఘిక చర్యలను కూకటి వేళ్లతో పెకలించడానికి ప్రత్యేక బృందాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చంద్రగిరి మండలంలో ఎవరైనా గంజాయి కలిగి వుండటం, వినియోగించడం, విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని తేల్చిచెప్పారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమన్నారు. ఆ మేరకు ఎవరైనా పట్టుపడితే కటకటాలు తప్పవని స్పష్టం చేశారు. కొంత మంది పోకిరి చేష్టలతో నిషేధిత ఉత్ప్రేరికాలను మత్తు కోసం వినియోగిస్తున్నట్లు సమాచారం వుందన్నారు. ఇటువంటి వారు పట్టుబడితే తీవ్రపరిణామాలు ఎదుర్కొనక తప్పని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల దినచర్యలపై ప్రత్యేక దృష్టి కలిగి వుండాలన్నారు. మత్తుకు బానిసలు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. మత్తుకు బానిసలై అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతానని స్పష్టం చేశారు.

## క్యాన్సర్ జాతీయ సదస్సులో స్విమ్స్ వైద్య విద్యార్థులకు బహుమతులు

**-అభినందించిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్**



ప్రజా భూమి ప్రత్యేక ప్రతినిధి, తురక అమరనాథ్:తిరుపతి.

ఇండియన్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ లంగ్ క్యాన్సర్ ఆధ్వర్యంలో తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్లో నవంబరు 15, 16వ తేదీల్లో రెండు రోజుల పాటు 16వ వార్షిక నేషనల్ లంగ్ క్యాన్సర్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ జాతీయ సదస్సులో స్విమ్స్ మెడికల్ అంకాలజీ విభాగం పిజి వైద్య విద్యార్థులు రెండు బహుమతులు సాదించినట్టు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. జాతీయ సదస్సులో పేపర్ ప్రజంటేషన్ విభాగంలో డాక్టర్ నితిన్ ఇనగంటి ద్వితీయ బహుమతి, అలాగే, క్విజ్ పోటీలో డాక్టర్ భవిత దుగ్గిని ద్వితీయ బహుమతి పొందారు. స్విమ్స్ మెడికల్ అంకాలజి విభాగాధిపతి డాక్టర్ భార్గవి ఆధ్వర్యంలో పిజి వైద్య విద్యార్థులు సోమవారం స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డాక్టర్ ఆర్వీ కుమార్ ని కలిశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి బహుమతులు పొందిన మెడికల్ అంకాలజి విభాగం పిజి వైద్య విద్యార్థులను అభినందించారు.

## కొత్తూరులో దళితులకు ఇంటి స్థలాలు ఇవ్వండి-సిపిఎం




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

కెవిబి పురం మండలం కొత్తూరు దళిత, గిరిజనులకు ఇంటి స్థలాలు లేక గత ఐదు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోలేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ విమర్శించారు.గత ప్రభుత్వంలో 25 మంది లబ్ధిదారులకు ఆన్లైన్లో నమోదు చేసినప్పటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అయినా స్పందించి కొత్తూరు దళితులు 25 మంది ,కొత్తూరు ఎస్టీలు (యానాదులకు) పది మందికి ఇంటి స్థలాల కొరకు ప్రభుత్వం ఇచ్చిన జీ ఓ మేరకు మూడు సెంట్లు చొప్పున స్థలం కేటాయించి ఇంటి పట్టా మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ తాసిల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం వినతి పత్రాన్ని తాసిల్దార్ రోశయ్యకు అందజేశారు స్పందించిన తహసిల్దార్ రోశయ్య మాట్లాడుతూవెంటనే అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు పంపిణీ కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు కొత్తూరు శాఖ కార్యదర్శి వరలక్ష్మి నాగమ్మ శకుంతల సుమలత సుప్రియ విజయ మల్లేశ్వరి పోలమ్మ సీనమ్మ చంచమ్మ లలిత ఉష కుమారి తదితరులు పాల్గొన్నారు.

# 70 లక్షల రూపాయలతో గూడూరు సెంట్రల్ లైటింగ్ నిర్మాణం

- ప్రారంభోత్సవంలో పాల్గొన్న తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్
- తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డికి గూడూరులో ఘన స్వాగతం
- తుడా ఛైర్మెన్ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభం
- 17 నెలలో మున్సిపాలిటీలో 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే
- గూడూరు చెరువు సుందరికరణకు 4 కోట్ల 80 లక్షలు మంజూరు
- మున్సిపాలిటీ అభివృద్ధికి అహర్నిశలు కృషి:ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్








ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి(జనార్దన్)

తిరుపతి జిల్లా గూడూరు మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టుదలతో పని చేస్తున్నానని ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ స్పష్టం చేశారు. గూడూరు పట్టణంలో 70 లక్షల రూపాయలు తో నిర్మించిన ఆధునిక సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం మున్సిపాలిటీ అధికారులు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పాశిం.సునీల్ కుమార్ లు పాల్గొన్నారు. తుడా చైర్మన్ దివాకర్ మొదటి సారిగా గూడూరు పట్టణానికి విచ్చేయడంతో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. శాలువాలు కప్పి గజ మాలలుతో సత్కరించారు. అనంతరం భారీ ర్యాలీగా పట్టణం లోకి చేరుకొని సెంట్రల్ లైటింగ్ ను తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. తదుపరి అధికారులు నాయకులతో మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ.. గూడూరు పట్టణంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత ప్రభుత్వం చేసిందేమి లేదని మళ్లీ గూడూరు అభివృద్ధిని పట్టాలెక్కించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. గూడూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు స్థానిక నాయకులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గూడూరు మున్సిపాలిటీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పై యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నామని పేర్కొన్న ఎమ్మెల్యే, ఒక్కొక్కటిగా పూర్తి చేస్తామని తెలియజేశారు. పట్టణంలో ఎల్ఇడి లైట్లు, అన్ని వార్డుల్లో సిసిరోడ్లు, సైడు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడ్తామన్నారు. 9కోట్లతో తాగునీటి స్కీమ్‌ను పనులు చేపట్టామని దాంతో గూడూరు ప్రజల దాహార్తి శాశ్వతంగా తీరనుందని తెలియజేశారు. గూడూరు సమీపంలోని టిడ్కో ఇళ్లల్లో అన్ని సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తామని అన్ని వార్డుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేస్తానని ఎవరైనా పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చూపితే వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. పట్టణంలోని అన్ని రోడ్లను ఆధునికీకరిస్తామన్నారు. పార్కుల అభివృద్ధి, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు చర్యలు చేపడ్తామన్నారు. గూడూరు పట్టణంలో చేపట్టనున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక నాయకులందరూ భాగస్వామ్యమై తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలలో గూడూరు మున్సిపాలిటీ పరిధిలో దాదాపుగా 9 కోట్ల 10 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టాము అని తెలిపారు. గూడూరు చెరువు అభివృద్ధి కొరకు చెరువు సుందరికరణ చేయాలనీ తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి పరిశీలించారు. 4 కోట్ల 80 లక్షలు మంజూరు చేయాలని తాము కోరడంతో ఆయన వెంటనే స్పందించి చెరువు సుందరికరణ కొరకు త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నెలటూరు పంచాయతీ నందు కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ఈ పంచాయతీలో 6 మందికి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద 2 లక్షల 26 వేల 800 అందించామని తెలిపారు. దాదాపుగా 17 లక్షలు కాజువే కి మంజూరు చేసాం అని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని అభివృద్ధి జరగాలంటే అది చంద్రన్న వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి బడుగు బలహీన వర్గాల ప్రజలే వెన్నెముక అన్నారు. టెంపుల్‌కి ఒక బీసీ నాయకుడికి ఛైర్మెన్ అవకాశం కల్పించాము. గత పార్టీలలాగ పదవులు పెద్దోళ్ళకి కట్ట బెట్టడం లేదు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్త లకే పదవులు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17 నెలలో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం. గత ప్రభుత్వం లాగ మాటలు చెప్పే ప్రభుత్వం కాదు మాది అని అన్నారు. చెప్పామంటే చేసి చూపించే ప్రభుత్వం మాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు...

# దిగువ కాశిపెంట్లలో ఘనంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కుంభాభిషేక కార్యక్రమం..!

**-ఆలయ కుంభాభిషేకంలో పాల్గొని వినాయక స్వామి వారికి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..**






ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం, కాశిపెంట్ల పంచాయితీ దిగువ కాశిపెంట్ల గ్రామంలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కుంభాభిసేకంకు గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఎమ్మెల్యే పులివర్తి నానిని ప్రత్యేక ఆహ్వానం పలికారు. సోమవారం దిగువ కాశిపెంట్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఘన స్వాగతం పలికారు. యువత బాణాసంచాతో, డప్పుల మోతలతో గ్రామంలో హోరెత్తించారు. ఆలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి అర్చకులు, గ్రామ పెద్దలు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీవినాయక స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించి, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ శ్రీ వినాయక స్వామి ఆలయ కుంభాభిసేకంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు. దిగువ కాశిపెంట్ల గ్రామంలోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెరువుకు మొరవ పారే కాలువ గత వైసిపి పాలనలో కోతకు గురవడంతో అప్పటి నాయకులు యంత్రాంగం పట్టించుకోలేదని రైతులు ఎమ్మెల్యే కి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులను త్వరితగతిన సమస్యను పరిష్కరించి, చెరువు నీరు పొలాల పైకి వెళ్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. చిన్న పిల్లలు, యువత, గ్రామస్థులు, పెద్దలు,ప్రజలు ఆయుఆరోగ్యలతో , అష్టఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వినాయక స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీ పరిశ్రమల వితరణతో నూతన విద్యావసతుల ప్రారంభం

**-58 లక్షలతో సత్యవేడులో కళాశాల హాస్టల్, వానెల్లూరులో అంగన్వాడీ భవనాల నిర్మాణం**




ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

శ్రీసిటీ ఫౌండేషన్ సహకారంతో శ్రీసిటీలోని ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, వీఆర్వీ పరిశ్రమలు తమ కార్పొరేట్ సామాజిక భాద్యత చర్యల్లో భాగంగా 58 లక్షలతో నిర్మించిన నూతన విద్యా వసతులను ఆయా సంస్థల ప్రతినిధులు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. సత్యవేడులో 46 లక్షల రూపాయలు వెచ్చించి 3 విశాల గదులతో నిర్మించిన బీసీ బాలుర కళాశాల హాస్టల్ భవనాన్ని ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా పరిశ్రమ ఎండీ హాజీమే కజోకా, శ్రీసిటీ డైరెక్టర్ సిఎస్ఆర్ నిరీషా సన్నారెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. గతంలో హాస్టల్ విద్యార్థులు శిథిలావస్థకు చేరిన భవనాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని నూతన భవనంతో కష్టాలు తీరుతాయని ప్రారంభోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి మునీంద్ర పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన శ్రీసిటీ మరియు ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ డీజీఎం.వెంకటేష్, సిఎస్ఆర్ కమిటీ సభ్యులు మల్లీశ్వరన్, పృద్వి, మహేష్, ప్రసాద్, హాస్టల్ వార్డెన్లు రామయ్య, గంగాధరం, శ్రీసిటీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు. మరో కార్యక్రమంలో శ్రీసిటీలోని చార్ట్-వీఆర్వీ పరిశ్రమ 12 లక్షల ఖర్చుతో సత్యవేడు మండలం వానెల్లూరు గ్రామంలో నిర్మించిన నూతన అంగన్వాడీ భవనం, వంటగదులను వీఆర్వీ సంస్థ డైరెక్టర్ హెచ్ఆర్ యామిని సిన్హా, తయారీ విభాగం హెడ్ ప్రసంజిత్ లాంఛనంగా ప్రారంభించారు. గతంలో అంగన్వాడీ కేంద్రానికి భవన వసతి లేక సమీప ప్రాథమిక పాఠశాల ఆవరణలో కేంద్రాన్ని నిర్వహించేవారు. కొత్త భవన నిర్మాణంతో వారి ఇబ్బందులు తొలిగాయి. ఇందుకు సహకరించిన శ్రీసిటీ మరియు చార్ట్ - వీఆర్వీ యాజమాన్యానికి సిడిపిఓ, అంగన్వాడీ సిబ్బంది గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, వీఆర్వీ సంస్థల సీఎస్సార్ చర్యలను శ్రీసిటీ డైరెక్టర్ సిఎస్ఆర్ నిరీషా సన్నారెడ్డి అభినందించారు. నూతన వసతులను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు, సంబంధిత సిబ్బందిని కోరారు. శ్రీసిటీ ప్రత్యేక చొరవకు పరిశ్రమల చురుకైన భాగస్వామ్యం తోడై ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌళిక సదుపాయాలు చాలా వరకు మెరుగుపడ్డాయన్నారు. ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు...

# సతీష్ కేసును సిబిఐ విచారణకు తక్షణమే అప్పగించాలి

## సతీష్ కుమార్ మరణం కుట్రపూరిత హత్యే..! : పొన్న రవికుమార్




ప్రజాభూమి ప్రతినిధి - తిరపతి నేర విభాగం

తిరుమల తిరుపతి దేవస్థానంలో పరకామణి చోరీ కేసులో విజిలెన్స్ వింగ్ ఏవి.ఎస్.ఓ గా బాధ్యతా యుతంగా పని చేసిన మా శాలి వాహన కుటుంబానికి చెందిన సతీష్ కుమార్ మరణం మాకు తీవ్ర ఆవేదన కలిగించింది. మృదు స్వభావి, అజాతశత్రువు, ఎవరితోనూ విభేదాలు లేకుండా నిజాయితీగా పని చేసిన సతీష్ కుమార్ ఆత్మహత్య చేసుకునే వ్యక్తే కాదు. ఆయన పని చేసిన పోలీస్ స్టేషన్లలో కూడా ఆయన సేవల గురించి మంచి పేరే వినిపించేది. సతీష్ కుమార్ రైల్వే స్టేషన్‌లో స్కూటర్ సాధారణంగా పార్క్ చేసి బయలు దేరిన తర్వాత అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకున్నాడు అనడం పూర్తి హాస్యాస్పదం. ఒక పోలీస్ అధికారి అయి ఉండి సూసైడ్ నోట్ కూడా రాయకపోవడం సీన్ ఆఫ్ ఆఫెన్స్ వద్ద ఎక్కడా ఏ ఆధారమూ లేకపోవడం అత్యంత అనుమానాస్పదం. ఇది సాధారణ మరణం కాదు. ఇది స్పష్టంగా ప్లాన్ చేసిన హత్య. హత్యను ఆత్మహత్యగా మార్చే కుట్ర. సతీష్ కుమార్ వాంగ్మూలం బయటపడుతుందనే భయంతో కొంత మంది వ్యక్తులు ఉద్దేశ పూర్వకంగా ఈ దారుణానికి పాల్పడినట్టు స్పష్టమైన సూచనలు కనిపిస్తున్నాయి. అదేకేసులో ఇప్పటి వరకు నిందితులు అరెస్టు కాకపోవడం. విచారణ నత్తనడకన సాగడం ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థ విశ్వసనీయత పై పెద్ద అనుమానాలను రేకెత్తిస్తోంది. కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి తరపున శాలివాహనులందరం ఏకమై డిమాండ్ చేస్తున్నాము. ఈ కేసును వెంటనే సిబిఐకు లేదా సిబిసిఐడికి అప్పగించాలి. నిష్పక్షపాత విచారణ జరిపించి నిజమైన నిందితులను బహిర్గతం చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. సతీష్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలి. కేసులో ఉన్న సాక్షులందరికీ ప్రభుత్వ రక్షణ కల్పించాలి. ఈ విషయం పై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా శాలివాహనుల భారీ నిరసన ప్రదర్శనలు నిర్వహించక తప్పదని పత్రికా ముఖంగా ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో పొన్నా.రవికుమార్, రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి, గూడూరు.వెంకటేశ్వర్లు, ధరణి, కోట.లక్ష్మయ్య, తిరునామలి రూపేష్ బాబు, వెంకటయ్య కుమ్మర సోదరులు పాల్గొన్నారు...

# హిందూపురాన్ని అశాంతి'పురం'గా మారుస్తున్నారు?

## -జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు - జయశంకర్

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

వైసీపీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు జయ కుమార్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రోద్బలంతోనే ఆయన పీఏల ఆదేశాల మేరకు టీడీపీ గూండాలు హిందూపురం వైఎస్సార్సీపీ కార్యాలయాన్ని ధ్వంసం చేశారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు బోలింగాలపాడు.జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందూపురంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై టిడిపి శ్రేణులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీయడానికి ప్రయత్నించే ఇటువంటి అరాచక చర్యలు ఎప్పటికీ సహించబోవడం లేదని స్పష్టం చేశారు. కార్యాలయాల పై దాడులు చేయడం అంటే ప్రజల ప్రతినిధి సంస్థల పై దాడి చేసినట్టేనని పేర్కొన్నారు. పోలీసులు మొత్తం ఘటనను ప్రత్యక్షంగా చూసినా చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమని ఇది న్యాయ వ్యవస్థను ఎక్కడికి నెట్టేస్తుందో ఆలోచించాల్సిన సందర్భమని తెలిపారు. పరిస్థితిని పరిశీలించడానికి వెళ్లే నాయకులను అడ్డుకోవడం రాజ్యాంగపరమైన హక్కులను పూర్తిగా ఉల్లంఘించినట్టేనని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార మదంతో రెచ్చిపోయిన టిడిపి



శ్రేణులు ప్రజాస్వామ్యాన్ని మింగేసే రీతిలో వ్యవహరిస్తున్నారని హిందూపురంలో అశాంతి వాతావరణాన్ని రెచ్చగొట్టే కుట్ర స్పష్టంగా కనిపిస్తున్నదని జయకుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని భయపెట్టే ప్రయత్నంగా ఈ దాడులు జరుగుతున్నాయని కానీ పార్టీ శ్రేణులు ఎంత ఒత్తిడి వచ్చినా ప్రజల కోసం వెనక్కి తగ్గబోమని పునరుద్ఘాటించారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అణచి వేయాలనే ఉద్దేశంతో జరుగుతున్న అరాచకాలకు ప్రజలు సమాధానం ఇచ్చే రోజు దూరంలో లేదని దాడులకు పాల్పడిన వారి పై తప్పని సరిగా న్యాయ పరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతేనని దాడులు, ధ్వంసాలు రాజకీయ సంస్కృతికి మచ్చ అని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు...

# మహిళా సంఘాల బలోపేతానికి మన డబ్బులు - మన లెక్కలు కీలకం -ఎంపీడీఓ వెంకటరత్నమ్మ

ప్రజా భూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

బి.ఎన్ కండ్రిగ మండలంలోని వెలుగు కార్యాలయం నందు వెలుగు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఇ - నారీ శిక్షణా కార్యక్రమం మండల అభివృద్ధి అధికారి వెంకటరత్నమ్మ ముఖ్య అతిథిగా పాల్గొనడంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..మహిళా సంఘాల లావాదేవీలను డిజిటల్ విధానంలో మొబైల్ బుక్ కీపింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో నిర్వహించడం వల్ల పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. మన డబ్బులు - మన లెక్కలు యాప్ ద్వారా ప్రతి సభ్యురాలు తన గ్రూప్ సమాచారం, పొదుపులు, అప్పు వివరాలను స్వయంగా తన మొబైల్‌లో విని సరి చూసుకునే అవకాశం లభిస్తోంది. ఏమైనా తప్పులు గమనిస్తే వెంటనే మొబైల్ ద్వారానే వాయిస్ పిర్యాదు చేసే సౌకర్యం ఉండటం సంఘాలను మరింత పటిష్టం చేస్తుంది అని ఆమె వివరించారు. వెలుగు ఏపీఎం మునెయ్య మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ మహిళా సంఘాలను డిజిటల్



దిశగా తీసుకెళ్లే నూతన ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి, రెండవ విడతల్లో పైలట్‌గా ఐదు గ్రామసంఘాల్లో అమలు చేయగా మూడవ విడతలో ప్రతి మండలంలో 3వ వంతు గ్రామ సంఘాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి పది సంఘాలకు ఒక ఇ - నారీని ఎంపిక చేసి శిక్షణ ఇచ్చామని నవంబర్ 18 నుండి 21 వరకు గ్రామ సంఘాల్లో అవగాహన కార్యక్రమాలు, 22వ తేదీ నుండి ఇ - నారీలు, వివోఏలు, సంఘం వారీగా యాప్ వినియోగం పై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం విఓఏలు, సీసీలు కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీసీలు వెంకటరత్నం, వీరజిన్న, మండల సమాఖ్య లీడర్లు భారతి, లావణ్య, అకౌంటెంట్లు హిమగిరిజ, శిరీష, సంఘమిత్రలు పాల్గొన్నారు...

# పేరడం గ్రామ గిరిజన కాలనీవాసులకు విద్యుత్ ఏర్పాటు చేయాలి - సిపిఎం డిమాండ్

- కార్యక్రమంలో సత్యవేడు సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్
- మూడున్నర సంవత్సరాలుగా గిరిజనులకు విద్యుత్ సౌకర్యం లేకుండా ఇబ్బందులు

ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

విద్యుత్ సౌకర్యం లేకుండా చీకటిలో నివసిస్తున్నటువంటి సత్యవేడు మండలం పేరడం గ్రామ గిరిజన కాలనీవాసుల అనేక ఇబ్బందులు పడుతున్నారు అని సత్యవేడు సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పేరడం గ్రామ గిరిజన కాలనీలో కాపురం ఉంటునటువంటి గిరిజనులకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి మెలుగు రమేష్ ఆధ్వర్యంలో గిరిజనులతో కలిసి కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగినది. ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరములుగా పేరడం గ్రామ గిరిజన కాలనీవాసులకు విద్యుత్ సౌకర్యం లేకుండా నివసిస్తున్నారు, ఇప్పటివరకు పేరడం గ్రామ కాలనీకి విద్యుత్ సౌకర్యం లేకుండా వాళ్లు జీవిస్తున్నారన్నారు. పేరడం గిరిజన కాలనీకి కనీసం విద్యుత్ సౌకర్యం కూడా ఏర్పాటు చేసే పరిస్థితి లేకపోవడం శోచనీయమన్నారు. ఇది వరలోని సత్యవేడు మండల తాసిల్దారు కి అర్జీ కూడా ఇచ్చి ఉన్నామన్నారు. ఈ విషయమై సత్యవేడు తాసిల్దార్, ఏ ఈ విద్యుత్ శాఖకి విద్యుత్ సదుపాయం కల్పించవలసిందిగా కోరడం జరిగినదన్నారు. సత్యవేడు విద్యుత్ అధికారులను సంప్రదించగా, నాగలాపురంలోని ఏడి విద్యుత్ వారిని కలవలసినదిగా తెలిపారన్నారు. తర్వాత నాలాపురం ఏడి ని సంప్రదించి ఎస్సీ, ఎస్టి సబ్ ప్లాన్ నిధులతో పేరడం గ్రామ గిరిజనులకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరడం జరిగినదన్నారు. వారు ఒకసారి జిల్లా కలెక్టర్ ని సంప్రదించవలసిందిగా నాగలాపురం ఏడి తెలిపారన్నారు. కావున ఈ విషయమై తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలోని అధికారులును కలవగా ఈ సమ్యపై గతంలోనే స్థానిక సత్యవేడు తాసిల్దారుకు, సత్యవేడు విద్యుత్



శాఖ ఏఈ కి ఉత్తర్వులు పంపామన్నారు. కావున ఒకసారి నాగలాపురం ఏడిని కలవమని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలోని అధికారులు వెంటనే కలెక్టర్ తీసుకెళ్లడం జరిగిందన్నారు. కలెక్టర్ స్పందిస్తూ గిరిజనుల విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుశీలమ్మ, లక్ష్మి, కొల్లాపూర్, వీరమ్మమారెమ్మ, వీరమ్మ, వెంకటమ్మ, రాణమ్మ, శాంతి, కృష్ణమ్మ, రానమ్మ, అములు, సూర్య, కృష్ణయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 313 అర్జీలు

## పిజిఆర్ఎస్ కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీ ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీ దారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డి ఆర్ ఓ నరసింహులుతో పాటుస్పెషల్ డిప్యూటీ కల్లెక్టర్లు శివశంకర్ నాయక్,రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు. శాఖల వారీగా అర్జీల వివరాలు రెవెన్యూ- 199, పంచాయతీ రాజ్ -12, హౌసింగ్ -4, సెర్ప్ -12, ఆర్టీసీ -1, రిజిస్ట్రేషన్ శాఖ -10, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 7, పౌర సరఫరాల శాఖ -5,





పోలీస్ శాఖ -12 , విద్యుత్ శాఖ -5, ఆర్ అండ్ బి -3, రూరల్ డెవలప్మెంట్- 3, ఫ్యామిలీ వెల్ఫేర్ -5, రవాణా శాఖ -2, సర్వే శాఖ- 9, ఎస్ వి మెడికల్ కాలేజ్ -1, ఎస్.సి కార్పొరేషన్ -1, పాఠశాల విద్య శాఖ -4, ఉపాధి కల్పన మరియు శిక్షణ -1, కో ఆపరేటివ్ సొసైటీస్ - 2, సాంఘిక సంక్షేమ శాఖ - 2, నీటి వనరుల శాఖ- 4, ఐ సి డి ఎస్ - 1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 2, , కార్మిక శాఖ - 1, అటవీ శాఖ- 3, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్- 1, జాతీయ రహదారులు 1, ఎక్సైజ్ శాఖ - 1 మొత్తం 313 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలో సేవా కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం

ఇటీవల తిరుపతి జిల్లాలోని రాయల చెరువుకు గండి పడటంతో దాదాపుగా 20 అడుగుల మేర చెరువు కట్ట తెగి దగ్గరలో ఉన్నటువంటి కెవిబిపురం మండలం కళత్తూరు గ్రామం మరియు పాతపాలెం అనే గ్రామాలు నీట మునగడం జరిగింది. ఈ కారణంగా కళత్తూరు గ్రామ ప్రజలు ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు మరియు పశువులను కోల్పోవడం జరిగింది. అదేవిధంగా తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట లేక వారం రోజులపాటు ఇబ్బందులకు గురవడం జరిగింది. అందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ మరియు సేవా భారతి (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కళత్తూరు గ్రామంలోని 450 కుటుంబాలకు మరియు పాతపాలెం నందలి 60 కుటుంబాలకు చీరలు మరియు దుప్పట్లను పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ఎక్కడైనా ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎటువంటి లాభాపేక్ష లేకుండా తక్షణమే ముందుండి సేవ చేయడంలో ఆర్ఎస్ఎస్ మరియు శ్రీ సరస్వతి శిశు మందిరాలు ముందు ఉంటాయని,అందులో భాగంగానే కళత్తూరు నందు సంభవించిన ప్రకృతి వైపరీత్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ గ్రామ ప్రజలకు సహాయ సహకారాలను అందించడం జరిగింది అన్నారు. మానవసేవయే మాధవసేవ అనే భావంతో ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ పెద్దలు అంజూరు బాలసుబ్రమణ్యం శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అధ్యక్షులు చాగణం భక్తవత్సలయ, మంగిరెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగరాజులు,ఉమా శంకర్,అమరావతి, పద్మశ్రీ, కిషోర్, తరుణ్, చందు,ప్రసాద్, సుధాకర్ పాఠశాల మాతాజీలు,కేవీబీ పురం మండల బీజేపీ అధ్యక్షులు నాలి బాబు యాదవ్,గోవర్ధన్ యాదవ్ ,ప్రసాద్ పాల్గొనడం జరిగింది.




# ప్రదర్శనశాలలను ప్రారంభించిన టిటిడి ఈవో

ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి

ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# మన డబ్బులు బి మన లెక్కలు పై ఈ నారీ లకు అవగాహన- ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి

నారాయణవనం
ప్రజాభూమి ప్రతినిధి




మన డబ్బులు బిమన లెక్కలు యాప్ ద్వారా డ్వాక్రా సంఘల మహిళలకు సులభంగా లెక్కలు ఇక పక్కాగా ఉంటాయని ఏపిఎమ్ టి. ధనంజయ రెడ్డి తెలియజేశారు. సోమవారం మండల కేంద్రమైన నారాయణవనం వెలుగు మండల సమైక్య కార్యాలయంలో ఈ నారిలకు మన డబ్బులు బి మన లెక్కలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఎం మాట్లాడుతూ సంఘం సభ్యులకు మన డబ్బులు బి మన లెక్కలు పై అవగాహన కల్పించి సంఘం సభ్యులు అందరూ యాప్ ద్వారా సభ్యుల లెక్కలు చూచుకొనే విధంగా స్వచ్ఛందంగా ఈ నారి లు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో మొదటి దశలో 33శాతం గ్రామ సంఘలలోని ఈ నారి లకు కేటాయించిన సంఘం మహిళలకు యాప్ డౌన్లోడ్ చేసుకొని లెక్కలు చూసుకొనే విదంగా గ్రామ స్థాయిలో సంఘ సభ్యులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని కోరారు. నారాయణ వనం మండలంలో ప్రతి డ్వాక్రా మహిళా సంఘం సభ్యులు ప్రభుత్వ పథకాలు పొంది ఆదర్శంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈ యాప్ నందు సంఘం నిధులతో పాటు సామాజిక పెట్టుబడి నిధి, బ్యాంకు రుణాలు, ఉన్నతి, స్త్రీ నిధి రుణాల లో లెక్కలు పారదర్శకం గా నిరక్ష రాస్యులకు సైతం సులభంగా అర్థమయ్యే విదంగా చేసిందని చెప్పారు. ప్రజా ప్రతినిధులు బాగస్వామ్యంతో మన డబ్బులు బిమన లెక్కలు యాప్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొనె విధంగా బాధ్యత తీసుకోవాలని కోరారు. దీనితో ప్రతి మహిళా పక్కా లెక్కలతో పొదుపులు పెంచుకొని లక్షాధికారులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సి సి లు రాజేశ్వరి, నాగేంద్రరావు, నిమ్మి, అకౌంటెంట్ మల్లిక, వి ఓ ఏ లు, ఈ నారి లు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి: తిరుపతి జిల్లా కమిటీ

**-కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి**
**-ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరణ**

ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:



భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరుపతి జిల్లా కమిటీ మరియు యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అక్బర్, రవి మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 25వ మహాసభలు తిరుపతి నగరంలో కచ్చాప్పి ఆడిటోరియంలో డిసెంబర్ 12,13,14 తేదీలలో నిర్వహిస్తున్నమన్నారు. డిసెంబర్ 12న భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని దీనిలో తిరుపతి జిల్లాలో చదువుతున్నటువంటి వేలాది మంది విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తిరుపతిలో జరగబోయే రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 600 మంది కార్యకర్తలు హాజరవుతారని తెలియజేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటికీ ఇచ్చినటువంటి హామీలు తీర్చలేదని బిజెపి ప్రభుత్వం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి విద్యార్థులకు తీరని ద్రోహం చేసిందని రాష్ట్రంలో 7400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ ని ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు కేటాయించాలని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, మెస్ చార్జెస్ 3000 వరకు పెంచాలని కోరారు. రాష్ట్రంలో వైద్య విద్యని ప్రైవేటీకరణ పరం చేయకూడదని అదేవిధంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు పరచకపోతే ఈ 25వ రాష్ట్ర మహాసభల్లో విద్యారంగ సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకొని భవిష్యత్తులో పెద్ద ఆందోళనలు పోరాటాలు చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి పవిత్ర ,నరేంద్ర ,గీత , అనిత ,నరసన్న యూనివర్సిటీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్‌వరత్తూరు హరిజనవాడలో డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

ప్రజాభూమిప్రతినిధి - బుచ్చినాయుడుకండ్రిగ



తిరుపతి జిల్లా బిఎన్ ఖండ్రిగ మండలం వెస్ట్ వరత్తూరు హరిజనవాడలో లైన్ డ్రైనేజ్ కాలువల నిర్మాణ పనులకు సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమి పూజ చేసారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సుమారు 16 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు స్థానిక సమస్యల పరిష్కారానికి ముఖ్యమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు. హరిజనవాడలో డ్రైనేజీ సమస్యలు ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉండటంతో, వాటిని శాశ్వతంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. అభివృద్ధి పనులు ఎవరూ అడగకపోయినా ప్రభుత్వం ముందుకువచ్చి చేస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయాకర్ ఎంపీపీ, మేకల సుబ్బలక్ష్మి ఎంపీడీవో వెంకటరత్నమ్మ తహసిల్దార్ సిబ్బంది మండలంలోని అన్ని శాఖల అధికారులు స్థానిక ఎస్సై హరిప్రసాద్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తల్లి-కుమారుడు

**అరుదైన ఘట్టానికి హృదయపూర్వక సన్మానాలు**

ప్రజా భూమి ప్రతినిధి,
రామచంద్రపురం



తిరుపతి జిల్లా, రామచంద్రపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హృదయాన్ని హత్తుకునే అరుదైన ఘట్టం. ఇదే పాఠశాలలో తల్లి-కుమారుడు ఇద్దరూ ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్లుగా సేవలు అందిస్తున్న నేపథ్యంలో వారికి ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఎస్.జె.కామేశ్వరి, డీఎస్సీ 2008లో ఎంపికై పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (జీవశాస్త్రం)గా ప్రతిష్టాత్మక సేవ కొనసాగిస్తున్నారు. ఇటీవల మెగా డీఎస్సీ 2025లో ఎంపికైన ఆమె కుమారుడు ఎం.ఎన్ భరద్వాజా, స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా ఇదే పాఠశాలలో చేరడంతో పాఠశాల వాతావరణం ఆనందభరితమైంది. ఈ విశేష సందర్భం పురస్కరించుకొని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల సంస్థ డైరెక్టర్ చిన బాబు పాఠశాలకు విచ్చేసి, తల్లి-కొడుకుల ఇద్దరి సేవాభావాన్ని గుర్తించి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇలాంటి కుటుంబ వారసత్వం కొనసాగడం సమాజానికి ఆదర్శమని ఆయన అభినందించారు. ఒకే పాఠశాలలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరూ ఉపాధ్యాయులుగా పనిచేయడం చాలా అరుదు. ఈ కుటుంబం విద్యాసేవకు నిలువెత్తు నిదర్శనం అని ఉపాధ్యాయులు, గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్ నాయిక్ ,జయశ్రీ,హిమ బిందు,శోభ రాణి,విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
మంగళవారం 18 నవంబర్ 2025

# భారత రాష్ట్రపతి తిరుపతి జిల్లా పర్యటన

- నవంబర్ 20, 21వ తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో పర్యటన
- ఎఎస్ఎల్ లో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై సమీక్షించిన కలెక్టర్, ఎస్పీ
- భారత రాష్ట్రపతి పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావు ఉండరాదు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రోటోకాల్ విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్
- పక్కాగా బందోబస్తు నిర్వహణ: ఎస్పీఎల్.సుబ్బరాయుడు



ప్రజాభూమి ప్రతినిధి -తిరుపతి కలెక్టరేట్:

నవంబర్ 20, 21వ తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆం.ప్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కూడా రానున్నారని, ప్రముఖుల పర్యటనలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని ముందస్తు భద్రతా శ్రేణి లైజన్ (ఎ.ఎస్.ఎల్ ) లో భాగంగా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం ఉదయం రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు ఏర్పాటు చేసిన ముందస్తు భద్రత లైజన్ అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ ఎస్పి తో కలసి సమీక్షించారు. భారత రాష్ట్రపతి గారు తిరుమల తిరుపతి పర్యటనలో భాగంగా ఈ నెల నవంబర్ 20 న మధ్యాహ్నం 3.25 గం.లకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన బయలుదేరి 3.55 గం.లకు తిరుచానూరుకు చేరుకొని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. అమ్మవారి దర్శనం అనంతరం 4.30 గం.లకు బయలుదేరి 5.20 గం.లకు తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహానికి చేరుకుని రాత్రికి బస చేయనున్నారని తెలిపారు. మరుసటి రోజు 21వ తేదీ ఉదయం 9.30 గంటలకు శ్రీ వరాహ స్వామిని దర్శించుకుని, అనంతరం 10.00 గం.లకు తిరుమల శ్రీవారిని దర్శించుకుంటారన్నారు. శ్రీవారి దర్శనానంతరం తిరిగి శ్రీ పద్మావతి అతిథి చేరుకుని, ఉదయం 10.50 గంటలకు తిరుమల నుండి బయలుదేరి ఉదయం 11.50 గంటలకు తిరుపతి విమాశ్రయం చేరుకొని 12.00 గంటలకు హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, సంబందిత బ్లడ్ గ్రూప్, కావాల్సిన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ ఫైర్ ఇంజన్ లను ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఫుడ్ సేఫ్టీ వారు ప్రముఖులకు అందించే ఆహారాన్ని నిబందనల మేరకు పరీక్షించాలన్నారు. ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం





లేకుండా చూసుకోవాలని అన్నారు. మున్సిపల్ మరియు పంచాయితీ శాఖ అధికారులు శానిటేషన్ ఏర్పాట్లు చేపట్టాలని, ఆర్ అండ్ బి అధికారులు ప్రముఖులు పర్యటించే రహదారులు బాగుండేలా చూసుకోవాలన్నారు. కాన్వాయ్ వెహికల్స్ కు ఉపయోగించే వాహనాలను స్థితిగతులను పరిశీలించి మంచి కండీషన్లో ఉన్న వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. డి.ఎస్.ఓ. ప్రముఖులకు భోజన ఏర్పాట్లు, త్రాగు నీరు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎయిర్ పోర్ట్ నందు విఐపి లాంజ్ నందు తగిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఎయిర్పోర్ట్ వారిని ఆదేశించారు. ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండరాదని, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీస్ అధికారులకు విధులు నిర్వహించాలని, విధులు యందు నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని తెలుపుతూ దిశా నిర్దేశం చేశారు. అనంతరం భారత రాష్ట్రపతి పర్యటించనున్న తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయం, తిరుమల శ్రీ పద్మావతి అతిథి గృహం, వరాహస్వామి దేవాలయం, తిరుమల శ్రీవారి ఆలయం, మరియు తిరుమల రాంభగీచ పరిసర ప్రాంతాలను టిటిడి అడిషనల్ ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి, టిటిడి, విజిలెన్స్ మరియు సంబందిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, అడిషనల్ ఎస్.పి. లు రవి మనోహరాచారి, శ్రీనివాస రావు, నాగభూషణ రావు, వెంకటరాముడు, తిరుపతి, శ్రీకాళహస్తి, ఆర్.డి.ఓ. లు రాం మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, ఎయిర్పోర్ట్ డైరెక్టర్ భూమినాథన్, సి.ఐ.ఎస్.ఎఫ్ అధికారి అనురాగ్ యాదవ్, వి.ఎస్.ఓ. టిటిడి గిరిధర్, ఐబి అధికారి శిరీషా, డి.ఎస్.పి. లు రామ కృష్ణా చారి, చంద్ర శేఖర్, భక్తవత్సలం, రామ కృష్ణ, చిరంజీవి, ప్రసాద్, రాంబాబు,అంకారావు, వెంకట నారాయణ, డి.ఎఫ్.ఓరమణయ్య, ఆర్.టి.ఓ మురళి మోహన్, డి.ఎం.హెచ్.ఓ బాల కృష్ణ నాయక్, ఆర్ అండ్ బి ఎస్.ఈ రాజా నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగ మల్లేశ్వర్ రావు, డి.పి.ఓ. శుశీలా దేవి, డి.ఐ.పి.ఆర్.ఓ గురుస్వామి చెట్టి, రేణిగుంట, తిరుపతి తహశీల్దార్లు చంద్ర శేఖర్, సురేష్ బాబు, ఇన్స్పెక్టర్ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమైన శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు





ప్రజాభూమిప్రతినిధి - తిరుపతి(తిరుచానూరు)

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు సోమవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చన, నిత్య అర్చన జరిపారు. అనంతరం ఉదయం 6.30 గంటలకు నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించారు. ఉదయం 9.15 గంటలకు బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గజపటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, కంకణ భట్టార్ పి. శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబు స్వామి, అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఈవో శుక్రవారపు తోటలో ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్ప కళాశాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, ఆయుర్వేద ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సోమవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. మాడ వీధుల్లో ఉండే ప్రతి భక్తుడికి వాహన సేవ దర్శనం కల్పిస్తామన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులందరికీ మూల మూర్తి దర్శనం చేయించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమైన గజ వాహన సేవ, పంచమీ తీర్థంకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారని, ఇందుకు అవసరమైన భద్రత, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి వాహన సేవలో పాల్గొని, అమ్మవారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. శుక్రవారపు తోటలో ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన బాగా ఉందని, బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులతో పాటు స్థానికులు కూడా సందర్శించాలని ఈవో కోరారు.ఇదిలా ఉండగా రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇస్తారు.

## పని గంటల జీవో వలన కార్మికులకు ఇబ్బందులు




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్:

రాష్ట్రంలో రోజుకి 8 గంటల పనిని ఓట్లతో కలిపి 12 గంటలు పని దినంగా పెంచుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో ద్వారా కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తిరుపతి భారత కార్మిక సంఘాల సమైక్య తిరుపతి అధ్యక్షురాలు భారతి మండిపడ్డారు. స్థానిక కలెక్టరేట్ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ కార్మిక వర్గానికి యాజమాన్యలకు కట్టు బానిసలుగా మార్చేందుకు తెచ్చిన 4 లేబర్ కోర్టులు అమలులోకి తీసుకురావద్దని కార్మిక సంఘాలు కోరుతుంటే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మేడే ద్వారా సాధించుకున్న రోజుకి 8 గంటల పనిని పోటీతో కలిపి 12 గంటలు పని దినంగా పెంచుతూ చట్టం తీసుకుని వచ్చి కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ఎందుకు సంబంధించిన సవరణల బిల్లులను సెప్టెంబర్ 19న అసెంబ్లీలో ఆమోదించి చట్ట సవరణ చేస్తూ నవంబర్ 3న జీవో నెంబర్ 23 తో విడుదల చేసింది అన్నారు. ఈ జీవద్వారా పని గంటల భారాన్ని పిడుగుల కార్మిక వర్గంపై వేసిందన్నారు. రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా 67 షెడ్యూల్ రంగాల కార్మికులకు కనీస వేతనాలు పెంచలేదన్నారు. వేతనాలు పెంచకపోగా డిఏ రూపంలో అందుతున్న కరువు భత్యాన్ని కూడా ఈసారి అందుకుండా చేసిందన్నారు ఒక వైపున డిఏ పాయింట్లు రేట్లను గతంలోనే సగానికి సగం తగ్గించేసింది అన్నారు ఇందువలన పెరగాల్సిన కరువు బత్యం అనేక సంవత్సరాలుగా తక్కువగా పెరుగుతూ వచ్చిందన్నారు ఇప్పుడు మరోవైపున కరువు బత్యం పాయింట్లు లెక్కించే విధానాన్ని తప్పుదారి పట్టించి ధరలు పెరిగిన ఈ ఏడాది ఆడ మాసం డిఏ పాయింట్లు తగ్గించి వేసింది అన్నారు. తద్వారా రాష్ట్రంలో 67 షెడ్యూల్ రంగాల కార్మికులకు కరువు పద్యం పెరగకపోగా ఉన్న కరువు బత్యం కూడా తగ్గిపోయిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వంలోని ఆశ అంగన్వాడి వంటి స్కీం రంగాల వర్కర్లకు గౌరవ వేతనాలు పెంచుతామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 18 నెలల దాటిన పట్టించుకోలేదన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగుల చేయాల్సింది పోయి, ఆప్కాస్ ను రద్దు పరిచి కాంట్రాక్టర్లకు తిరిగి అప్పగించేందుకు సిద్ధమవుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం చట్టం గానీ సుప్రీంకోర్టు తీర్పులు గానీ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ రంగాల సంస్థలను ప్రైవేటుకరిస్తూ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలోని సంఘటిత కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. పర్మినెంట్ కార్మికులను ఉద్యోగులను గణనీయంగా తగ్గిస్తూ ఆ స్థానాలను కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులతో నింపేస్తున్నారన్నారు. ఈ కార్మిక వ్యతిరేక చర్యలు అన్ని కార్పొరేట్లకు లాభాలు చేకూర్చడానికి ఉపయోగపడుతున్నాయన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం ముఖ్యం.. మధ్యాహ్న భోజనం పై ఎంఈఓ ముని.సుబ్రహ్మణ్యం ఆకస్మిక తనిఖీ



ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ

బి.ఎన్ కండ్రిగ మండలం లోని నెలవాయి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ ము ని.సుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయులు, ఆధ్వర్యంలో ఆకస్మిక పరిశీలన నిర్వహిం చారు. పాఠశాల వంటగది, భోజనం తయారీ విధానం, పరిశుభ్రత మరియు ఆహార నాణ్యత పై ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం ప్రమాణాల ప్రకారం ఉన్నదో లేదో తెలుసుకునేందుకు పిల్లలతో కలిసి భోజనం రుచి చూశారు. వంటగది స్వచ్ఛత, పదార్థాల నిల్వ, నీటి సదుపాయాలు మరియు గ్యాస్ భద్రతపై ప్రత్యేకంగా సూచనలు చేశారు. మధ్యాహ్న భోజన పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం పెంపు, పోషణలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. వంట సిబ్బంది పరిశుభ్రత పాటించాలనీ, నిత్యం సమయానికి భోజనం అందించాలనీ ఆదేశించారు. పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ.. భోజనం నాణ్యత పై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా పథకాన్ని మెరుగుపర్చే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పాఠశాల స్టాఫ్‌ను బోధనతో పాటు విద్యార్థుల ఆరోగ్యంపైనా శ్రద్ధ పెట్టాలని సూచించారు...

## విద్యార్థులకు నైపుణ్యతా పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి నగరి:

స్థానిక పీసీఎన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 58వ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం గ్రంధాలయ అధికారులు విద్యార్థులకు నైపుణ్యతా పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు కమి సమ్మేళనం, సెమినార్‌లు నిర్వహించారు. ప్రతిభ చూపి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు వారోత్సవల ముగింపులో బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామల, ఉపాధ్యాయులు రేవతి, వెంకటరమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి

- శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం మహాద్భాగ్యం
- భక్తుల రద్దీకి అనుగుణంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో టిటిడి అధికారులు ఏర్పాట్లు పూర్తి
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి





ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు:

కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం మహద్భాగ్యమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి, సూళ్ళూరుపేట ఎం ఎల్ ఏ లు పులివర్తి నాని, నెలవల విజయశ్రీ, టిటిడి జేఈఓ వీరబ్రహ్మం, అధికారులు తదితరులు పాల్గొన్నారు. పట్టు వస్త్రాలు సమర్పించడానికి విచ్చేసిన మంత్రివర్యులకు ఆలయ అర్చకులు పూర్ణ కుంబ స్వాగతం పలికారు. పద్మావతి అమ్మవారి దర్శనానంతరం ఆలయ మర్యాదలతో వేద మంత్రాలతో ఆశీర్వచనాలు పలికి తీర్థ ప్రసదాలు మంత్రికి అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తిరుచానూరు కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం వరుసగా రెండవసారి అని తెలిపారు. నవంబర్ 17 నుండి 25 వరకు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో భక్తుల రద్దీకి అనుగుణంగా టిటిడి అధికారులు జిల్లా యంత్రాంగం, స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆలయాల్లో సముచితమైన ఏర్పాట్ల కారణంగా భక్తుల రద్దీ పెరిగిందని, పంచమి తీర్థం పర్వదినాన సుమారు 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా ఉందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో టిటిడితో పాటు రాష్ట్రంలో గల ప్రధాన ఆలయాల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించామన్నారు. తిరుచానూరు బ్రహ్మోత్సవాల సందర్భంగా నవంబర్ 20న గౌ. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆలయానికి విచ్చేయనున్నారని, అనంతరం మరుసటి రోజు తిరుమల శ్రీవారి దర్శనం చేసుకుంటారన్నారు. గౌ.భారత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం, టిటిడి అధికార మరియు పాలకవర్గాలు ఏర్పాట్లను పూర్తి చేశారన్నారు. కార్తీక మాసంలో భక్తులు అనేక ఆలయాల్లో కార్తీక దీపం వెలిగిస్తారని, దీపాల వెలుగులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెలుగులీనుతుందన్న సంతోషం ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆధ్యాత్మికాంధ్రప్రదేశ్ గా, రాష్ట్రంలోని అన్నీ నగరాలు, ప్రాంతాలు ఆధ్యాత్మికతతో వెలుగులీనుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో టిటిడి విఎస్ఓ గిరిధర్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, మాజీ ఎంఎల్ఏ నెలవల సుబ్రహ్మణ్యం, తిరుపతి కార్పొరేషన్ ఉప మేయర్ ఆర్ సి మునికృష్ణ, టిటిడి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగుంటలో ఘనంగా 'కోటి సంతకాల సేకరణ కార్యక్రమం







ప్రజాభూమిప్రతినిధి - గూడూరు

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కొండగుంట గ్రామంలో 'కోటి సంతకాల 'సేకరణ' కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మేరీగా మురళీధర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. పల్లె ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని, ప్రభుత్వానికి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.

**ప్రజా సంకల్పానికి ప్రతినిధి ప్రజల్లో చైతన్యం :** ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో పాల్గొని, తమ సంతకాలు జారీ చేశారు. "బాలల భవితవ్యానికి, సామాన్య ప్రజలకు అందుబాటులో మెడికల్ విద్య ఉండాలి" అనే అభిప్రాయాన్ని మొక్కారు. వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, "ప్రైవేట్ మెడికల్ కాలేజీల ఖర్చులు సామాన్య ప్రజలకు మితిమీరినవి. అందుకే ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు వంది అత్యవసరం" అని వివరించారు.

**కార్యక్రమానికి విశేష స్పందన :** గ్రామస్థులు, సంబంధిత మండలాల నాయకులు, వివిధ వయస్సుల ప్రజలు, యువత కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. పెద్దలు, మహిళలు, విద్యార్థులు ఉత్సాహంగా ముందచ్చారు. ప్రభుత్వానికి ప్రజా ఒత్తడి పెంచాలనే లక్ష్యంతో కోటి సంతకాల సేకరణ కార్యాచరణ ప్రారంభమైంది.

**భావితరాల కోసం ప్రయత్నం :** వైఎస్ఆర్ పార్టీ నాయకత్వం విశ్వాసంగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తోంది. పిల్లల భవిష్యత్తు కోసం, ప్రభుత్వ పై ఒత్తిడిని పెంచేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

## పేదలకు అన్నదానం



ప్రజాభూమి ప్రతినిధి నగరి:

మాజీ మంత్రి ఆర్కేరోజా పుట్టినరోజు వేడుకలను మున్సిపల్, మండల పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండు ప్రాంగణంలోని మహానేత వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఆర్కేరోజా సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. మహానేత విగ్రహానికి పూలదండ వేసి అనంతరం పుట్టినరోజు కేక్ కట్‌చేసి నాయకులకు, కార్యకర్తలకు పంచారు. అనంతరం బస్టాండు ప్రాంగణంలో 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నగరి మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, పట్టణపార్టీ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ కమిటీ, అనుబంధ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక సేవలోను ముందడుగు వేయాలి

ప్రజాభూమి ప్రతినిధి నగరి:

వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సామాజికసేవ వైపు ముందడుగు వేయాలని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామచంద్రన్ అన్నారు. కేవీకే మైదానంలో ఏర్పాటచేసిన వాకర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం నిమిత్తం ప్రతిరోజు వాకింగ్ చేయడంతో పాటు పలువురికి వాకింగ్ వలన కలిగే ప్రయోజనాలను తెలిపి వాకింగ్ చేయిస్తున్నామన్నారు. అసోసియేషన్ ద్వారా తరచూ సమావేశాలు నిర్వహించి ఆరోగ్యపరమైన సలహాలు ఇవ్వడం జరుగుతోందన్నారు. వాకింగ్ అసోసియేషన్ సభ్యులు సామాజిక సేవలోను ముందడుగువేయాలన్నారు. అందరి సహకారంతో అప్పుడప్పుడూ వైద్యశిబిరాలు ఏర్పాటచేసి ఉచిత వైద్యసేవలు అందించడం, విద్యార్థులకు సహకారం అందించడం, మొక్కలు నాటడం లాంటి సామాజిక సేవలోను చొరవచూపాలన్నారు. ఈ సందర్భంగా దేశమ్మ దేవాలయ కమిటీ సభ్యునిగా నియమితులైన వాకర్స్ సభ్యులు సోమసుందరంను అసోసియేషన్వారు సత్కరించారు.



# గంగ హారతి పూర్తికాగానే.. స్వర్ణముఖి నీరు కాలువల్లోకి!

- శ్రీకాళహస్తి పట్టణంలో స్వర్ణముఖి నీటి నిర్వహణపై ప్రశ్నలు
- గంగా హారతి పూర్తికాగానే గేట్లు ఎత్తివేత నీరు చెంబెడు కాలువలో వృధా
- భక్తులు స్థానికుల ఆశలు విరిగిపోవడమేనా?

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తిలో బుధవారం నిర్వహించే గంగా హారతి కార్యక్రమం ప్రజల్లో భక్తి విభ్రాంతిని కలిగించే అద్భుత దృశ్యం. ఈ కార్యక్రమం కోసం స్వర్ణముఖి నదిలో నీటిని నిలువ ఉంచే అధికారులు, హారతి పూర్తికాగానే గేట్లు ఎత్తివేసి ఆ నీటిని మొత్తం చెంబెడు కాలువకు మళ్లించడం పట్టణవాసుల్లో అసంతృప్తిని పెంచుతుంది. వివరాలకు వెళ్తే స్వర్ణముఖి నదిలో నీరు నిల్వ ఉండడం వల్ల చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే భక్తులు, దర్శనార్థులు ఎంతో సంతోషంగా చూశాక వెళ్లే దృశ్యాలు ఎన్నో. నది నిండినప్పుడే శ్రీకాళహస్తి ప్రత్యేకత మరింతగా కనిపిస్తుంది. పైగా పట్టణంలో ఉన్న బోర్లు, బావుల్లోకు కూడా పుష్కలంగా నీళ్లు చేరి ప్రజలకు ఉపశమనంగా ఉండే అవకాశం ఉంది. ఈ



నేపథ్యంలో గంగా హారతి ముగిసిన వెంటనే గేట్లు ఎత్తివేసి నీటిని వృథాగా చెంబెడు కాలువకు వదిలేయడం స్థానికులకు అర్థం కాని అంశంగా మారింది. పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు హారతి రోజున నీరు నిలువ ఉంచగలిగే అధికారులు, భక్తుల కోసం, పట్టణ అందం కోసం, భూగర్భ జలాల పెరుగుదల కోసం రెండు మూడు రోజులు ఎందుకు నిలువ ఉంచలేరు. నది నిండుగా ఉండటం మాకు ఆనందమే కాదు, అవసరమూ అయితే ఎందుకు ఈ నిర్లక్ష్యం ప్రజల్లో ఈ సందేహాలు పెరుగుతున్న వేళ, స్వర్ణముఖి నది నీటి నిర్వహణపై సంబంధిత విభాగాలు స్పష్టత ఇవ్వాలని పట్టణవాసులు కోరుతున్నారు...

# మాజి టిటిడి విజిలెన్స్ అధికారి మృతిపై పలు అనుమానాలు

## వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ చీకటి చరిత్రను మరోసారి గుర్తు చేస్తోంది - సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమిబ్యూరో – తిరుపతి




సాక్షులను అంతం చేసే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాత పద్ధతిపై నిజమైన విచారణ జరిపించాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ డిమాండ్ చేశారు.?తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి కేసులో కీలకంగా ఉన్న మాజీ విజిలెన్స్ అధికారి వై.సతీష్ కుమార్ అనుమానాస్పద మృతిపై వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ చీకటి చరిత్రను మరోసారి గుర్తు చేస్తోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా. నెలవల విజయశ్రీ ఆరోపించారు.సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సాక్షులు అడ్డుగా ఉన్నారని భావించినప్పుడు వారిని అంతం చేయడమనేది వైసీపీకి పాత అలవాటని గుర్తు చేశారు.గతంలో పరిటాల రవి హత్య,మాజీ మంత్రి వై.ఎస్. వివేకానంద రెడ్డి హత్య ఉదంతాలలో సాక్ష్యాధారాలను అణచివేయడానికి, కేసులను తప్పుదోవ పట్టించడానికి జరిగిన ప్రయత్నాలను రాష్ట్ర ప్రజలు ఎవరూ మర్చిపోలేదన్నారు. ప్రస్తుతం అదే పద్ధతిని టీటీడీ పరకామణి అవినీతి కేసులో వైసీపీ వారు అనుసరిస్తున్నారని అన్నారు. అవినీతిని బయటపెట్టిన సతీష్ కుమార్ అనుమానాస్పద స్థితిలో బలితీసుకున్నారని తెలిపారు.ఇది సాధారణ మృతి కాదని,కేసును నీరుగార్చే ప్రయత్నంలో జరిగిన రాజకీయ హత్య అని తమకు బలమైన అనుమానం ఉందని అన్నారు.సతీష్ కుమార్ మృతిని సైతం అధికార పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ మీదకు నెట్టడానికి, బురద జల్లడానికి ప్రయత్నం చేస్తారన్నారు.కానీ ఆ అబద్ధపు ప్రచారాలను రాష్ట్ర ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.నిజమైన విచారణ జరిపితే ఈ చీకటి పనులు చేసిన వారి నిజ స్వరూపం బయటపడుతుందని డిమాండ్ చేశారు. టీటీడీ పవిత్రతను కాపాడటానికి,అలాగే సతీష్ కుమార్ మృతికి న్యాయం జరగాలంటే,ఈ మొత్తం వ్యవహారంపై నిష్పక్షపాత విచారణకు తక్షణమే ఆదేశించాలని డా.నెలవల విజయశ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే తోపాటు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, తిరుపతి మాజి ఎమ్మెల్యే సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ తెలుగుదేశం తిరుపతి జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, సత్యవేడు తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లాం గ్రామంలో కార్తీక దీపోత్సవ మహోత్సవం


## ఆలయ చైర్మన్ కామిరెడ్డి మునిశేఖర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

లితిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని మల్లం గ్రామంలో ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక బహుళ అమావాస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నాయి అని ఆలయ చైర్మన్ మునిశేఖర్ రెడ్డి తెలిపారు.మునిశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కార్తీక అమావాస్య బుధవారం సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి ప్రమిదల జ్యోతిర్లింగార్చన మహోత్సవం నిర్వహించబడుతుంది. తదనంతరం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, కామాక్షి దేవి సమేత కోమలేశ్వర స్వామి వారికి శాంతి కళ్యాణము, పుష్పయాగము, సైకత, మరకత లింగ, సాలగ్రామ అభిషేకాలు జరగనున్నాయి.దీపోత్సవంలో భాగంగా స్వామివారి కోనేరులో దీపాలను వదిలి భక్తులు కార్తీక మాస పుణ్యఫలం పొందనున్నారు. ఈ కార్యక్రమాలకు హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ మహోత్సవం ద్వారా స్వామివారి కృపాకటాక్షాలు పొందే అద్భుతమైన అవకాశం లభిస్తుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆశీర్వాదం పొందాలని తెలియజేసారు.

# త్రయంభకేశ్వర ఆలయంలో మాజీ మంత్రి ఆర్కేరోజా పూజలు



ప్రజాభూమి ప్రతినిధి నగరి:

మహారాష్ట్ర త్రయంభేశ్వర ఆలయంలో మాజీ మంత్రి ఆర్కేరోజా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టిన రోజు సందర్భంగా ఆమె తన భర్త ఆర్కే సెల్వమణి, కుమారుడు కృష్ణకౌశిక్‌తో పాటు త్రయంభకేశ్వర జ్యోతిర్లింగ దర్శనం చేసుకున్నారు.

# పూరిల్లు దగ్ధమైన బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన వైస్ చైర్మన్ షేక్ రఫీ



ప్రజాభూమిప్రతినిధి – నాయుడుపేటటౌన్

నాయుడుపేట పట్టణంలోని లోతువాని గుంట లో ఆదివారం గ్యాస్ సిలిండర్ పేలి పూరిల్లు దగ్ధమైన బాధితురాలు సుబ్బమ్మకు నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సోమవారం ఆయన స్థానిక టిడిపి నేతలతో కలిసి లోతు వానిగుంట లోని బాదితురాలు నివాసానికి చేరుకుని దగ్ధమైన పూరిల్లు ను పరిశీలించారు. అనంతరం తన వంతు సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు.గ్యాస్ సిలిండర్ పేలడంతో సుబ్బమ్మ ఇల్లు పూర్తిగా,పక్కనే ఉన్న రవణమ్మ పాక్షికంగా దగ్ధ మవడాన్ని పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ వారికి పక్కా ఇళ్లు మంజూరు చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వినుకొండ ధనంజయ, కె.శ్రీనివాసులు,గుంటూరు లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# జగ్గరాజుపల్లిలో స్మశానానికి దారిమార్పు.. గ్రామస్తుల తీవ్ర ఇబ్బందులు

## - 116/2 స్థలంలో కంచె వేసి దారి మూసేసిన పట్టాదారు

## నెలరోజులుగా అధికారుల నిశ్శబ్దం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్ :

మండలం ఇనగలూరు రెవెన్యూ పరిధిలోని జగ్గరాజుపల్లి పంచాయతీలో స్మశానానికి వెళ్లే దారి సమస్య గ్రామస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామం ఏర్పడిన నాటి నుంచి స్మశానం, పశువుల రాకపోకలు, ప్రజలు తిరిగే సాధారణ దారిగా ఉపయోగపడుతున్న మార్గాన్ని ఇటీవల 116/2 సర్వే స్థలాన్ని ఆక్రమించుకున్న పట్టాదారు నా భూమి అంటూ కంచె వేయడంతో ఆ మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దారి లేక నెలరోజులుగా అంత్యక్రియలు, పశువుల రాకపోకలతో సహా గ్రామంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యను స్థానికంగా ఉన్న టిడిపి సీనియర్ నాయకుడు పాపి రెడ్డికి వివరించినా పరిష్కారానికి ఎలాంటి చొరవ కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్తుల ఆరోపణల ప్రకారం, పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు, సచివాలయ సిబ్బంది సమస్యను గుర్తించినప్పటికీ పరిష్కారంలో పాల్గొనకుండా మౌనంగా ఉన్నట్లు తెలుస్తోంది. నెలరోజులుగా కొనసాగుతున్న ఈ సమస్యపై స్పందన లేకపోవడంతో గ్రామస్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జగ్గరాజుపల్లి ప్రజల అభ్యర్థన ఏమిటంటే మా గ్రామ సమస్యను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ప్రజల కోరుతున్నారు...



# ఆర్ అండ్ బి రోడ్ లో బోరు పక్కరైతు పొలంలోకి దారి లేకుండా చేసిన ఓ రైతు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

చిట్టమూరు మండలం తాడివేడు రెవెన్యూలో వ్యవసాయ పొలంలోకి పోవాలంటే దారి లేదు ఉన్న ఆర్ అండ్ బి రహదారిని సుమారు 9 సెంట్లు పంట పొలంలోకి కలిపేసుకున్నారు ఆ రహదారి లేనందున పక్క వారితో పాటు నాట్లు వేసుకోవాల్సి పరిస్థితి ఏర్పడిందని పక్క పొలంలోకి రహదారి కావాలంటే 9 సెంట్లు అవసరం లేదు 3 సెంట్లు సరిపోతుందని ఆ పక్క రైతు తెలియజేశారు ఈ తొమ్మిది సెంట్లలో నే బోరు వేసి ఉన్నారు దారి ఇచ్చినందున తీర్చుకున్న రైతుకు నష్టం ఏమీ లేదు ఈ రహదారి ఏర్పడినట్లయితే సుమారు 50 ఎకరాల రైతులు ఈ మార్గాన పొలాల్లోకి ప్రవేశించవచ్చు అని అవకాశం ఉన్నందున ఆ రైతు అడుగుచున్నారు లేనివారు ఎలాగూ ఒకరు పొలం మీద ఒకరు పోతూ వస్తూ ఉంటారు ఉన్న అవకాశం ఎందుకు పోగొట్టుకోవాలని పక్క రైతులు తెలియజేశారు.పక్క రైతు వీఆర్వో మరియు విలేజ్ సర్వేయర్ తో కొలిపించి సర్వే రాయిని ఏర్పాటు చేశారు ప్రస్తుతం దాన్ని పీకి పడేశారు మాకు పొలం కు వెళ్ళటానికి దారి లేక ఇబ్బందులు పడుతున్నాము అని రెవెన్యూ అధికారులు స్పందించి ఈ రహదారిని ఏర్పరచినట్లయితే టాక్టర్ల ద్వారా మట్టి తోలుకుంటామని, మాకు పొలం లోకి వెళ్ళటానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉంటుంది అని తెలియజేశారు.

# చిట్టమూరు లో ఘనంగా అయ్యప్ప స్వామి 18 మెట్ల పడిపూజ

## మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు

కేరళ రాష్ట్రంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శబరిమలై అయ్యప్ప స్వామి ఆదివారం 18 మెట్లు పడి పూజ మహోరీత్సవం సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మాల దరించిన ప్రతి స్వాములను ఆహ్వానించి ఘనంగా పూజ పడి పూజ నిర్వహించారు. తిరుపతి జిల్లా చిట్టమూరు కిషోర్ నాయుడు ఇంటి ఆవరణం లో గురుస్వామి కత్తి మోహన్ రావు ఆధ్వర్యంలో మెట్ల పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామికి కర్పూర హారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు అనంతరం ఆలయంలో స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణు ఘోషను అయ్యప్ప భక్తులు పూజను ఏర్పాటు చేసుకొని కర్పూర హారతులతో అయ్యప్ప పాటలను పడుకున్నారు.. ఈ పూజా కార్యక్రమానికి మాల ధరించిన కన్య స్వాములు, కత్తి స్వాములు,గంట స్వాములు, గురు స్వాములు ఇచ్చేశారు. ముందుగా అయ్యప్ప స్వామి, వినాయక స్వామి, సుబ్రహ్మణ్యం స్వాములను పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములకు ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయంలోని వంటలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు కత్తి మోహన్ రావు, రాజేష్ రెడ్డి, సునీల్ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, కస్తూరయ్య, జనార్దన్ రెడ్డి, చిన్నరావు, అయ్యప్ప స్వాములు, మహిళలు పిల్లలు పాల్గొన్నారు..



# అభయ శంకరుని ఆలయం లో ఘనంగా కార్తీక సోమవారం పూజలు



ప్రజాభూమిప్రతినిధి – సూళ్లూరుపేట

సూళ్లూరుపేట పట్టణం లోని బస్టాండ్ కు సమీపం లోని అభయ శంకరుని ఆలయం లో కార్తీక మాసం చివరి సోమవారం ను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు,వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్ పర్యవేక్షణలో పరమశివునికి అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేక పుష్పాలంకారణాలు నవజ్యోతుల హారతులిచ్చారు, ఇక్కడ జరిగిన పూజల్లో సి ఐ మురళీకృష్ణ ,తడ ఎస్సై కొండప్ప నాయుడు పాల్గొని పరమేశ్వరునికి పూజలు చేశారు , ఈ సందర్భముగా భక్తులకు అన్నప్రసాదాలు కూడా పంచిపెట్టారు.పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయ ఆవరణం లో జ్యోతులు వెలిగించి కార్తీక దీపం పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

# నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించండి

## మంత్రిని కలసిన జనసేన నేత పోకలజనార్ధన్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

కూటమి ప్రభుత్వంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయ పాలకమండలిలలో తనకు అవకాశం కల్పించాలని చిత్తూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు పోకల జనార్ధన్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం.రామనారాయణ రెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి రామనారాయణ రెడ్డి శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేసిన సమయంలో శ్రీపద్మావతి అతిధి గృహంలో జనసేన పార్టీ నేత పోకల జనార్ధన్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రితో పాటు శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనేందుకు పోకల.జనార్ధన్ కూడా వెళ్లారు. తాను జనసేన పార్టీ ప్రారంభించినప్పటి నుంచి ఉమ్మడి జిల్లాలో పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశానని చెప్పారు. పోకల.జనార్ధన్ మంచి క్రమశిక్షణ గల నాయకుడని రాబోయే రోజులలో ప్రకటించే దేవాలయాల పాలకమండలిలలో కూటమి ప్రభుత్వంలో భాగంగా చోటు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. తనకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పిస్తే జీవితాంతం ప్రభుత్వానికి రుణపడి ఉంటానని చెప్పారు...

# రామాపురం గిరిజనులకు భూ పట్టాలు ఇవ్వాలి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం చిల్లమూరు రెవెన్యూ లెక్కదాకలలో రామాపురం గిరిజనులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టరేట్ లో అర్జీ ఇవ్వడమైనది.ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ.. రామాపురం గిరిజనులకు 1986 లో 25 మందికి సర్వే నంబరు 268లో డీ.కె.టి.పట్టాలు ఇవ్వడమైనది. ఈ భూములలో గిరిజనులు వర్ష దార పంటలు వేసుకొని జీవిస్తున్నారు. రీ సర్వేలో గిరిజనుల భూముల రికార్డుల్లో పేర్లు లేకుండా పోయినవి. గిరిజనులకు తక్షణమే రెవెన్యూ రికార్డులు పరిశీలించి వారికే డీ.కె.టి.భూముల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. తరువాత జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులకి అర్జీ ఇవ్వడమైనది. తక్షణమే స్పందించి గిరిజనులకు భూములు పరిశీలించి సర్వే చేసి గిరిజనులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాపురం గిరిజనులు వేణు, విద్యమ్మ, రమణమ్మ, వెంకటలక్ష్మి, అంకమ్మ, ముత్యాలమ్మ, అన్నెమ్మ, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు...

# భక్తిశ్రద్ధలతో గుండాల గంగమ్మ కు ప్రత్యేక అభిషేకం అలంకరణ పూజలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ దుర్గ సముద్రం పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీలో వెలసిన గుండాల గంగమ్మ కు కార్తీక వనభోజనాలు సందర్భంగా కామసాని నరసింహా రెడ్డి– రత్నం దంపతులచే పూజా సామాగ్రి ని భక్తితో ఆలయం వద్దకు తీసుకు వచ్చారు అదేవిధంగా కార్తీక మాసం ప్రారంభోత్సవ రోజున అమ్మవారిని వివిధ అభిషేక పూజా సామాగ్రి తో పసుపు కుంకుమ,గంధం,పాలు పెరుగు, తేనె, నెయ్యితో కూడిన పంచామృతంతో ప్రధాన అర్చకులు శ్రీరామ అయ్యంగార్ అష్టోత్తర మంత్రాలతో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కార్యనిర్వహకులు కామసాని నరసింహా రెడ్డి కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా ఆమెకు అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆశీస్సులతో పాటు,కార్తీక ఉత్సవాల్లో భాగంగా నాల్గో సోమవారం పురస్కరించుకొని అమ్మలగన్న అమ్మ గుండాల గంగమ్మ కు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు అన్నదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా కుమార్తె హారిక పుట్టినరోజు సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసినట్లు అదేవిధంగా దేవాలయం ఎదుట అన్నదానం చేసామని నా బిడ్డ ను కాలనీ వాసులు ఆశీర్వాదాలు అందించాలని కోరుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గ్రంథాలయ వారోత్సవాలలో బాల బాలికలకు వ్యాసరచన పోటీలు



నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ఆరు, ఏడు తరగతుల బాల బాలికలకు జాతీయ నాయకుల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి ప్రసాద్ తెలిపారు. ఈ వ్యాసరచన పోటీల్లో 40 మంది బాల బాలికలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధర్, సురేంద్ర, గ్రంథాలయ అధికారి జి.ప్రసాద్ పాల్గొన్నారు. కాగా వ్యాసరచన పోటీల్లో విజేతలైన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజైన 20వ తేదీ బహుమతి ప్రధానం జరుగుతుందని గ్రంథాలయ అధికారి అన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీకసోమవారం ప్రదోష పూజలు



నాగలాపురం: ప్రజా భూమి ప్రతినిధి

నాగలాపురం మండలం సురుటుపల్లి లోని శ్రీ పల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో కార్తీక సోమవారం త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి ప్రదోష అభిషేక పూజలు భక్తిశ్రద్ధలతో జరిగింది. నందీశ్వరునికి పాలు పెరుగు తేనె కొబ్బరి నీరు చందనంతో అభిషేకాలు చేశారు. భక్తులు సమర్పించిన పచ్చగడ్డి, వివిధ రకాల పుష్పాలు, పండ్లతో నందీశ్వరుని సుందరంగా అలంకరించారు. ఆలయ చైర్మన్ పద్మనాభ రాజు పర్యవేక్షణలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలు మహా హారతులు అందించారు. అనంతరం శివపార్వతుల ఉత్సవమూర్తులను సుందరంగా అలంకరించి నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. భక్తులు శివనామ స్మరణ చేస్తూ ఆలయ ప్రదక్షిణగా స్వామి అమ్మవార్లను ఊరేగించారు. భక్తులు భారీగా తరలివచ్చి దర్శించుకున్నారు. భక్తులకు పలు రకాల ప్రసాదాలు వినియోగం చేశారు. ఆలయం వద్ద ఏర్పాట్లను ఆలయ ఈవో లత పర్యవేక్షించారు. ఆలయ చైర్మన్ పద్మ నాభ రాజు, బోర్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నవ్యాంధ్రకు నూతన శకం ఆరంభం సీఐఐతో శ్రీకారం

**ఫలించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. మంత్రి నారా లోకేష్ కృషి...**
**భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**
**విశాఖ కేంద్రంగా వరాల వాన...ఐటీ సెక్టార్ కు కొత్త ఊపిరి**
**సీఐఐ సమ్మిట్ సక్సెస్ .. పెట్టుబడిదారులకు స్వర్గ ధామం ఆంధ్ర ప్రదేశ్**



ప్రజాభూమి ప్రతినిధి,టెక్కలి:
ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను మార్చే చారిత్రాత్మక వేదికగా విజయవంతంగా పూర్తైన విశాఖ CII సమ్మిట్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభివర్ణించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి వర్యులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడుల హబ్‌గా మార్చాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి నారా లోకేష్ చేపట్టిన వ్యూహాత్మక కృషికి ఈ సదస్సు ప్రత్యక్ష ఫలితమని తెలిపారు. గత ఐదేళ్లలో విధ్వంసకర విధానాలతో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ప్రధాన కంపెనీలు కూడా, కొత్త ప్రభుత్వంలోని స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పద్ధతులకు ఆకర్షితులై తిరిగి ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. రెండు రోజుల్లోనే భారీ ఎత్తున పెట్టుబడులు రావడం, 613 ఒప్పందాల ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై పెట్టుబడిదారుల విశ్వాసాన్ని చాటుతున్నాయని అన్నారు. సదస్సు మొదలుకాకముందే రూ.3.65 లక్షల కోట్ల కొత్త పెట్టుబడులు రావడం, 35 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్రంపై పెరుగు తున్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొ న్నారు. తొలి రోజు ఒక్కరోజే ₹8.26 లక్షల కోట్ల భారీ ఒప్పందాలు నమోద వడం చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి మళ్లీ ట్రాక్ పైకి వచ్చిందని అచ్చెన్నా యుడు అన్నారు. పెట్టుబడులు ఒకే ప్రాంతంలో కేంద్రీకృతం కాకుండా—రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో సమానంగా విస్తరించేలా ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. పవర్, డ్రోన్స్, రీన్యూవబుల్ ఎనర్జీ, టెక్స్‌టైల్స్ రంగాల్లో రాయలసీమ వేగంగా ఎదుగుతుండగా, కోస్తాం ధ్రలో క్వాంటం, ఆక్వా, పెట్రో, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటి, ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో ఘన అభివృద్ధి జరుగుతోంద న్నారు. ప్రతి జిల్లాకు ప్రాధాన్యం, ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు—ఇవే నిజమైన వికేంద్రీకరణ లక్ష్యాలని మంత్రి స్పష్టం చేశారు. “సదస్సు విశాఖలో జరిగినా... పెట్టుబడులు మాత్రం యావత్ రాష్ట్రాన్ని కవర్ చేశాయి. ఈ పెట్టుబడుల సునామీతో ఆంధ్రప్రదేశ్ మళ్లీ భారతదేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా నిలుస్తుంది,” అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కార్తీక మాస పూజలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:
కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకుని ఒంటిమిట్ట, సిద్ధవటం, మండలంలోని శైవ క్షేత్రాలు శివనామస్మరణంతో మారు మ్రోగాయి.లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజయ్య స్వామి కోన,కపర్థీశ్వర స్వామి కోన, జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయం, మాధవరం-1 గ్రామపంచాయతీ లో శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఆయా ఆలయ అర్చకులు స్వామి వారికి రుద్రాభిషేకం పంచామృతం అభిషేకం,అర్చనలు పూజలు నిర వ్వహించారు. భ క్తులు వేకువజాము నుంచే విచ్చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.4 వారాల పాటు ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.



# దళారుల వద్ద పత్తి అమ్మి నష్టపోవద్దు


**సిసిఐ కేంద్రాల వద్దనే పత్తి అమ్మకాలు చేయండి**
**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**
**తిరుమలగిరి లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట , ప్రజాభూమి ప్రతినిధి
రైతులు దళారుల వద్ద పత్తి అమ్మి నష్ట పోవద్దని సిసిఐ కేంద్రం వద్ద పత్తి అమ్మకాలు చేయాలని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కోరారు.జగ్గయ్యపేట నియోజకవర్గంలోని తిరుమలగిరి గ్రామంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే రాజగోపాల్ గతంలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కారణంగా పత్తి విక్రయంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను వివరించారు. రైతుల విజ్ఞప్తిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్ సంబంధిత మంత్రి కింజరపు అచ్చం నాయుడు తో మాట్లాడి, పత్తి ధరను రూ. 8110గా నిర్ణయింపజేయడం లో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం రైతులు ఎటువంటి దళారులు లేకుండా, పూర్తిగా పారదర్శకంగా ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ధరకే పత్తిని విక్రయించే అవకాశం కల్పించబడింది._గతంలో సీసీఐ వద్ద పత్తి అమ్మాలంటే రైతులు గుంటూరు వరకూ వెళ్లాల్సి వచ్చేది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సీసీఐ అధికారులతో మాట్లాడి, ఎల్ టు కేటగిరీని ఎల్ వన్ గా మార్పించడంతో, రైతుల రవాణా ఖర్చు తగ్గి, సమయం ఆదా అయ్యేలా చేశారు.ఈ కీలక చర్యలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి మరియు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారి సత్యనారాయణ ప్రసాద్, డి సి కెనాల్ వైస్ చైర్మన్ మన్నే నారాయణరావు, దర్శి విజయ నరసింహారావు, గుమ్మ మధు, గండు కిషోర్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వరుడిగా దర్శనమిచ్చిన శ్రీ దుర్గా గవిమల్లేశ్వర స్వామి

ప్రజాభూమి, వేంపల్లె



కార్తీకమాసం 4వ సోమవారం సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ దుర్గా గవి మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు దుర్భాక ప్రసాద్ శర్మ నేతృత్వంలో స్వామి వారికి అభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ ఛైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ తెలిపారు. విభూదితో స్వామివారిని బసవేశ్వరుడిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఆలయ ధ్వజ స్తంభం ఆవరణలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ ప్రాంగణం శివ నామస్మరణతో మారుమ్రోగింది. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## "కవిసమ్మేళనం" లో పాల్గొన్న ధర్మవరం కవి ఎల్. ప్రఫుల్ల చంద్ర కు సన్మానం!

ప్రజాభూమి, ధర్మవరం



గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ గ్రంథాలయం లో సోమవారం కవి సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ రచయిత కవి, గుర్రం జాషువా అవార్డు గ్రహీత ఎల్. ప్రఫుల్ల చంద్ర పాల్గొని గ్రంథాల యాలు విజ్ఞాన నిలయాలు అంటూ కవిత వినిపించి రంజింప జేశారు. ఈ కార్యక్రమం లో మహిళా లైబ్రరియన్ అంజలి సౌభాగ్య వతి, పాల్గొని కవులు నక్కల వెంకటేష్,కాకుమాను రవీంద్ర, గాయకుడు జె. నాగరాజు ఆహ్వానించి కవి సమ్మేళనం విజయవంతం చేసారు. ఇంకా ఈ కార్యక్రమం లో రాము, రమణ నాయక్, గంగాధర్, సరస్వతమ్మ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.కవి సమ్మేళనం సందర్భంగా తనను కవులను సత్కరించిన ధర్మవరం ప్రభుత్వ గ్రంథాలయం అధికారిని అంజలి సౌభాగ్యవతి కి కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు




**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ**
**- నందిగామ పత్తి కొనుగోలు కేంద్రం పరిశీలన**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ(నందిగామ):
పత్తి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు చేపడుతున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ చెప్పారు. సోమవారం నందిగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రారంభమైన పత్తి కొనుగోలు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... 2025 -26 పత్తి సీజన్ కు కేంద్ర ప్రభుత్వం 8,110 రూపాయల కనీస మద్దతు ధరను నిర్ణయించిందని చెప్పారు. తేమశాతం 8, అంతకన్నా తక్కువ ఉన్న పత్తికి ఈ ధర లభిస్తుందని చెప్పారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు పెరిగిన ప్రతి శాతానికి ఒక శాతం చొప్పున మద్దతు ధర తగ్గుతుందని చెప్పారు. పత్తి అమ్మకానికి రైతు సేవ కేంద్రానికి ఆధార్, పట్టాదారు పాసుపుస్తకంతో వెళ్లి నమోదు చేసుకోవాలని సూచించారు. "కపాస్ కిసాన్" యాప్ ద్వారా పత్తి అమ్మకం స్లాట్ బుక్ చేసుకోవచ్చని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు సుమారు 400 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఈ కార్య క్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మార్కెటింగ్ శాఖ ప్రాంతీయ సంచాలకులు (ఆర్జెడి) కే. శ్రీనివాసరావు, ఏడి డి.రాజాబాబు, సిసిఐ కొనుగోలు దారు ఎం.వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలపై ప్రత్యేకంగా దృష్టిసారించండి

- పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్లపై అవగాహన పెంపొందించండి
- పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దిష్ట సమయంలో పరిష్కరించాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే అర్జీలను నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని.. ముఖ్యంగా రెవెన్యూ శాఖ అర్జీలపై ప్రత్యేకంగాదృష్టి సారించాలని ఎన్టీఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం జేసీ ఇలక్కియ మాట్లాడుతూ.... పట్టాదారు పాస్ పుస్తకాలు, మ్యుటేషన్ సేవలు పారదర్శకంగా అందించాలని, అవగాహన కల్పించాలని చెప్పారు. ఫ్లోచార్టు ప్రకారం దరఖాస్తుల ప్రక్రియ గ్రామ సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ల నుంచి ప్రారంభమయ్యేలా డివిజన్, మండల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా, పూర్తి పారదర్శకంగా ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, అదే సమయంలో అర్జీదారుడికి సంతృప్తికర పరిష్కారం లభించేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు.

పీజీఆర్ఎస్‌కు 160 అర్జీలు: సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు మొత్తం 160 అర్జీలు అందాయి. ఇందులో రెవెన్యూ శాఖకు 50 అర్జీలు వచ్చాయి. పోలీస్ శాఖకు 23, విభిన్న ప్రతిభావంతుల శాఖకు 13, పంచాయతీరాజ్‌కు 12, పురపాలక శాఖకు 11 అర్జీలు రాగా విద్య, డీఆర్‌డీఏ విభాగాలకు తొమ్మిది చొప్పున అర్జీలు వచ్చాయి. ఆరోగ్య శాఖకు 6, సర్వేకు 4, విద్యుత్ శాఖకు 4, కళాశాల విద్యకు 3, గృహ నిర్మాణం 2, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్‌కు 2 అర్జీలు రాగా వివిధ శాఖలకు సంబంధించి 12 అర్జీలు వచ్చాయి.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం. లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కే. కన్నమ నాయుడు, గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి జి.జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# నారేపల్లెలో బండలాగుడు పోటీలు

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీభూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల
వేముల మండలం నారేపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ మోపూరి భైరవేశ్వర స్వామి దేవస్థానం కార్తీక మాసం సందర్భంగా, గ్రామీణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎద్దుల బండ లాగుడు పోటీలు చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, జడ్పిటిసి లతా రెడ్డి హాజరై పోటీలను ప్రారంభిం చారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు కేవలం ఉమ్మడి కడప జిల్లా నుంచే కాక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల లోని వివిధ జిల్లాల నుంచి ఎద్దులు తరలి వచ్చాయి.పోటీదారులు ఉత్సాహంగా పాల్గొ ని తమ ఎద్దుల జట్ల సామర్థ్యాన్ని ప్రదర్శిం చారు. ప్రేక్షకులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడు తూ గ్రామీణ క్రీడలు మన పూర్వీ కుల వారసత్వం అన్నారు. రైతు సోదరుల శ్రమ, వారి జీవన విధానం, పశుసంవర్ధన పట్ల ప్రేమను ప్రపం చానికి పరిచయం చేసే కార్యక్రమాలు ఇటు వంటి పోటీలుఇలాంటి సాంప్రదాయ ఉత్స వాలు గ్రామా ల్లో తరతరాలకు నిలిచి ఉండా లి అని అన్నారు. అంతకుముందుగా వారు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందు కున్నారు. కమిటీ సభ్యులు వారికి ఘన స్వాగతం పలికి దుశ్శాలువాలతో, పూల హా రాలతో సత్కరిం చారు.ఈ కార్యక్రమంలో కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జా మైసూరా రెడ్డి , తాళ్ళపల్లి వెంకటేశ్వర రెడ్డి ,ఓబులరెడ్డి శ్రీనివాసుల రెడ్డి , చంద్ర, ముచ్చుమర్రి మహేష్ తది తరులు పాల్గొన్నారు.



## వందేమాతరం" చిత్ర రూప ప్రదర్శన అద్భుతం: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏర్పాటుచేసిన చిత్ర రూప ప్రదర్శన అద్భుతంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు.స్థానిక కలెక్టరేట్ లో వందేమాతరం చిత్ర రూప ప్రదర్శన ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర సమరానికి స్ఫూర్తినిచ్చిన వందేమాతర గేయాన్ని చిత్ర రూపంలో తీసుకురావటం అభినందనీయమన్నారు. భారతజాతికి స్వాతంత్ర నినాదమైన "వందేమాతరం" సారాంశాన్ని చిత్రరూపం ద్వారా యువతకు సులభంగా తెలియజేయవచ్చున్నారు. వందేమాతరంలోని భావం మన సంస్కృతిని ప్రతిబింబిస్తుందని, నిత్యస్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. సృజనాత్మకతతో చిత్రాలను రూపొందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావును కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాసరావు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# శివనామస్మరణతో మార్మోగుతున్న శైవక్షేత్రాలు

## కార్తీక దీపాలు వెలిగించిన మహిళలు

ప్రజాభూమి,పులివెందుల
కార్తీక మాసోత్సవాలలో భాగంగా చివరి కార్తీక సోమవారం శివనామస్మరణతో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.



తెల్లవారుజామున 2గంటల నుంచి భక్తులు ఆలయాలకు వచ్చి కార్తీక దీపాలు వెలిగించారు. శివుడిని స్మరించుకుంటూ ఆలయాలలో ప్రదక్షిణలు నిర్వహించి బిల్వార్చన, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీమిట్టమల్లే శ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ఆలయ అర్చకులు శివ మనోహర్ ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. ఉదయం అభిషే కాల అనంతరం సాయంత్రం మిట్టమల్లేశ్వర స్వామిని ప్రత్యేక అలంకరించారు.

సాయంత్రం ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి,ఈఓ రమణల ఆధ్వర్యంలో రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే అమ్మవారిశాలలోని నగరేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే ఉమామహేశ్వరస్వామి బసవన్నకట్ట) ఆలయంలో వీరశైవ గురు జంగమ లింగాయతి సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా ఆకుపూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.




Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాలికకు రూ.లక్ష విరాళం

- వికాస్ ,జయ మణికాంత్ నేతృత్వంలో సేకరించిన విరాళం
- మంత్రి సుభాష్ చేతులమీదుగా బాధితు కుటుంబానికి అందుచేత.

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

వికాష్, జయ మణికాంత్ సహకారంతో, తుని హైవేపై గాయపడిన ఇషికా దయానాకు వీరు సేకరించిన విరాళం రాసన్ శ్రీ శుభసేతుల మీదుగా బాధ కుటుంబానికి అందజేశారు. తుని,హైవేపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో 8 ఏళ్ల బాలిక ఇషికా దయానా తీవ్రంగా గాయపడింది. దీంతో ఈ ఘటనపై భారత ఆహార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి సలహా కమిటీ సభ్యులు మద్దా వికాష్ , మంత్రి పిఎ పి. జయ మణికాంత్, తమ వాట్సాప్ స్టేటస్ ద్వారా ప్రజల సహకారంతో సుమారు 1,00,000 రూపాయలు విరాళాన్ని సేకరించారు. సేకరించిన విరాళాన్ని చెక్కు రూపంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ ప్రమాదం జరిగిన రోజే, మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, వాసంశెట్టి సత్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, వెంటనే స్పందించి కాకినాడ మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి, ఇషికా అత్యవసర శస్త్రచికిత్స కోసం అవసరమైన సహాయం అందించారు. దురదృష్టవశాత్తు, ఇషికా ఒక కన్ను చూపును కోల్పోయింది. ఆమెకు త్వరలో కృత్రిమ నేత్ర గోళం అమర్చడం, అలాగే ముక్కు , చెవి సంబంధిత మరిన్ని శస్త్రచికిత్సలు చేయాల్సి ఉంది. భవిష్యత్ వైద్య అవసరాలపై అవసరానికి అనుగుణంగా సహాయం అందించేందుకు సత్యం సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



వికాష్, నిధుల సేకరణలో ముఖ్య పాత్ర పోషించిన మంత్రి పిఎ జయ మణికాంత్ కి ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాన దాతలైన అరిగెల పండు, దాసరి సతీష్, కె. సుధా రమణి, నరేష్ బండ్రెడ్డి, డా. సన్యాసి పాత్రుడు, వణం ఉపేంద్రనాథ్ ,ఇతరులు సైతం సహృదయంతో ఆర్థికంగా సహకరించినందుకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంలో వికాష్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో సోషల్ మీడియాను బాధ్యతగా వాడితే ప్రాణాలను రక్షించగలమని. ఇషికా చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో, అవసరమైన సందర్భాల్లో కుటుంబానికి తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. బాలిక కుటుంబ కృతజ్ఞతలను వ్యక్తం చేసి ఈ విరాళం సేకరణలో ముందుండి సహకరించిన మద్దా వికాస్, జయ మణికాంత్, ప్రమాద సమయంలో వెంటనే స్పందించి అత్యవసర చికిత్స ఖర్చులను భరిస్తున్న వాసంశెట్టి సత్యం కి, సహృదయంతో సహకరించిన ఇతర దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ సహకారానికి ప్రోత్సాహం ఇచ్చిన మంత్రి సుభాష్ కి కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమాన్ని మంత్రి సుభాష్ అభినందించారు. తుని ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు ముందడుగు వేసిన వికాష్ , జయ మణికాంత్ యొక్క సమాజపట్ల బాధ్యతా భావాన్ని ఆయన ప్రశంసించారు. యువ నాయకులు ఈ తరహా సేవా కార్యక్రమాల్లో ముందుండటం ఎంతో ఆనందదాయకమని, ఇటువంటి సేవాభావం మరింత మంది ప్రజల్లో స్ఫూర్తిని నింపుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వికాష్ ,జయ మణికాంత్ ప్రజలకు అండగా నిలుస్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## అమలాపురం మెయిన్ కెనాల్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే ఆనందరావు



ప్రజా భూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

అమలాపురం మెయిన్ కెనాల్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నిధులతో చేపడుతున్న అమలాపురం మెయిన్ కెనాల్ అభివృద్ధి పనులను గోపవరం వద్ద పరిశీలించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ డి.వెంకటరెడ్డి నాయుడు, నీటివినియోగదారుల సంఘ సభ్యులు ఆకుల రమణ, బండారు వెంకన్న బాబు, అయితాబత్తుల రాజశేఖర్ మరియు ఇరిగేషన్ అధికారులు కె. వెంకటేశ్వరరావు ఈ ఈ, కె. శ్రీరామజనార్దన్ డి.ఈఈ ఎమ్మెల్యే ఆనందరావు వెంట ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత వల్ల అంటు వ్యాధులు ప్రబలవు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

అపరిశుభ్ర పరిసరాలు అంటువ్యాధులుకు ఆవాసాలని పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యానికి భద్రతని, సంపూర్ణ ఆరోగ్యంతో ఆనందంగా జీవించవచ్చని ఏలూరు మోతే వారి తోట పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస, అసిస్టెంట్ మలేరియా అధికారి జే గోవిందరావు సూచించారు. స్థానిక ఏలూరు మోతెవారి తోట 5వ రోడ్ లో ప్రజలకు "ఫ్రైడే డ్రై డే "పరిసరాల పరిశుభ్రత ఆచరించడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ వర్షాకాలంలో వర్షాలు అధికంగా పడడం వల్ల కీటకాలు అభివృద్ధి చెంది ముఖ్యంగా దోమలు ఈగలు ద్వారా ప్రాణాంతక వ్యాధులైన డెంగ్యూ మలేరియా అతిసారా, కామెర్లు, టైఫాయిడ్ మొదలగు అనారక సమస్యలతో బాధపడే అవకాశం ఉందని ముఖ్యంగా దోమలు పెరగకుండా ఇంటి పరుషాలు పల్లప్రాంతాలు మట్టితో పూడ్చుకోవాలని సాధారణంగా మనం వాడే తొట్టెలు డ్రమ్ములు ఓవర్ ట్యాంకులు వారానికి ఒక సారి కడిగి మూతలు పెట్టుకోవాలని తద్వారా దోమల వ్యాప్తిని అరికట్టుకోవచ్చని, మురికి కాలంలో చెత్త వేయరాదని సూచించారు అలాగే ఈగల అభివృద్ధి ఇంటి పరిసరాల్లో చెత్త పోగులు,పేడ పోగులు పెట్టరాదని అనంతరం డెంగ్యూ, మలేరియా, పోస్టర్స్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మేక శ్రీనివాసరావు, అయ్యప్ప వీరాస్వామి ఆరోగ్య కార్యకర్తలు, యూపీహెచ్సీ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రపంచ అకాల శిశు జనన దినోత్సవంపై ప్రజలకు అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

జీడిగుప్ప పి హెచ్ సి ఆధ్వర్యంలో, వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ కుమార్ నేతృత్వంలో ఈ నవంబర్ 17 ప్రపంచ అకాల శిశు జనన దినోత్సవం పై పీహెచ్సీ పరిధిలోని మొద్దుల గూడెం, రాజుపేట సబ్ సెంటర్లలో ప్రజలకు సోమవారం అవగాహన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ కుమార్ మాట్లాడుతూ అకాల శిశు జననాలు, అంటే నెలలు నిండకుండానే ప్రసవించడం దీనికి కారణం తల్లి అంటే గర్భిణీ ఆరోగ్యం, పౌష్టికాహారం లోపం, రక్తహీనత, శారీరక వ్యాయామం వంటి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం కారణంగా నెలలు నిండకుండానే బిడ్డను ప్రసవించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి 10 మంది శిశు జననాలలో, ఒకరు ఇలా నెలలు



నిండకుండానే జన్మిస్తున్నారు, తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే దీనిని నివారించవచ్చు, అందుకే గర్భం దాల్చిన నాటి నుండే తగు జాగ్రత్తలతో సరైన పౌష్టికాహారం తీసుకుంటూ రక్తహీనత లేకుండా ఆరోగ్య కేంద్రం పర్యవేక్షణలో తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని సురక్షితం చేసుకోవాలని సూచించారు. అలాగే నెలలు నిండకుండానే పుట్టిన బిడ్డకు వెంటనే ఇంకుబేషన్ సంరక్షణ, సరైన వెచ్చదనం మద్దతు అందించడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని, సాధారణ బిడ్డల్లాగానే అభివృద్ధికి వస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి సిబ్బందితో పాటు ఫిమేల్ సూపర్వైజర్ పున్నమ్మ, సి హెచ్ ఓ ఉషారాణి, ఎ ఎన్ ఎం లు వెంకటలక్ష్మి, బూబమ్మా, స్థానిక ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాలలో కార్తీక దీపకాంతులు

- కార్తీక మాసంలో ఆఖరి సోమవారం భక్తులతో కిటకిట.
- పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి క్షేత్రంలో భక్తుల రద్దీ.

ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - పవిత్ర కార్తీక మాసంలో ఆఖరి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని శైవ క్షేత్రాలన్నీ భక్త జనసంద్రంగా మారిపోయాయి. ముక్కంటిని దర్శించుకునేందుకు తరలివచ్చిన భక్త కోటితో ఓం నమఃశివాయ మంత్రం అన్ని ఆలయాలలో ప్రతిధ్వనించింది. కొత్తపేట మండలంలోని పలివెల శ్రీ ఉమాకొప్పేశ్వరస్వామి దేవాలయం (స్వయంభూ క్షేత్రం) వైభవం ఈరోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని, శివయ్యకు పంచామృతాలతో విశేష అభిషేకాలు నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. మహిళా భక్తులు భక్తి శ్రద్ధలతో ఆలయ ప్రాంగణంలో కార్తీక



దీపాలను వెలిగించి, వారి మొక్కులను తీర్చుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ ఈఓ పి.కామేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది ఎలాంటి తోపులాటలు జరగకుండా, సులువుగా దర్శనం లభించేలా ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేసి పటిష్ఠమైన సేవలు అందించారు. భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన నెలరోజుల పాటు ప్రసాద వితరణ కార్యక్రమం తోట వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిరాటంకంగా కొనసాగించారు. సాయంత్రం దీపోత్సవం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. ఈ దీపోత్సవంలో మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్న సమారాధన నిర్వహించారు.

### 24వ,25వ,26వ వార్డుల్లో మెడికల్ కాలేజు

## ప్రైవేటికరణ జీవోకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



ప్రజా భూమి ప్రతినిధి-పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణ వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వంగా గీత విశ్వనాథ్ సూచన మేరకు కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకస్తూ ఆ జీవోను రద్దు చేయాలని ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ పరిధిలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్స్ 24 వ వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు, 25వ వార్డు కౌన్సిలర్ ముమ్మిడి వెంకటలక్ష్మిసుజత, 26వ వార్డు సభ్యులు అన్ని అనుబంధ సంస్థలు కమిటీ సభ్యులు పట్టణ కమిటీ సభ్యులు వార్డ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణలో 24 వ వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు, 25వ వార్డు కౌన్సిలర్ ముమ్మిడి వెంకటలక్ష్మిసుజత, 26వ వార్డు నందు పక్షులమర్రి చెట్టు వద్ద రచ్చబండ కార్యక్రమం కోటి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముమ్మడి శీను మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి పార్టీ పోరాడుతుందని దానికి మద్దతుగా ప్రజలందరూ సంతకాలు చేసి నిరసన తెలుపుతున్నారని అన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ సెల్ మొహమ్మద్దీన్ పేద విద్యార్థులు ఎవరు మెడిసిన్ చదవలేని పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం తగు చర్యలు తీసుకునిఈ జీవోను రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి స్టేట్ గండేపల్లి బాబి,రావుల మాధవరావు పిఠాపురం పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుల,24 వ వార్డు కౌన్సిలర్ చెల్లూరి లోవరాజు, 25వ వార్డు కౌన్సిలర్ ముమ్మిడి వెంకటలక్ష్మిసుజత, 26వ వార్డు కౌన్సిలర్, కాకినాడ జిల్లా వైఎస్ఆర్సిపి మహి ళా అధ్యక్షురాలు వర్దినిడి సుజాత, వైఎస్ఆర్సి పి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోపన్న పాలెం వ్యాయామ కళాశాలలో హాకీ వర్క్ షాప్ ముగింపు కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి- దెందులూరు

స్థానిక గోపన్న పాలెం వ్యాయామ కళాశాలలో జరిగిన మూడు రోజుల హాకీ వర్క్ షాప్ సోమవారం తో ముగిసింది. ఈ సభకు డాక్టర్ ఎస్ నతానియల్ ప్రిన్సిపల్ అధ్యక్షత వహించగా క్యాడ్బరీ కంపెనీ మేనేజర్ రాజేష రామ చంద్రన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు హాకీ మీద అవగాహన కల్పించారు. అదేవిధంగా ఇంటర్నేషనల్ వాకర్స్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షులు దాసర రమేష్ బాబు విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నుంచి విచ్చేసిన హాకీ సీనియర్ కోచ్ పీటర్ దాస్ 114 మంది విద్యార్థులు హాకీ క్రీడర్



గురించి నాలుగు రోజులు హాకీ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మార్కింగ్ మరియు అఫీషియేట్ గురించి విద్యార్థులకు హాకీ క్రీడ మీద పూర్తి పట్టు వచ్చే విధంగా ట్రైనింగ్ ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమానికి డాక్టర్ వై పోలిరెడ్డి కన్వీనర్ గా వ్యవహరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ ఈశ్వర్ కుమార్ సూపర్డెంట్ పతాంజలి, జై శ్రీ పాల్గొని విజయవంతం చేశారు.

## ఆస్పా భారత్‌కు జాతీయ ఉపాధ్యక్షునిగా రాధాకృష్ణ

-రాధాకృష్ణకు సేవా రత్న అవార్డు



ప్రజా భూమి ప్రతినిధి - రాజమహేంద్రవరం

ప్రపంచ ఆక్యుపంక్చర్ డే ఉత్సవాలు విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పా భారత్ కు జాతీయ ఉపాధ్యక్షునిగా నాడిశృతి యోగశక్తి చికిత్స, నాడి వైద్యులు చిర్ల రాధాకృష్ణ ను నియమిస్తున్నట్లు ఇండియన్ ఓం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాకాల సత్యనారాయణ పేర్కొన్నారు. అనంతరం విజయవాడలో చీర్ల రాధాకృష్ణ ను సేవారత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. గతంలో ఆరోగ్యరత్న, వైద్యరత్న అవార్డులను పొందిన ప్రముఖ నాడివైద్యులు చీర్ల రాధాకృష్ణకు సేవారత్న అవార్డు పొందడంతో తూర్పుగోదావరి జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు భారతీయ పురాతన వైద్య సేవలను పొంది ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పదవికి నీరుకొండ సత్యనారాయణ రాజీనామా

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ నీరుకొండ సత్యనారాయణ సోమవారం ఆ పార్టీకి రాజీనామా చేశారు.తన వ్యక్తిగత కారణాలు వల్ల పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.30 సంవత్సరాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నానని నీరుకొండ సత్యనారాయణ అన్నారు.ఇప్పటి వరకూ నాకు అన్ని విధాలుగా సహకరించిన ఏలేశ్వరం మండల ప్రజానికానికి ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు, ధన్యవాదాలు తేలుతున్నానన్నారు.నా కార్యకర్తలు అభిమా నులు అభీష్టం మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని ఈ సందర్భంగా మీడియాతో తెలిపారు.

## కష్టం ఎక్కడ ఉంటే అక్కడ జనసేన సేవాదళ్ ఉంటుందని మరొక సారీ నిరూపించారు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఈమధ్య కాలంలో సేవాదళ్ అనే సంస్థ పేదవాడికి కష్టాలలో ఉన్నవారికి మేము ఉన్నాం అనే భరోసా ఇస్తున్నారు.ఇది మారుమూల గ్రామం ఉత్తరకంచి అనే గ్రామం లో ఉన్న జన సైనికులు ఇది నడిపిస్తున్నారు.దీని వ్యస్థాపకుడు ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన జనసైనికుడు శీరం శ్రీను కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవడం అనే నినాదంతో సేవాదళ్ పేరిట తన కష్టంతో పాటు ఇతరుల నుంచి కూడా విరాళాలు సేకరించి కార్యక్రమాలు చేస్తున్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామంలో సోమవారం జనసేన సేవాదళ్ ద్వారా రోడ్ ప్రమాదానికి గురైన సిరిపురం గ్రామానికి చెందిన. వజ్రంగి సింగరాజు అనే ఒక పేద జనసైనుకుడు కుటుంబానికి ఒక రైస్ బ్యాగ్ కూరగాయలు కిరాణా నిత్యావసర సరుకులు ఇచ్చి వారి కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమానికి సహాయ సకారాలు అందించిన సేవాదళ్ సభ్యులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.

## స్వామివారి సేవలో సినీ నటుడు గౌతమ్ రాజు దంపతులు

-ఘనంగా ఆనంద అమృతవల్లి సమేత శ్రీ కళ్యాణ సోమేశ్వర స్వామి కల్యాణం



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

ద్రాక్షారామ బెస్తవీధి లో వెలసిన ఆనంద అమృతవల్లి సమేత సోమేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు . కార్తీక మాసం ఆఖరి సోమవారం సందర్భంగా ఆదివారపు పేటకు చెందిన కీర్తి శేషులు. గంపల సోమేశ్వరరావు వారి ధర్మ పత్ని భార్గవి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సినీ నటుడు గౌతంరాజు దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాట్ల నాగేశ్వరరావు, గంపల వెంకట సోమరాజు,వాసంశెట్టి భవానీ శంకర్, కనకమేడల సాంస్కరనంద స్వామీజీ, మాజీ సర్పంచ్ యాట్ల చిన్న అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బల్లిపాడులో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి-జతాళ్లపూడి



తాళ్లపూడి మండలంలో బల్లిపాడు గ్రామంలో డా.పృధ్వీరాజ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరము ఏర్పాటు చేసారు. ఈ శిభిరము నందు రాజమండ్రి ప్రముఖ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వి స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మరియు మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ మరియు శ్రీవాణి డెంటల్ హాస్పిటల్ వారిచే సేవలదిస్తున్నారు . ఈ శిభిరం నందు ఉచిత మందులు మరి యు రక్త పరీక్షలు 50% రాయితితో చేయించగలరు. కావున పరిసర గ్రామ ప్రజలు ఈ శిబిరంలో పాల్గొనవలసినదిగా తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ పిజిఆర్ఎస్‌లో

# కలెక్టరుకి దెందులూరు ఎమ్మెల్యే వినతి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి కి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పలు ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. వాటిలో ప్రధానంగా దెందులూరు మండలంలోని సీతంపేట గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణం గతంలో ప్రజల రవాణా సౌకర్యాలకు విరుద్ధంగా ప్రమాదకరంగా రూపొందించడం వల్ల ఇప్పటివరకు దాదాపు 100కు పైగా ప్రమాదాలకు ఘటనలు జరిగాయని వాటిపై ఎఫ్ఐఆర్లు కూడా నమోదు అయ్యాయని తెలిపారు. ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 25 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారని, అయితే ఈ సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఎన్నోసార్లు నేషనల్ హైవే అథారిటీస్ అధికారులకు సూచించడం జరిగిందని, ఎన్నో మార్లు మంత్రులు ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో సైతం నేషనల్ హైవే అధికారులకు సూచించిన కూడా తగిన చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరారు. వట్లూరు వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేయాలని, అప్పనవీడు, హనుమాన్ జంక్షన్ రహదారులపై అవసరమైనచోటల భద్రతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. దెందులూరు నియోజకవర్గంలో నాడు-నేడు పనుల పేరుతో పాఠశాలల్లో జరిగిన అవినీతిపై చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో జాతీయ ఎపీలెప్సి డే



ప్రజాభూమి ప్రతినిధి – దెందులూరు

బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో జాతీయ ఎపీలెప్సీ డే ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులు టి. శృతి, ఎన్ .దివ్య మాట్లాడుతూ ఎపిలెప్సిను ఫిట్స్ అని కూడా అంటారు. నవంబర్ 17 న జాతీయ మూర్ఛ వ్యాధి దినోత్సవం అయినప్పటికీ దీనికి ప్రత్యేకమైన ఊదా రంగు డే అని కూడా అంటారు. ఎందుకంటే లావెండర్ మూర్ఛ వ్యాధికి అంతర్జాతీయ చిహ్నంగా పరిగణించబడుతుంది. 2008లో కాసిడి మేఘన్ అనే యువతి పర్పుల్ డేను ప్రారంభించింది. ఈరోజు ఆమె ఊదా రంగును ఎంచుకుంది. భారతదేశంలో మూర్ఛ వ్యాధి పై అవగాహన కల్పించడానికి నవంబర్ 17న జాతీయ మూర్ఛ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అసాధారణ మెదడు కార్యకలపాల కారణంగా పునరావృతమయ్యే ప్రేరేపించబడని మూర్ఛలకు కారణమయ్యే దీర్ఘకాలిక నాడి సంబంధిత రుగ్మత .తలకు గాయం మెదడుకు ఇన్ఫెక్షన్ అని తెలియజేరు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవం భాగముగా గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు గ్రంథాలయ అధికారి బంధిల రత్నమని పర్యవేక్షణలో సోమవారం నిర్వహించారు. వ్యాసరచన పోటీలులో అంశము జూనియర్ విభాగంలో పుస్తక పఠనం ఆవశ్యకత పైనిర్వహించడం జరిగింది. సీనియర్ విభాగము లో అంశము స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జడ్పీ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వై.యం.హెచ్ స్కూల్ విద్యార్థులు బచ్చు ఫౌండేషన్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు జడ్పీకల్స్ హైస్కూల్ సిబ్బంది ఆగ్నేయ బాల మురళీకృష్ణ పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ మంగళవారం చిత్రలేఖనం పోటీలు నిర్వహింపబడునని విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలిపారు

## క్షేత్రస్థాయిలోకి అధికార్లు వెళ్ళి అర్జీలు పరిష్కరించి అర్జీదారులకు భరోసానివ్వాలి



ప్రజా భూమి ప్రతినిధి – ఏలూరు

జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం.జె. అభిషేక్ గౌడ, జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, డిప్యూటీ కలెక్టరు యల్. దేవకిదేవి, డిఆర్డీఏ పిడి ఆర్.విజయరాజు లు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులు పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టి, అర్జీలు పరిష్కారంలో పోటీతత్వం ఉండాలని అన్నా రు. పిజిఆర్ఎస్ లో ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శాఖలు వారీగా వచ్చిన అర్జీలను జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత సమయంలోనే తక్షణ పరిష్కారం చెయ్యాలని అన్నారు. అర్జీలు పరిష్కారంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అర్జీలు రీ-ఓపెన్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. పిజిఆర్ యస్ లో వచ్చిన అర్జీలలో కొన్ని... కొయ్యలగూడెం మండలం పరింపూడికి చెందిన కుర్రు సత్యనారాయణ గ్రామ పంచాయతీ రహదారిని ఆక్రమించి సెప్టిక్ ట్యాంకు నిర్మాణం చేశారని, విచారణ చేసి తొలగించాలని అర్జీని సమర్పించారు, దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన వడ్లపట్ల మాణిక్యం నా కుమార్తె పొలాలు, బంగారం, సొమ్ము బలవంతంగా తీసుకుందని, నా పోషణ చూచుట లేదని నాకు తిరిగి ఆస్తిని ఇప్పించాలని కోరారు, ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమలకు చెందిన ఉప్పలపాటి సుబ్బారావు పంటబోదే ఆక్రమించు కున్నారని, సాగునీరు రాకుండా అడ్డుకట్ట వేశారని పరిష్కారం చూపాలని అర్జీని సమర్పించారు, ఉంగుటూరు మండలం కైకరం గ్రామనివాసి కాలి రాజేంద్రప్రసాదు నా పంటభూమికి పట్టాదారు పాసుబుక్కు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పి.ఆర్ 126 రకం వరి విత్తనం సాగు, కొనుగోలుపై స్పష్టత ఇవ్వాలి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

- ఈ రబీ సాగుకు అనుమతి ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి..

పి.ఆర్ 126 రకం వరి విత్తనం సాగు, కొనుగోలుపై రాష్ట్ర ప్రభు త్వం స్పష్టమైన ప్రకటన చేయాలని, రైతులు విత్తనాలు సిద్ధం చేసుకున్న నేపథ్యంలో ఈ రబీ సాగు వరకు అనుమతి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పిజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వరి కోతలు పనులు అనేక ప్రాంతాలలో ముమ్మరంగా సాగుతున్నాయని, తిరిగి రబీ సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారని చెప్పారు.ఇప్పటికే రైతులు రబీ సాగుకు తెగుళ్ళ తక్కువ, అధిక దిగుబడి,తక్కువ కాలంలో పంట వస్తుందని పి.ఆర్ 126 రకం వరి విత్తనాలు సిద్ధం చేసుకున్నారని వివరించారు. అయితే ఈ విత్తనం సాగు తగ్గించాలని, ప్రభుత్వం కొనుగోలు చేయదని గ్రామాలలో ప్రచారం నిర్వహిస్తున్నారని, దీంతో రైతులలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నా రు. పి.ఆర్ 126 వరి రకం విత్తనాలు సాగు తగ్గించాలంటే ఖరీఫ్ సాగుకు ముందే చెప్పాలి తప్ప ఆ విత్తనాన్ని విత్తన పంటగా సాగు చేసి విత్తనాలు సిద్ధం చేసుకున్న తర్వాత చెప్పడం వలన రైతులు, కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పి.ఆర్ 126 వరి విత్తనం సాగుకు పూర్తి స్థాయిలో అనుమతులు ఇచ్చి, ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ విత్తనం సాగు పై ఆంక్షలు ఉంటే వచ్చే రబీ కాలానికి ప్రత్యామ్నాయ విత్తనాలు సిద్ధం చేయాలని, ప్రస్తుత రబీ కాలానికి ఇబ్బందులు పెట్టవద్దని కోరారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి స్పందిస్తూ ప్రత్యామ్నాయ విత్తనాలు సాగు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా రైతులతో మాట్లాడుతూ పి.ఆర్ 126 విత్తనాలు వలన కొన్ని సమస్యలు ఉన్నాయని, అయితే విత్తనానికి ప్రత్యామ్నాయ విత్తనాలను సిద్ధం చేస్తామని ఆ విత్తనాలు సాగు చేసుకోవాలని రైతులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గండి రాజా, నాగరాజు, ఎస్.వెంకట్రావు, వి.రామారావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కోనసీమ జిల్లాలో రి సర్వే జరుగుతున్న గ్రామాలలో పర్యటించిన రాష్ట్ర సర్వే అధికారులు



ప్రజాభూమి ప్రతినిధి – మామిడికుదురు

మామిడికుదురు మండలం మామిడికు దురు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే గురించి రాష్ట్ర అధికారులు పర్యటిం చారు. స్థానిక రైతులతో మాట్లాడి రిసర్వే యొక్క ఉపయోగాలు తెలియ పరిచారు. స్థానిక సర్వేయర్లు సక్రమం గా ఉపయోగపడుతున్నారా లేదా అని స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క రి సర్వేలో సొంత భూమి కలిగిన యజమానులు అందరూ తమ యొక్క దస్తా వేజు జిరాక్సు మరియు పాస్బుక్కులు స్థానిక సర్వేయర్కి అందించి తమ తమ భూములను రి సర్వే చేయించుకోవాల్సిందిగా తెలియపరిచారు. రాష్ట్ర అధికారులు వెంట స్థానిక ఎమ్మార్వో పి. సునీల్ కుమార్, మండల సర్వేయర్ నక్క వాణి, విఆర్వోలు ఆర్. శ్రీని వాసరావు. అడబాల త్రిమూర్తులు సర్వేయర్లు సిహెచ్ సిహెచ్ చాందిని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రూ కోటి 55 లక్షలతో చేపట్టబోయే 2 ఆర్ & బి రోడ్లకు శంకుస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి – రాజోలు

సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో 2.00 కి.మీ పొడవైన 87.00 లక్షల రూపాయల అంచనా తో నిర్మించే అంతర్వేది రథం రింగ్ రోడ్ కు గౌరవ శాసన సభ్యులు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణానికి 10 లక్షల మంది భక్తుల రావాలని తద్వారా ఇక్కడి ప్రాంతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలి అనేది నా ఆకాంక్ష అని అన్నారు.దీనితో పాటు అనేక రోడ్లు నిర్మాణం ఈ ప్రాంతంలో అవసరం ఉందని ఒక్కటిగా అన్ని రోడ్లు నిర్మాణం చేసుకుందాం అని అన్నారు. అదే విధంగా కోనేరు, బస్ షెల్టర్, యానిమల్ షెడ్ కూడా నిర్మాణం చేసుకోవాలని అన్నారు. ఆలయ అభివృద్ధి కి ప్రణాళిక రూపొందిస్తున్నానని దానిలో మీ అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో పోతుమట్ల – పిప్పళ్ళవారిమెరక – కూనవరం ను కలుపుతూ 2.800 కి.మీ పొడవైన రూ 68.00 లక్షల అంచనాతో నిర్మించబోయే రోడ్డుకు పోతుమట్ల ఆంజనేయస్వామి గుడి వద్ద శాసన సభ్యులు శంకుస్థాపన చేశారు.అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ ఇక్కడ రోడ్డు నిర్మించుకోవడం రెండు గ్రామాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. అదే విధంగా చింతలపల్లి కళింగుల రోడ్ నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. %చీణదీ% పథకంలో శాంక్షన్ అయిన నిధులు మరియు తదితర కారణాల వలన పనులు ముందుకు సాగలేదన్నారు. అందుచేతనే ఆ పథకంలో ఈ రోడ్డు ను కాన్సిల్ చేసి %వీణ=% పథకంలో శాంక్షన్ చేయిస్తున్నాం అని త్వరలో ఈ రోడ్డు నిర్మాణం చేపడతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలల్లో కూడా రాణించాలి

ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

మారుతున్న కాలంతో పాటు యాదవులు అన్ని రంగాల్లో ఎదిగేందుకు ప్రయత్నించాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. కైకలూరు సివిఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన యాదవ వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. యాదవ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తామే పరిశ్రమలు స్థాపించి ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలన్నారు. ఈరోజుల్లో ఆర్థిక బలం ఉన్నవారికే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తున్న పరిస్థితులు ఉన్నాయని, కాబట్టి పెద్ద స్థాయి ఆలోచనలు చేస్తూ ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేందుకు యాదవ యువత ప్రయత్నించాలన్నారు. మహిళలు కూడా అన్ని రంగాల్లో రాణించడానికి ఎన్నో అవకాశాలు ఉంటున్నాయని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన ఏలూరు పార్లమెంట్ ప్రజల రుణం తీర్చుంటాననని, గత ఏడాదిన్నరగా, రోడ్లు, ఆర్వోబీలు, పరిశ్రమలతో ఏలూరు పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఎంపీగా నిజాయితీగా పనిచేస్తూ యాదవ కులస్తులతోపాటు, తనకు ఓటు వేసి గెలిపించిన ఏలూరు పార్లమెంట్ ప్రజలందరూ గర్వపడే విధంగా పనిచేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు.

## పోతునూరులో ఆగని ఆక్రమణలు

- కోర్టులో ఉన్న అనుమతులు ఏవిధంగా ఇస్తారు
- ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీ అందించిన బెజవాడ సత్యనారాయణ వరప్రసాద్



ప్రజా భూమి ప్రతినిధి – దెందులూరు

పోతునూరు గ్రామంలో ఆక్రమణలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కోర్టు్ను ఆశ్రయించి ఆక్రమనలను తొలగించాలని కోర్టును ఆశ్రయించానని ఇప్పటికి కూడా ఆక్రమణలు ఆగకపోవడం సరిగదా చర్యలు తీసుకోలేదు మరిన్ని ఆక్రమణలు కొనసాగుతున్నాయని వెంటనే చర్యలు తీసుకోవాలని దెందులూరు మండలం పోతునూరు గ్రామానికి చెందిన బెజవాడ సత్యనారాయణ వరప్రసాద్ దెందులూరు తాసిల్దార్ బత్తుల సుమతికి అర్జీని అందజేశారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఏ విధమైన ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ను బెజవాడ సత్య ప్రసాద్ కోరారు.

## పాలకొల్లు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి వి ఎస్ ఎన్ లక్ష్మి లావణ్య రాహుల్ వృద్ధాశ్రమం సందర్శన




ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

జోగాడ ఉమామహేశ్వరరావు నిర్వహిస్తున్న రాహుల్ సామాజిక సేవా సంస్థ వృద్ధాశ్రమం నకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి మరియు మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్ పర్సన్ వి ఎస్ ఎన్ . లక్ష్మి లావణ్య విచ్చేసి న్యాయ విజ్ఞాన సదస్సు లో బాగంగా ఆశ్రమంలోని వృద్ధులను ఉద్దేశించి మాటాడుతూ న్యాయ ఫరంగా మరియు ప్రభుత్వ పరంగా వృద్ధులకు చేయూతనిచ్చే వివరాలను విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయ సలహాదారులు లీగల్ ప్యానల్ లాయర్స్ పూర్ణ రవి చంద్రరావు ,యోహాన్ , చక్రవర్తి , ప్యారా లీగల్ వాలంటరీ పి ఎల్ వి సుజాత పాల్గొన్నారు.

## పెదపాడులో 58వ గ్రంథాలయ వారోత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – పెదపాడు

పెదపాడు శాఖా గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా సోమవారం కవి సమ్మేళనం,సెమినార్లు మరియు రచయితల సదస్సులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కే.వి సత్యనారాయణమూర్తి ,వి.భాస్కరరావు, జి. శివ గురుకులం పాఠశాల హెచ్.మ్ ఆర్.బెంజిమెన్,ఎస్. వెంకటేశ్వరరావు,జి.వి. ఆంజనే యులు, పి. రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆహ్వానితులు మాట్లాడుతూ రచయితలు సమాజానికీ దిక్సూచి లాంటివారు, రచయితలు తమ రచనల ద్వారా సమాజగతిని,దిశను నిర్దేశిస్తూ సామాజిక బాధ్యతలతో చేసిన రచనలే ప్రజల హృదయాలలో కలకాలం నిలిచి ఉంటాయని చలం, రంగనాయకమ్మ, గుర్రం జాషువా, గురజాడ, శ్రీ శ్రీ, కందుకూరి వీరేశలింగం, బుచ్చిబాబు, గుంటూరు శేషాద్రి శర్మ ,పోతన,నన్నయ, తిక్కన మొదలగు రచయితలు, కవులు రాసిన రచనలు సమాజాన్ని ఏ విధంగా ప్రభావితం చేశాయో చర్చించారు. అనంతరం ఎనిమిది, తొమ్మిది తరగతుల వారికి "గ్రంథాలయాలే ముద్దు- సెల్ ఫోన్లు వద్దు"అనే అంశం మీద "వక్తృత్వం పోటీలు" నిర్వహించడం జరిగినది. ఈ పోటీలు సెంట్ అగస్టిన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ హెచ్.మ్ జేస్సింత సుల్వ, ఎన్. విజయలక్ష్మి, మరియు జడ్.పి.హెచ్ స్కూల్ టీచర్లు డాక్టర్ ఎస్.కె బాబుజి,జి. చంద్రశేఖర రావు, బి. నాగరాజు నిర్వహించినారు. గ్రంథాల అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది.

ప్రజాభూమి

జనరల్ 15

మంగళవారం 18, నవంబర్ 2025

# బాల్య వివాహ రహిత కోనసీమ లక్ష్యంగా అవగాహన-చైతన్య కార్యక్రమం

## జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి




ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు సామాజిక వర్గాలు, అధికారులు, క్షేత్ర స్థాయి, గ్రామస్థాయి సిబ్బంది కలిసి పనిచేయాలని జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి పిలుపునిచ్చారు. బాల్యవివాహ నిరోధక కార్యక్రమంలో పాల్గొని, ప్రతిజ్ఞా కార్యక్రమం - పోస్టర్ ఆవిష్కరణలో ప్రధాన అతిథిగా మాట్లాడుతూ, బాల్యవివాహం ఒక తీవ్ర సామాజిక దురాచారం మాత్రమే కాకుండా బాలికల విద్య, ఆరోగ్యం, రక్షణ, భవిష్యత్ అవకాశాలపై ప్రత్యక్ష దెబ్బ కావడంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ టి. నిశాంతి సూచించారు. “బాల్యవివాహం చేయడం వలన కేవలం ఒక కుటుంబానికి మాత్రమే కాదు, సమాజానికే శాశ్వత నష్టం చేసే నేరం అన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో, ప్రతి కుటుంబంలో అవగాహన పెంపొందించాలనే లక్ష్యం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. బాల్య వివాహం కోసం జరిగే ప్రతి చిన్న ప్రయత్నాన్నీ వెంటనే పంచాయతీ అధికారులు, బాలల సంక్షేమ శాఖ, పోలీసులకు తెలియజేయాలి. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా నిలబడటం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత.” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, న్యాయవాది శ్రీనివాస్ బాల్యవివాహ నిషేధ చట్టం-2006 ప్రకారం మైనర్ బాలిక లేదా బాలుడి వివాహం జరపడం, జరిపించడం, మద్దతివ్వడయి శిక్షించ తగ్గ నేరాలుగా పరిగణిస్తారని తెలిపారు. అదనపు డీఎమ్ హెచ్వో భరత్ లక్ష్మీ బాల్య వివాహాల వల్ల బాలికల్లో కలిగే శారీరక సమస్యలు, రక్తహీనత, ఆరోగ్య సమస్యలు, మాతా-శిశు మరణాల ప్రమాదం వంటి అంశాలను వివరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నిశాంతీ ప్రతిజ్ఞ చేయిస్తూ “నా కుటుంబం, పరిసరాలు, గ్రామం, సమాజంలో బాల్యవివాహం జరగకుండా కట్టుదిట్టంగా కృషి చేస్తాను. బాలికల విద్య, రక్షణ, భద్రత కోసం నా గళాన్ని వినిపిస్తాను. బాల్యవివాహ రహిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నిర్మాణంలో భాగమవుతాను” అని అందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత దీప ప్రజ్వలనతో ప్రారంభమై అతిథులకు స్వాగతం తెలుపుతూ CDPO వై. విజయశ్రీ మాట్లాడారు. డిడబ్ల్యూ & సిడబ్ల్యూ & ఇఓ శ్రీమతి కె. నాగమణి స్వాగత గమనికను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు DRO , జిల్లా అధికారులు, CDPOలు, ప్రాజెక్ట్ అధికారులు, వై. విజయశ్రీ, కె. నాగమణి , శ్రీ ఈ. తారకేశ్వర్ రావు, డాక్టర్ ఎన్. అశోక్ కుమార్, పి.భవాని, లీగల్ వాలంటీర్లు, ICDS సిబ్బంది, ఆంగన్వాడీ సిబ్బంది మరియు ఇతరులు.

### కామనగరువులో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

## పార్లమెంట్ కోఆర్డినేటర్ విశ్వరూప్ అసెంబ్లీ కోఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం నియోజక వర్గం విస్తృత స్థాయి “రచ్చబండ” కార్యక్రమం రూపం లో మెడిక ల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతి రేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం అమలాపురం నియోజకవర్గ పార్లిమెంట్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యం లో అమలాపురం నియోజకవర్గ అసెంబ్లీ కో-ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాం త్ సమక్షంలో నిర్వహించబడింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి అమలా పురం నియోజక వర్గ పరిశీలకులు కర్రి పాపరాయుడు మరియు రాష్ట్ర కార్యదర్శులు, చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు మరియు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్.ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు మండల పార్టీ అధ్యక్షులు,రష్ట్ర మరియు జిల్లా, నాయకులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తు కార్యక్రమన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.

# పోతునూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు ధూళిపాళ నాగేంద్ర వర ప్రసాద్ (భజ్జీ) అరెస్ట్‌ను ఖండిస్తున్నా!

- ఎప్పుడో పదేళ్ల క్రితం అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో ఇప్పుడు అదుపులోకి తీసుకున్నారు
- టీడీపీ నుండి వైసీపీకి మారారన్న కక్షతోనే కుట్రలు
- 70 సం. వయసున్న ఆయనను నిన్నటి నుండి పోలీస్ స్టేషన్ లో ఉంచడం అన్యాయం
- ఇలాంటి కేసులకు వైసీపీ క్యాడర్ భయపడదు
- మేం చట్టాన్ని గౌరవిస్తాం, భజ్జీకి, మా పార్టీ నాయకులకు అండగా ఉంటాం
- మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

ఆదివారం పోలీసులు అరెస్ట్ చేసిన ధూళిపాళ నాగేంద్ర వరప్రసాద్ అరెస్టును ఖండిస్తూ, ఆయనపై వచ్చిన ఆరోపణలన్నీ ఎప్పుడో ఎనిమిది పదేళ్లకు క్రితం మధ్య జరిగిన వ్యవహారాలకు సంబంధించినవని తమకు సమాచారం ఉందని, ఆ సమయంలో తెలుగు దేశం ప్రభుత్వమే అధికారంలో ఉండగా, ప్రస్తుత ఎమ్మెల్యే చింతమనేని అప్పుడు కూడా శాసన సభ్యులుగా ఉన్నారని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు. అప్పట్లో పట్టించుకొని నాయకులు, నాగేంద్ర వరప్రసాద్, టీడీపీని వీడి, వైసీపీ లో చేరినందుకు కక్ష కట్టి ఇప్పుడు కుట్రలు పన్నుతున్నారని, అరెస్ట్ పేరుతో 70 ఏళ్ల వయసు ఉన్న ఆయన్ని నిన్నటి నుండి పోలీస్ స్టేషన్ లో ఉంచడం అన్యాయమని ఆయన చెప్పారు. ఇలాంటి కేసులకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భయపడరని, తాను నాగేంద్ర వరప్రసాద్ కి, పార్టీ నాయకులకు అండగా నిలబడతానని అబ్బయ్య చౌదరి పేర్కొన్నారు.

# విశాఖ సిఐఐ సమ్మిట్ - ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశ మార్చిన చారిత్రాత్మక వేదిక

## జిల్లా టీడీపీ అధ్యక్షురాలు, ఏపి బీసీ కోపరేటీవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి.




ప్రజా భూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - విశాఖలో జరిగిన సిఐఐ సమ్మిట్ ఆంధ్రప్రదేశ్ పెట్టుబడుల దిశను పూర్తిగా మార్చిన చారిత్రాత్మక వేదికగా నిలిచిందని అంబేద్కర్ కోనసీమజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ-పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ గారు అవలంబిస్తున్న వ్యూహాత్మక చర్యలకు ఈ సమ్మిట్ ప్రత్యక్ష సాక్ష్యమని ఆమె అన్నారు. కొత్తపేటలో అనంత కుమారి మీడియాతో మాట్లాడుతూ “ఈ సదస్సు కేవలం పారిశ్రామిక వేత్తల సమావేశం కాదని, ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశ పటంలో పెట్టుబడుల వేటలో అగ్రస్థానానికి తీసుకొచ్చిన చారిత్రక మలుపు” అని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్పై దృష్టి పెట్టగా, ఆంధ్రప్రదేశ్ స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో పెట్టుబడిదారుల విశ్వాసాన్ని గెలుచుకున్నదని తెలిపారు. మూడు ప్రాంతాలైన రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలకు సమానంగా పరిశ్రమలను తీసుకురావడంలో మంత్రి లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె వివరించారు. ప్రతి రంగానికి స్పష్టమైన పాలసీలు, సింగిల్ విండో సిస్టమ్ ద్వారా వేగవంతమైన అనుమతులు పరిశ్రమలను పెద్దఎత్తున ఆకర్షిస్తున్నాయని చెప్పారు. సిఐఐ సమ్మిట్‌లో మొత్తం 613 ఒప్పందాలు, 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు నమోదు కావడం రాష్ట్ర అభివృద్ధిపై పెట్టుబడిదారుల నమ్మకాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆమె పేర్కొన్నారు. సదస్సు ప్రారంభమయ్యే ముందే ప్రభుత్వం 35 కంపెనీలతో 3,65,304 కోట్ల పెట్టుబడులు, 1,26,471 ఉద్యోగాల కోసం ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఏపీపై పరిశ్రమల విశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. తొలి రోజు 8.26 లక్షల కోట్ల పెట్టుబడులు, 12.05 లక్షల ఉద్యోగాలు సృష్టించబడటం రాష్ట్ర ఆర్థిక పునరుజ్జీవనానికి బలమైన సంకేతమని అనంత కుమారి అన్నారు. రాయలసీమలో డ్రోన్, రెన్యూవబుల్ ఎనర్జీ, మాన్యుఫ్యాక్చరింగ్, టెక్స్టైల్ వంటి రంగాలలో పరిశ్రమలు స్థాపించబడుతుండగా, కోస్తాంధ్రలో ఆక్వా, పోర్ట్-బేస్డ్ పరిశ్రమలు, పెట్రో కెమికల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో పెట్టుబడులు వస్తున్నాయని ఆమె తెలిపారు. ఉత్తరాంధ్రలో డేటా టెక్, ఐటీ, ఏఐ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులు పెరుగుతున్నాయని చెప్పారు. “ప్రతి జిల్లాకు పరిశ్రమలు రావడయి ఇదే అసలైన వికేంద్రీకరణ” అని ఆమె స్పష్టం చేశారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం విడిచి వెళ్లిపోయిన రెన్యూ, హీరో ఫ్యూచర్స్, ఏబీసీ వంటి సంస్థలు కూడా తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు రావడానికి కృషి చేసిన చంద్రబాబు-లోకేష్ ల నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి ఒక ఎమ్ఎస్ఎంఇ పార్క్ ఏర్పాటు చేసి “ఇంటికో పారిశ్రామికవేత్త” అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ఆమె అన్నారు. సదస్సు విశాఖలో జరిగినప్పటికీ పెట్టుబడులు మొత్తం రాష్ట్రానికి సమానంగా విస్తరించేలా ప్రభుత్వం కృషి చేయడం, ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి నూతన దిశ అని రెడ్డి అనంత కుమారి తెలిపారు.

### 25మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు

# 100కు పైగా ప్రమాదాలపై ఎఫ్ఐఆర్లు నమోదు అయ్యాయి

- ప్రమాదాల నివారణ పై ఎన్నిసార్లు చెప్పినా కూడా హైవే అథారిటీస్ బాధ్యత రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు .
- 15 రోజుల్లోగా అధికారులు చర్యలు తీసుకోకపోతే నేషనల్ హైవే అధికారులను, కాంట్రాక్ట్ సంస్థలను, సంబంధిత అధికారులను ప్రతివాదులుగా చేర్చుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తాం.
- ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యం వహిస్తున్న నేషనల్ హైవే అథారిటీస్ మరియు కాంట్రాక్ట్ సంస్థల తీరుపై దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అసహనం.
- ఏలూరులోని కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని పలు ప్రజా సమస్యలపై పరిష్కారం కోరుతూ జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతి పత్రాలు అందజేశారు..



ప్రజాభూమి ప్రతినిధి ఏలూరు జిల్లా

ప్రధానంగా దెందులూరు మండలంలోని సీతంపేట గ్రామం వద్ద జాతీయ రహదారి నిర్మాణం గతంలో ప్రజల రవాణా సౌకర్యాలకు విరుద్ధంగా ప్రమాదకరంగా రూపొందించడం వల్ల ఇప్పటివరకు దాదాపు 100కు పైగా ప్రమాదాలకు ఘటనలు జరిగాయని వాటిపై ఎఫ్ఐఆర్లు కూడా నమోదు అయ్యాయని, ఈ దుర్ఘటనలో ఇప్పటివరకు 25 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయారని, అయితే ఈ సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇప్పటికే ఎన్నోసార్లు నేషనల్ హైవే అథారిటీస్ అధికారులకు సూచించడం జరిగిందని, ఎన్నో మార్లు మంత్రులు ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశాల్లో సైతం నేషనల్ హైవే అధికారులకు సూచించిన కూడా తగిన చర్యలు చేపట్టకుండా ప్రజల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత నేషనల్ హైవే అధికారులపై చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్కి కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మరో 15 రోజుల్లో హైవే అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, అవసరమైతే రోడ్ల మరమ్మతులు పూర్తయ్యే వరకు కూడా టోల్ చార్జీలు వసూలు చేయకుండా ఉండేలా కాంట్రాక్ట్ సంస్థపై చర్యలు చేపడతామని తెలిపారు. జాతీయ రహదారి అనేకచోట్ల కనెక్టివిటీ ప్రాంతాల్లో దెబ్బతిని ప్రమాదకరంగా మారిందని, వాటిపై తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని, అదేవిధంగా గుండుగలను వద్ద కేవలం నామమాత్రంగా ఫోటో బ్రిడ్జి నిర్మించి నేషనల్ హైవే అధికారులు ప్రజా సమస్యలను నుంచి తప్పించుకోవాలని చూస్తున్నారని, ప్రజలకు స్థానిక గ్రామస్తులకు అసౌకర్యం కల్పించేలాగా వారి సమస్యలను పరిష్కరించకుండా ఈ విధంగా నామమాత్రంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించేసి తప్పించుకుంటామంటే ఉపేక్షించమని ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం తో సైతం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ద్వారా సంప్రదించి నిర్లక్ష్యం వహిం చిన అధికారులపై చర్యలు చేపడతామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

## కాకినాడ నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు

-ఇన్‌చార్జి కమిషనర్ కె.టి. సుధాకర్



ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ

కాకినాడ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని వాటి పరిష్కారానికి వేగవంతంగా చర్యలు ప్రారంభించినట్లు నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ కె.టి. సుధాకర్ తెలిపారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్) ద్వారా వచ్చిన ట్రాఫిక్‌కు సంబంధించిన ఫిర్యాదులపై ట్రాఫిక్ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలోని 42 కీలక ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ స్పీడ్ బంప్స్ స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కమిషనర్ కె.టి. సుధాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్‌పై పిజిఆర్ఎస్‌లో అనేక ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులతో కలిసి సమగ్రంగా సమీక్షించి అవసరమైన చోట్ల తక్షణ చర్యలు చేపడుతున్నాం అని తెలిపారు. అలాగే నగర ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే నగరంలోని ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గుతాయని సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్ ఇన్‌చార్జ్ కనకరావు మచ్చారాజు ట్రాఫిక్ సీఐలు అప్పలనాయుడు ఎన్.రమేష్ లా అండ్ ఆర్డర్ సీఐలు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఎస్.ఈ.జెడ్ భూములు రైతులకు బదిలీ ప్రక్రియ వేగవంతం చేయాలి.

-తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ




కాకినాడ ఎస్ఈజెడ్ భూములు రైతుల పేరును బదిలీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ సెజ్ భూములు రైతులు పేరున బదిలీ చేసే ప్రక్రియపై సోమవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రెవెన్యూ కెఎస్ ఈజెడ్ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెజ్ భూములు వివరాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో యు. కొత్తపల్లి తొండంగి మండలాల్లో ఎస్ఈ జెడ్ లిమిటెడ్ ద్వారా 1189 ఎకరాల భూమిని 1,545 మంది రైతులకు బదిలీ చేయాల్సి ఉంద న్నారు. ఈ భూములకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ పత్రాలపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఫీజులు పూర్తిగా మినహాయింపు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందు కు రెవెన్యూ, కెఎస్ఈజెడ్ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు సమన్వయతో పనిచేసి సెజ్ భూము లను రైతుల పేరును బదిలీ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికా రులకు స్పష్టం చేశారు. సమావేశంలో కాకినాడ పెద్దాపురం ఆర్డీవోలు ఎస్.మల్లి బాబు కె.శ్రీరమణి జిల్లా రిజిస్టర్ జయలక్ష్మి పాడా పీడీ చైత్ర వర్షిణి ఎస్ఈజెడ్ ఇన్చార్జి ఎస్డీసీ పి. వేణుగోపాలరావు కాకినాడ సెజ్ జీఎం ఎం.శ్రీనివాసు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తిక దీపోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



ప్రజా భూమి ప్రతినిధి- కొత్తపేట

కొత్తపేట - కార్తిక మాసం శివారాధనకు ప్రతీక. “దీపం అనేది జ్ఞానానికి, శాంతికి, సత్యపథానికి చిహ్నం” అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కార్తిక సోమవారం సందర్భంగా పలివెలలోని ప్రముఖ శైవక్షేత్రం ఉమా కొప్పులింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవం, అన్న సమారాధన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దీపోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదాశీర్వచనంతో సత్కారం అందించారు. తరువాత నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, భక్తులతో మాటలాడారు. ఈ కార్యక్రమం సమాజంలో ఐక్యత, ధార్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు. సాయంత్రం కొత్తపేట హరిహర ఆలయంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని దీపాలను వెలిగించారు. భక్తుల శ్రద్ధ, భక్తి ఈ కార్యక్రమాలకు మరింత ఆభరణంగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.

## హిందూపురంలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం పై దాడిని నిరసిస్తూ కాకినాడ వైసిపి ఆధ్వర్యంలో నిరసనలు.

ప్రజా భూమి ప్రతినిధి-కాకినాడ




హిందూపురం వైఎస్ఆర్సీపీ కార్యాలయంపై దాడిని ఖండిస్తూ కాకినాడ సిటీ మాజీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైయస్ఆర్ సిపి అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన కాకినాడ బాలచెరువు వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ సిటీ అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న విద్య సాగర్ మాజీ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్ మాజీ ఎంపీ తోట నరసింహం వై.యస్.ఆర్ సిపి ప్రత్తిపాడు ఇంచార్జ్ ముద్రగడ గిరి,వై.యస్.ఆర్ సిపి పెద్దాపురం ఇంచార్జ్ దవులూరి దొరబాబు వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ జమ్మలమడుగు నాగమణి వై.యస్.ఆర్ సిపి రాష్ట్ర మహిళా విభాగం సెక్రటరీ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి కుమార్ కాకినాడ సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకట లక్ష్మి శేఖర్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మరియు కాకినాడ జిల్లా సిటీ అనుబంధ పదవుల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

### చిన్నారులు నిమోనియా బారిన పడకుండా

# తల్లులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### కలెక్టర్ చదలవాడ నాగరాణి



ప్రజా భూమి ప్రతినిధి – భీమవరం

సోమవారం భీమవరం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరం నందు నిమోనియా నిర్వహణపై గోడపత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో నిమోనియా నిర్వహణ అవగాహన ప్రచారాన్ని నవంబర్ 12 నుండి ప్రారంభించడం జరిగిందని, ఫిబ్రవరి 28, 2026 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. చిన్నారులు పాలు లేదా ఆహారం తీసుకోకపోవడం, ఫిట్స్ రావడం, నిమిషానికి 60 లేక అంతకంటే ఎక్కువ వేగంగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు తీవ్రంగా ఛాతి లోపలికి పోవడం వంటివి ప్రధానంగా నిమోనియా లక్షణాలుగా గుర్తించాలన్నారు. నిమోనియా లక్షణాలు గుర్తించిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని ఏఎన్ఎం లేదా సిహెచ్ఓలు అనుమానిత నిమోనియా వున్న పిల్లలకు ముందస్తు డోసు ఇవ్వాలని, దీని కారణంగా వచ్చే జ్వరం, నొప్పులు తగ్గించడానికి వైద్యులు సలహా మేరకు వ్యాధి నిరోధక మందులు అయిన పెయిన్ రిలీవర్స్, యాంటీ ఫీవర్ మందులు వాడడం, దగ్గును పూర్తిగా అణచేయడం కాకుండా, ద్రవాలను తొలగించేందుకు సహాయపడే మందులు వినియోగించాల్సి ఉంటుందన్నారు. బాక్టీరియల్ నిమోనియాకు యాంటీ బయాటిక్స్ తీసుకోవాల్సి ఉంటుందని, వైరల్ నిమోనియాకు వైద్యుడు సూచించిన విధంగా వైరల్ చికిత్స పూర్తిస్థాయి యాంటీబయాటిక్ కోర్స్ గడచిన తర్వాత మాత్రమే ఆపాల్సి ఉంటుందన్నారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి. గీతా బాయి, డిఐఓ డాక్టర్ దేవ సుధాలక్ష్మి ఉన్నారు.

## జిల్లాలో ప్రత్యేక అవసరత కలిగిన పిల్లలను గుర్తించి దత్తత తీసుకొని ప్రోత్సహించేలా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



ప్రజా భూమి ప్రతినిధి – భీమవరం

సోమవారం భీమవరం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు నవంబర్ నెల దత్తత మాసంగా పురస్కరించుకొని "దత్తత అవగాహన కార్యక్రమాలు 2025" గోడ పత్రికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు లేదా ఎక్కడైనా ప్రత్యేక అవసరతలు కలిగిన పిల్లలు ఉంటే గుర్తించి దత్తత ఇవ్వడానికి ప్రోత్సహించాలని జిల్లా అధికారులకు కలెక్టర్ సూచించారు. దత్తత ప్రక్రియను నిబంధనల మేరకు నిర్వహించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన బిడ్డలను దత్తత తీసుకోవడం ద్వారా అటువంటి బిడ్డలకు మంచి భవిష్యత్తును కల్పించిన వారం అవుతావని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి డి శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్ రాజేష్, జిల్లా వైద్య శాఖ అధికారి జి. గీతాబాయి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా. కె సి హెచ్ అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## రిలాక్స్ అవడానికి 'టీ' సెంటర్



ప్రజాభూమి – జీలుగుమిల్లి

జీలుగుమిల్లి కేంద్రంలో గడ్డమనగు కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆశ టీ టైం" స్టాల్‌ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ "స్వయం ఉపాధిని లక్ష్యంగా పెట్టుకుని యువత ఇలాంటి చిన్న వ్యాపారాలు ప్రారంభించడం ఎంతో ప్రశంసనీయం. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలు పెంపొందించడంలో ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలని. చిన్న వ్యాపారాలు పెద్ద ఆశయాలకు దారితీస్తాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవి కుమార్, ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, మండల అధ్యక్షుడు పసుపులేటి రాము, సొసైటీ చైర్మన్ సరిపల్లి సత్యనారాయణ రాజు, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీనివాస్, నాయకులు రాధాకృష్ణరాజు, బిజెపి సీనియర్ నాయకురాలు బోరగం వెంకటలక్ష్మి, నాయకులు చాత్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు గుడ్ల రాంబాబు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురం శాంతిభద్రతలకు ఎన్ఆర్ఐ సేవాభావి డా. దివ్య సునీత రాజ్ నుండి బొలెరో వాహనం విరాళం

ప్రజా భూమి ప్రతినిధి – పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం ప్రాంతంలో శాంతి భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి నియో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ షీ ఫౌండేషన్ డైరెక్టర్, ఎన్ఆర్ఐ సేవాభావి డా. దివ్య సునీత రాజ్ ఒక మహీంద్రా బొలెరో వాహనాన్ని పిఠాపురం పోలీసులకు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్, కాకినాడ కలెక్టర్ శ్యాన్మోహన్ సగిలి పాల్గొని, జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించారు. కలెక్టర్ శ్యాన్మోహన్ సగిలి మాట్లాడుతూ డా. దివ్య సునీత రాజ్ పిఠాపురం ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చేసిన సహాయక కార్యక్రమాలు, వరద బాధితులకు అందించిన నిత్యావసర వస్తువులు, గ్రామాల్లో తాగునీటి క్లోరినేషన్ యూనిట్ల ఏర్పాటు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి పలు సేవలు ఆమె సామాజిక నిబద్ధతకు నిదర్శనమన్నారు. డా. దివ్య సునీత రాజ్ మాట్లాడుతూ వరాహి యాత్ర సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన సమాజ శాంతి భద్రతలను పటిష్ఠం చేయాలి అనే పిలుపు తనను ప్రేరేపించిందని తెలిపారు. ప్రజల భద్రత కొరకు బొలెరో వాహన విరాళం చిన్న భాగమైనప్పటికీ, సమాజానికి సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమం కింద మల్లం గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం, కాకినాడ కలెక్టరేట్, పిఠాపురం పుయుడిఎ లతో కలిసి 25,000 కుటుంబాలకు మెగా దంత ఆరోగ్య సర్వే మరియు చికిత్స కార్యక్రమం నిర్వహించడం వంటి సేవలతో ప్రజాప్రయోజనాల పట్ల తన అంకితభావాన్ని నిరూపించుకున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ ఈ వాహనం పిఠాపురం ప్రాంతంలో పెట్రోలింగ్, అత్యవసర స్పందన, ప్రజల రక్షణ చర్యలు మరింత వేగవంతం కావడానికి దోహదం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ బి డి ఎస్పి సత్యనారాయణ, పెద్దాపురం డిఎస్పి హరి తదితర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : చలసాని



ప్రజాభూమి ప్రతినిధి – ముదినేపల్లి

రైతులు దళారుల బారిన పడి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి , పిఎసిఎస్ అధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు రైతులను కోరారు. మండలంలోని చిగురుకోట గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణంతో తన పంటను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు విక్రయించుకోవలసిన పనిలేదన్నారు. దళారులు , మధ్యవర్తులు , మిల్లర్ల చేతిలో నష్టపోకుండా రైతులు తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నాగళ్ళ గణేష్ రావు , కందేపి నరేంద్ర , కొడాలి కృష్ణ ప్రసాద్ , అడుసుమిల్లి శ్రీమన్నారాయణ , వివిఎ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణేశ్వరంలో భారీ అన్న సమారాధన

### పాల్గొన్న టిడిపి నేత కొవ్వలి, కాపు కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారాయుడు



ప్రజాభూమి – నరసాపురం

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో వేంచేసియున్న దుర్గా లక్ష్మణేశ్వర స్వామిలి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం జరిగిన అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మెన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మెన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ను ఆలయ ఛైర్మెన్ విన్నా బాబురావు మరియు కార్యవర్గ సభ్యులు ఆలయ మర్యాదలతో గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు మరియు కొవ్వలి అభిమానులు పాల్గొన్నారు.

## అవార్డు సాధించిన జస్విన్ ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో సూపర్ టాలెంటెడ్ కిడ్ అవార్డు సాధించిన పాలకొల్లు పట్టణానికి చెందిన శ్రీకాకొల్లపు రాజేష్ లలిత దంపతుల కుమారుడు చిరంజీవి జస్విన్ ప్రసాద్ ను పట్టణానికి చెందిన శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. సత్కరించిన వారిలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేపాక ప్రవీణ్ భాను, సనిశెట్టి లీలాబావన్నారాయణ, బలభద్ర బాల రెడ్డియ్య, పలువురు ఆర్యవైశ్య సంఘ పెద్దలు ఉన్నారు.



## లైసెన్సు హెల్మెట్ లేకుంటే చర్యలు తప్పవు

### ఆర్టీవో ఎస్.ఎస్. రంగనాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – జంగారెడ్డిగూడెం

జంగారెడ్డిగూడెంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్లో ద్విచక్ర వాహన చోదకులకు హెల్మెట్ లైసెన్స్ లేకుంటే చర్యలు తప్పవని ఆర్టీవో ఎస్.ఎస్. రంగనాయకులు హెచ్చరించారు వాహన నిబంధనలు కచ్చితంగా పాటించాలని మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు మైనర్లకు బైకులు ఇవ్వడం వల్ల వాళ్లు రాసు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని ఏ ప్రమాదాలు గురికాకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా తెలపాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంవీఐలు రవి గోపాల్ సత్యనారాయణ ఆర్టీవో సిబ్బంది పాల్గొన్నారు.

## క్షీరారామంలో కిక్కిరిసిన భక్తజనం



ప్రజాభూమి ప్రతినిది – పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పంచారామ క్షేత్రం గా ప్రసిద్ధి చెందిన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆఖరి కార్తీక మాసం సోమవారం కావడంతో భక్తులు ఇసుకేస్తే రాలనంత విధంగా కిటకిటలాడారు. ఈ సోమవారం నాడు 50 వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్టు అంచనా వేస్తున్నారు. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి బస్సులపై, కార్లపై వచ్చి స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు చేయించుకున్నారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థలు భక్తులకు సేవలు అందించాయి. సిఐ రజిని కుమార్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం కమిటీ చైర్మన్ మీసాల రామచంద్రరావు (రాము), కమిటీ సభ్యులు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, పర్యవేక్షకులు వాసు, సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## వివిధ కళాశాలల విద్యార్థులకు బాసటగా ఎస్సీ బాలుర వసతి గృహం

### ఆహ్లాద వాతావరణం , మెరుగైన సౌకర్యాలు

ప్రజా భూమి ప్రతినిధి – ముదినేపల్లి







మండల కేంద్రమైన ముదినేపల్లిలోని దశాబ్దాలుగా ప్రభుత్వ బాలుర కళాశాల వసతి గృహం నిర్వహించబడుతోంది. ప్రభుత్వం పేద , మధ్య తరగతి వర్గాల విద్యాభివృద్ధికి నడుపుపడుతున్న హాస్టల్ ఇతర ప్రాంతాల విద్యార్థులు ఆకర్షించబడుతున్నారు. ఇంటర్ నుండి డిగ్రీ , ఐటిఐ , పాలిటెక్నిక్ , బి ఫార్మసీ , బి ఇడి విద్యార్థులు ఈ హాస్టల్లో ఉండి చదువుకుంటున్నారు. ముదినేపల్లిలో ప్రకృతి సహజ సిద్ధమైన వాతావరణంలో నిర్వహిస్తున్న హాస్టల్ లో సౌకర్యాలు మెరుగుపరిచేందుకు రూ 5 లక్షల వ్యయంతో మరమ్మత్తులు , ఆర్ డబ్ల్యు ఎస్ నిర్మించిన స్వచ్ఛ భారత్ మిషన్ టాయిలెట్స్ బ్లాక్ పూర్తి చేశారు. ఈ వసతి గృహంలో చదువుకున్న వారికి నెలకి రూ 1600 మెస్ చార్జీలు అందిస్తున్నారు. ట్రంకు పెట్టె , ప్లేటు గ్లాస్ , బెడ్డింగ్ మెటీరియల్ , కెరీర్ గైడెన్స్ ను అందిస్తున్నట్లు వార్డెన్ ఆర్.వి అప్పలస్వామి తెలిపారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిఆర్ఎస్ లో ప్రజల నుండి అందిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజా భూమి – భీమవరం

సోమవారం కలెక్టరేట్ పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరావు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి నిర్ణీత గడువు లోపుగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తిచెందేలా సమస్యలను పరిష్కరించినపుడే ప్రభుత్వ అధికారులపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం ఏ విధంగా జరిగిందో ఐ వి ఆర్ ఎస్ ద్వారా ఫిర్యాదుదారులతో మాట్లాడిన సందర్భంలో లబ్ధిదారులు స్పందన సంతృప్తికరంగా లేదని వ్యక్తం చేయడం జరిగిందన్నారు. కావున అధికారులు లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి సమస్యల పరిష్కారంలో లబ్ధిదారులు సంతృప్తి పడే విధంగా పరిష్కరించాలన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార ప్రగతి మన జిల్లా దిగువ స్థానంలో ఉందని, అధికారులు బాధ్యతాయుతంగా క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయంతో పనిచేసి మన జల్లాను మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అన్ని శాఖల అధికారులు ఎంతో కష్టపడి క్షేత్రస్థాయిలో అమలు చేయడం జరుగుతోందని సంబంధిత కార్యక్రమాలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మీపై ఉందన్నారు. మీరు చేసిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, సమాచారాన్ని మీడియా ప్రతినిధులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 162 ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది. వాటిలో కొన్ని అర్జీలు ఈ విధంగా ఉన్నాయి. ఏ పెంటపాడు మండలం ముదునూరు గ్రామానికి చెందిన కొత్త బాలమణి అర్జీ సమర్పిస్తూ తాను పుట్టుకతో అందురాలునని ప్రస్తుతం 6 వేల రూపాయలు పెన్షన్ పొందుతున్నానని, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా 15 వేల రూపాయల పెన్షన్ మంజూరు చేస్తూ రేషన్ కార్డుపై 30 కేజీలు బియ్యం ఇప్పించాలని కోరారు. ఏ ఆచంట మండలం, శేషమ్మ చెరువుకు చెందిన మనే సుభద్ర అర్జీ సమర్పిస్తూ, తన వ్యవసాయ భూమి సరిహద్దు రైతులు రొయ్యలు చెరువు సాగు ద్వారా నా పంట భూమికి నష్టం జరుగుతోందని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ అత్తిలి మండలం, అత్తిలి గ్రామానికి చెందిన మధ్యాహ్నపు జ్యోతి అర్జీ సమర్పిస్తూ, తన భర్త 2024 లో చనిపోయారని, కుటుంబ పోషణ కష్టంగా ఉందని ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దయచేసి వితంతు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. ఏ పాలకొల్లు మండలం వెలివెలి పెదపేటకు చెందిన పిడకల నాగరాజు అర్జీని సమర్పిస్తూ, మా గ్రామంలో లంకపల్లి కొండయ్యకు చెందిన 53 సెంట్లు, పెదపేటలో 2.62 సెంట్లులలో అనధికార లేఔట్ వేసి అమ్ముతున్నారని ఈ విషయంపై వీఆర్వో, సర్పంచులకు పలుమార్లు సమాచారం ఇచ్చిన పట్టించుకోలేదని ఈ అనధికార లేఔట్ లపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏ భీమవరం మండలం అనా కోడేరు శివారు పల్లెపాలెం చెందిన దుర్గా భవాని అర్జీని సమర్పిస్తూ, తాను పిడబ్ల్యూడి పోరంబోకు స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్నానని అధికారులు తక్షణమే ఇల్లు ఖాళీ చేయమంటున్నారని తనకు ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. ఏ ఆకివీడు మండలం, ఆకివీడు గ్రామానికి చెందిన కొటికలపూడి సత్యనారాయణ అర్జీ సమర్పిస్తూ, గాంధీనగర్ 2వ వీధిలో రోడ్డుపైకి అదనపు నిర్మాణాలు కడుతున్నారని, రోడ్డు చాలా ఇరుకుగా ఉందని సర్వే చేయించి రోడ్డు ప్రక్కన ఆక్రమణలు తొలగించాలని కోరారు. ఏ ఇరగవరం మండలం కావలిపురం గ్రామానికి చెందిన దొమ్మిశెట్టి లక్ష్మి తాను బ్రెస్ట్ క్యాన్సర్ తో బాధపడుతున్నానని, ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నానని వికలాంగు పింఛన్ మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమం ట్రిబునల్ మెంబర్ మేళం దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.